30 నుంచి డిఎస్‌సి

- ఏప్రిల్ 30 వరకు నిర్వహణ
- కొత్త షెడ్యూల్ ప్రకటించిన విద్యాశాఖ

5

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 215 | విజయవాడ, ఆదివారం 10 మార్చి 2024 | 8+8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 10 March 2024 | Rs

అశ్విన్ దెబ్బకు ఇంగ్లండ్ ఢమాల్

- చివరి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో గెలుపు
- సిరీస్ 4-1తో టీమిండియా కైవసం

6

బాబు దాసోహం

ఎన్‌డిఎలోకి తెలుగుదేశం ● బిజెపితో పొత్తు కోసం రాష్ట్రానికి మరణ శాసనం ● ఇంకా తేలని సీట్ల పంచాయితీ

ప్రజాశక్తి - యంత్రాంగం

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు బిజెపికి లొంగిపోయారు. రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కి ప్రధాని నరేంద్రమోడీకి దాసోహమన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలో ఒక్క శాతం ఓట్లు కూడా సాధించని కమలం పార్టీని నెత్తికెత్తుకోవడం ద్వారా మతోన్మాద కూటమిలో భాగస్వాములయ్యారు. ఫలితంగా రాష్ట్రంలోని మైనార్టీలు, దళితులు, మహిళలను ప్రమాదంలో పడేశారు. ఆత్మగౌరవం, ఫెడరలిజం, సెక్యులరిజం నినాదాలతో ఒకప్పుడు దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న తెలుగుదేశం పార్టీకి ఈ నిర్ణయం ఆత్మహత్యా సదృశ్యంగా మారుతుందన్న రాజకీయ పరిశీలకుల హెచ్చరికలను, లక్షలాది మంది టిడిపి కార్యకర్తల మనోభావాలను ఆయన బేఖాతరు చేశారు. దేశరాజధాని ఢిల్లీలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌తో కలిసి సాగించిన ఒకటిన్నర రోజు పడిగాపులు, పొత్తుల డ్రామాకు

అమిత్‌షాకు బొకే అందజేస్తున్న చంద్రబాబు నాయుడు

శనివారం తెరదించారు. కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాతో భేటీ అయ్యారు. దాదాపు 50 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలోనే రాష్ట్రాభివృద్ధికి మరణశాసనం వంటి ఒప్పందం కుదిరింది. ఆ సమావేశానంతరం ఢిల్లీ నుండే రాష్ట్రంలోని టిడిపి నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు 'బిజెపితో పొత్తు ఖరారైంది.' అని చెప్పారు. పరిస్థితులను అర్థం చేసుకోవాలని కోరారు. పొత్తులో భాగంగా అవసరమైతే త్యాగాలు చేయాలని సూచించారు. ఇటువంటి కీలక నిర్ణయాల తరువాత ఆ ఒప్పందంలో భాగస్వాములైన నేతలు సహజంగా మీడియా ముందుకు వస్తారు. దాదాపు పదేళ్ల తరువాత ఎన్‌డిఎ కూటమిలో తిరిగి చేరిన చంద్రబాబుగానీ, చేర్చుకున్న బిజెపి నేతలు గానీ విలేకరుల ప్రశ్నలను ఎదుర్కోవడానికి సిద్ధపడలేదు. ఎటువంటి మీడియా సమావేశం నిర్వహించలేదు. దానికి బదులుగా టిడిపి, జనసేన, బిజెపిల పేర్లతో ఒక ప్రకటనతో సరిపెట్టారు. చంద్రబాబు, పవన్‌లు అమరావతికి రాకుండా హైదరాబాద్ మిగతా 2లో

బిజెపితో పొత్తు రాష్ట్రానికి వినాశకరం

- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిజెపితో టిడిపి పొత్తు రాష్ట్రానికి వినాశకరమని సిపిఎం రాష్ట్రకమిటీ పేర్కొంది. టిడిపి జనసేనలతో కలిసి బిజెపి రాష్ట్రానికి మరణశాసనం రాసిందని ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పొత్తు రాష్ట్ర అభివృద్ధికి విఘాతమని, ప్రజల అభీష్టానికి వ్యతిరేకమని తెలిపారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపితో టిడిపి, జనసేన పొత్తు పెట్టుకోవడం విశ్వాస ఘాతుకానికి మిగతా 2లో



దీక్షలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ఆదివాసీల హక్కులు హరిస్తున్న ప్రభుత్వాలను

ఉరితీసినా తప్పులేదు

- ఆ పార్టీలకు ఓటెందుకు వేయాలి?
- ఆదివాసీ జనరక్షణ దీక్షలో వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆదివాసీల ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు గండికొట్టి, గోదావరిలో నిట్టనిలువునా ముంచేస్తూ, షెడ్యూల్ ప్రాంతాల నుండి తరిమివేస్తూ హక్కులను అన్ని విధాల హరిస్తున్న ప్రభుత్వాలను ఉరితీసినా తప్పులేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. అటువంటి విధానాలను అమలు చేస్తున్న పార్టీలకు ఓటు ఎందుకు వేయాలని ఆయన ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని, ఆదివాసీల హక్కులు కాపాడాలని, వారికి ప్రత్యేక డిఎస్‌సి నిర్వహించాలని, జిఓ నెంబరు 3పై ఆర్డినెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన విజయవాడ ధర్నా చౌక్‌లో శనివారం ఆదివాసీ జనరక్షణ దీక్ష నిర్వహించారు. వి. శ్రీనివాసరావుతో పాటు, డిఎస్‌సికి సిద్ధమవుతున్న ఆదివాసీ గ్రాడ్యుయేట్ పులి .అశోక్, విఆర్ పురం ఎంపిపి కారం లక్ష్మి, కూనవరం మండలం పెద ఆర్కూరు సర్పంచ్ మడకం నాగమణి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అశోక్ దీక్షలో పాల్గొన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్‌తో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు దీక్షలకు మిగతా 7లో

కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ విషయమై కేంద్రంలోని మోడీ సర్కారుపై ఒత్తిడి పెంచాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ రాజకీయ పార్టీలను కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే దీక్షలు శనివారానికి 1122వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ సింటర్ ప్లాంట్ విభాగానికి చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉక్కు ఉద్యమం ఉగ్రరూపం దాల్చాల్సిన అవసరముందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే పోరాటాలకు కార్మికులంతా సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో మరింత ఉధృతంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం ద్వారా మాత్రమే విశాఖ ఉక్కును రక్షించుకోగలమని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్న మోడీ సర్కారుకు రానున్న ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.

'పర్స' జీవితం ఆదర్శప్రాయం

- శతజయంతి సందర్భంగా రాష్ట్రస్థాయి సెమినార్‌లో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

తాను నమ్మిన సిద్ధాంతాన్ని తుది శ్వాస వరకు ఆచరించిన మహానుభావుడు, కార్మిక వర్గ హక్కుల కోసం అలుపెరగని కృషి చేసిన గొప్ప మనిషి పర్స సత్యనారాయణ అని, ఆయన అనుసరించిన బాట ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు కొనియాడారు. సిఐటియు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పర్స సత్యనారాయణ శత జయంతిని ఏలూరులోని సీతారామభర్తియా కల్యాణ మండపంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సెమినార్‌ను నిర్వహించారు. తొలుత పర్స సత్యనారాయణ చిత్రపటానికి ఎమ్మెల్సీ లక్ష్మణరావు పూలమాల వేసి నివాళులర్పించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం ప్రారంభోపన్యాసం చేశారు. కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ.. 'పర్స సత్యనారాయణ 1924 జూన్ 2న జన్మించారు. కొత్తగూడెం ప్రాంతంలో బొగ్గుగని కార్మికుల సమస్యలపై కృషి చేశారు. 1962లో పాల్వంచ ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసమస్యలపై అసెంబ్లీలో గళమెత్తారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సాధన కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. 1970 నుంచి 1994 వరకు సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షునిగా పని చేశారు' అని తెలిపారు. 'లౌకిక రాజ్యాంగం-మతోన్మాద ప్రమాదం' అనే అంశంపై లక్ష్మణరావు మాట్లాడుతూ.. ప్రతి పౌరుడూ స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగం అన్ని రకాల హక్కులను కల్పించిందని, మత స్వేచ్ఛతో పాటు మత సామరస్యానికి ప్రాధాన్యతనిచ్చిందన్నారు. వ్యవసాయం రాష్ట్రానికి సంబంధించిన అంశమైనప్పటికీ వ్యవసాయాన్ని కార్పొరేట్ల పరం చేయడానికి కేంద్రం మూడు వ్యవసాయ చట్టాలు తెచ్చిందన్నారు. 740 మంది రైతుల ప్రాణత్యాగాలతో ఆ చట్టాలను తిప్పిగొట్టగలిగారని చెప్పారు. 'రాష్ట్ర కార్మికోద్యమం - సిఐటియు పాత్ర' అనే అంశంపై సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ... కార్మికుల హక్కుల కోసం సిఐటియు అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. స్కీమ్ వర్కర్స్ పోరాటం చారిత్రక విజయమని చెప్పారు. 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు - కార్మికవర్గ కర్తవ్యం' అనే అంశంపై సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలంటే వామపక్షాలతో కూడిన ఇండియా కూటమి వేదికను గెలిపించేందుకు కార్మికవర్గాలు విశేష కృషి చేయాలని కోరారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన కేంద్రాన్ని నిలదీయడంలో రాష్ట్రంలోని అధికార, ప్రధాన ప్రతిపక్షాలైన వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు విఫలమయ్యాయని విమర్శించారు. కళాకారుల ప్రదర్శనలు ఆద్యంతం అందరినీ అలరించాయి. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, నేతలు బి.సోమయ్య, పి.భారతి, కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

పర్సకు నివాళులర్పించి నినదిస్తున్న నేతలు

మత్స్యకారుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

- లైఫిజ్, అరబిందో ఫార్మా పర్యావరణ అనుమతులు రద్దు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కాకినాడ జిల్లాలో లైఫిజ్ ఫార్మా, అరబిందో ఫార్మా కంపెనీలు సముద్రంలోకి వేసే వ్యర్థ పదార్థాల పైప్‌లైన్ వల్ల మత్స్య సంపదకు నష్టం వాటిల్లుతున్నందున ఫార్మా కంపెనీల పర్యావరణ అనుమతులు రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శనివారం ప్రకటన విడుదల చేశారు. మత్స్యకారులు చేస్తున్న ఆందోళనకు సిపిఎం తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం కోనపాపపేట మత్స్యకార గ్రామస్తులు కొన్ని నెలలుగా ఆందోళన నిర్వహిస్తున్నారని తెలిపారు. మత్స్యకారులు పలు దఫాలుగా నిర్వహించిన ఆందోళన వల్ల అధికారులు రెండుసార్లు చర్చలకు పిలిచి ఏమీ తేల్చలేదని తెలిపారు. స్థానిక వైసిపి ఎమ్మెల్యే నష్టపరిహారం ఇప్పిస్తానని వాగ్దానం చేసి మాట మార్చాడని విమ ర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో మత్స్యకారులు తమ బోట్లకు తామే నిప్పుపెట్టుకుని నిరసన తెలిపారని వివరించారు. శుక్రవారం చర్చలని చెప్పిన అధికారులు మరోసారి వాయిదా వేశారని, మత్స్యకారులను పదేపదే మోసగించడం పరిపాటిగా మారిందని తెలిపారు. కాకినాడ జిల్లాలో రిలయన్స్, ఓఎన్‌జిసి సంస్థలు వేసిన పైపులైను వల్ల మత్స్యకారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డెక్కన్ కంపెనీ వదిలే వ్యర్థాల వల్ల చేపలు వాసనవచ్చి ధరలు రావడం లేదని, మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. మత్స్యకారుడు డిమాండు చేస్తున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్, పొల్యూషన్ కంట్రోలు బోర్డు అధికారులు, మత్స్యశాఖ అధికారులు లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల అనుమతులు రద్దు చేయాలని కోరారు. వ్యర్థాలు నేరుగా సముద్రంలోకి వదలకుండా పైపులైను పనులు నిలిపేయాలని కోరారు. మత్స్యకారులతో చర్చించి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తరుపున డిమాండు చేశారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు రాజశేఖర్

మత్స్యకారుల ఆందోళనకు మద్దతు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి (కాకినాడ జిల్లా)

ఫార్మా కంపెనీల నుంచి కలుషిత జలాలు సముద్రంలోకి పోయేందుకు వేసిన పైపులైన్లను తొలగించాలని కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం కొనపాపపేటలో మత్స్యకారులు చేపట్టిన ఆందోళనకు సిపిఎం మద్దతు ప్రకటించింది. ఆందోళన నిర్వహిస్తున్న మత్స్యకారుల శిబిరాన్ని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైపెజ్, అరబిందో ఫార్మా కంపెనీలు సముద్రంలోకి విడుదల చేసే వ్యర్థాల వల్ల మత్స్య సంపదకు, పర్యావరణానికి నష్టం వాటిల్లుతోందని తెలిపారు. తద్వారా మత్స్యకారుల జీవనానికే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే పర్యావరణ అనుమతులను రద్దు చేయాలని, వ్యర్థాలు నేరుగా సముద్రంలోకి వదలకుండా పైపులైన్ పనులు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.

నేడు ఏజెన్సీ బంద్

- మద్దతుగా ఆదివాసీ జన రక్షణ దీక్షలు

ప్రజాశక్తి-యంత్రాంగం

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటిడిఎ ముందు నిర్వహిస్తున్న దీక్షలు

జిఒ నెంబర్ 3కి చట్టబద్ధత కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ జారీ చేయాలని, గిరిజన ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలను ఆదివాసీ అభ్యర్థులకే కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం, ఏజెన్సీ ప్రత్యేక డిఎస్‌సి సాధన కమిటీ ఆధ్వర్యాంలో గిరిజనులు ఆదివారం ఏజెన్సీ బంద్ చేపట్టనున్నారు. బంద్‌కు మద్దతుగా సిపిఎం ఆధ్వర్యంలో శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని ఐటిడిఎల వద్ద శనివారం ఆదివాసీ జన రక్షణ దీక్షలు చేపట్టారు. స్పెషల్ డిఎస్‌సి విడుదల చేయాలని, పోలవరం నిర్వాసితులందరికీ పునరావాస ప్యాకేజీ అమలు చేయాలని, అటవీ భూముల చట్ట సవరణను రద్దు చేయాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అల్లూరి జిల్లా రంపచోడవరంలో దీక్షలనుద్దేశించి సిపిఎం ఎఎస్‌ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం అమలు చేయకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గోదాట్లో ముంచేశారని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్‌సిని దగా డిఎస్‌సిగా విమర్శించారు. దీంట్లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. అడవులను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని అన్నారు. చింతూరు ఐటిడిఎ వద్ద జరిగిన దీక్షలను ఉద్దేశించి పార్టీ జిల్లా నాయకులు పల్లపు వెంకట్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి వద్ద జనరక్షణ దీక్ష చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు మాట్లాడుతూ గిరిజన సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న ఏజెన్సీ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు.

ప్రమాదంలో పౌర హక్కులు

- రౌండ్‌టేబుల్‌లో సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఖాసీం

పౌర హక్కులు ప్రమాదంలో పడ్డాయని, ఇందుకు ప్రొఫెసర్ సాయిబాబాపై ప్రయోగించిన ఉపా చట్టమే నిదర్శనమని ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు అధ్యాపకులు ప్రొఫెసర్ ఖాసీ అన్నారు. 'ప్రొఫెసర్ సాయిబాబా కేసు తీర్పు - మానవ హక్కుల ఉల్లంఘన' అన్న అంశంపై ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలోని బాలోత్సవ్ భవన్‌లో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఖాసీం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపా చట్టానికి తాను కూడా బాధితుడినే అని గుర్తుచేశారు. ప్రొఫెసర్ సాయిబాబాను అకారణంగా అరెస్టు చేసి పదేళ్లపాటు జైలులో ఉంచేలా చేసిన ప్రభుత్వం... కోర్టు తీర్పుతో ఆయనకు నష్టపోయిన జీవితకాలాన్ని పరిహారం ఇవ్వగలదా? అని ప్రశ్నించారు. ఆయన అరెస్టుకు కారణమైన ప్రభుత్వమే దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పరిణామంతో న్యాయవ్యవస్థ కూడా సామాన్యుడికి న్యాయం చేయగలుగుతుందా? లేదా? అనే సందేహం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా ఎంతో విశాల దృక్పథం గలవారని కొనియాడారు. ఐలు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. సాయిబాబా కేసు క్రిమినల్ జస్టిస్‌లో అనేక సవాళ్లను మన ముందుంచుతుందని అన్నారు. న్యాయ వ్యవస్థ ప్రమాదంలో ఉందనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమన్నారు. పౌర హక్కులకు భంగం వాటిల్లితే ప్రజా ఉద్యమాలు చేయాలని కోరారు. ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవరావు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ సాయిబాబా కేసు విచారణ తీరును గమనిస్తే ప్రజాస్వామ్య దేశంలో పౌర హక్కులు ప్రమాదంలో పడ్డాయనేందుకు సంకేతంగా ఉందన్నారు. ఇంకా అనేక మంది ఖైదీలు అకారణంగా జైల్లో మగ్గుతున్నారని, మరికొంత మంది జైళ్లలోనే చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) కృష్ణా జిల్లా అధ్యక్షులు కె.వి.పరమేశ్వర్, రాష్ట్ర హైకోర్టు న్యాయవాది పి.ప్రభాకరరావు, బెజవాడ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ఉఎస్ రాంప్రసాద్, ఐలు రాష్ట్ర నాయకులు ఎ.సుధాకర్ రావు, ఇండియన్ అసోసియేషన్ పీపుల్స్ లాయర్స్ నాయకులు పిచ్చుక శ్రీనివాసరావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర్య మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

- నాలుగు రోజుల పాటు ఆర్జిత సేవలు రద్దు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శ్రీవారి సర్వ దర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. రూ.300 ప్రత్యేక దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది. శివరాత్రి, రెండో శనివారం, ఆదివారం వరుసగా మూడు రోజులు సెలవు దినాలు కావడంతో తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రా నుంచి యాత్రికులు పోటెత్తారు. దీంతో 15 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టైంస్లాట్ బుక్ చేసుకున్న వారికి ఐదు గంటల సమయం పడుతోంది.

ఈ నెల 20 నుంచి 24 వరకు నిర్వహించనున్న తెప్పోత్సవాల నేపథ్యంలో నాలుగు రోజుల పాటు ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు టిటిడి పేర్కొంది. శ్రీవారిని 63,331 మంది యాత్రికులు శుక్రవారం దర్శించుకున్నారు.

దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగా కొనసాగించాలి

- మతోన్మాద బిజెపిని ఓడించాలి
- డిఎస్‌ఎంఎం జాతీయ నాయకులు జాన్‌వెస్లీ

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

సదస్సులో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

మతోన్మాద బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని, హక్కులను కాపాడుకోవాలని దళిత్ సోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ నాయకులు జగ్గుల జాన్‌వెస్లీ అన్నారు. దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. 'దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగా కొనసాగించాలి-మత స్వేచ్ఛను- మత సామరస్యాన్ని కాపాడాలి' అనే అంశంపై భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా కన్వీనర్ ఎండి.ఆనంద్‌బాబు అధ్యక్షతన కర్నూలు ఎంపిపి హాలులో శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జాన్‌వెస్లీ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. మతం మారారు కాబట్టి దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగా గుర్తించడానికి వీల్లేదని చెబుతున్నారని అన్నారు. కుల వ్యవస్థ ఉండాలని, రిజర్వేషన్లు ఉండకూడదని చెప్పే శక్తులను ఓడించాలని కోరారు. మత మార్పిడిని వ్యతిరేకిస్తూ ఐదు రాష్ట్రాల్లో చట్టాన్ని తీసుకొచ్చారని, బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే మత మార్పిడి నిషేధ చట్టాన్ని కేంద్రంలో తీసుకువస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలను నిలదీసే వైపుగా ఉద్యమించాలని, రాజ్యాంగాన్ని, హక్కులను కాపాడుకోవడం కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే దళితులకు, మైనార్టీలకు హక్కులుండవని, రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందని, అసమానతలకు అది కేంద్ర బిందువుగా మారుతుందని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే ఎన్నికల సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. దళితులు అంటరాని వాళ్లుగానే ఉండాలని చినజీయర్ స్వామి అన్నారని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆయనపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి లాయర్స్ ఫోరం అధ్యక్షులు ఎగ్గోని జయరాజు మాట్లాడుతూ.. పేరును బట్టి సమాజంలో వివక్షకు గురి చేస్తున్నారని, అందరూ సమానమే అని చెబుతూ దళిత క్రైస్తవులు ఎస్‌సిలు కాదని చెప్పడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. సామాజిక విశ్లేషకులు కొమ్ముపాలెం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒకే దేశం, ఒకే మతం అని కేంద్రం అంటోందని, జెండాను కూడా మార్చేందుకు ప్రయత్నిస్తోందని, అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమావేశంలో కర్నూలు సెక్యులర్ ఫోరం నాయకులు డి.గౌస్ దేశాయ్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం, భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు పిఎస్.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పొత్తుల కత్తులు!

- జనసేన-టిడిపి మధ్య అసంతృప్తి
- బిజెపి చేరికతో తెలుగు తమ్ముళ్లు గుర్రు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి-జనసేన పొత్తు పెట్టుకున్నా కిందిస్థాయిలో నాయకులు కత్తులు నూరుతున్నారు. తమ పార్టీకి తక్కువ సీట్లే ప్రకటించారని జనసైనికులు అంటుండగా, తమకు బలమున్న చోట్ల జనసేనకు కేటాయించారని తెలుగుతమ్ముళ్లు క్షేత్రస్థాయిలో సహకరించడం లేదు. సీట్లు ప్రకటించి పది రోజులైనా కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఇలానే ఉంది. అభ్యర్థులను ప్రకటించని చోట్ల ఇరు పార్టీల నేతలు బలబలాలు ప్రదర్శించుకుంటున్నారు. రాజమండ్రి రూరల్ సీటు టిడిపి నుంచి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జనసేన నుంచి కందుల దుర్గేష్ ఆశిస్తున్నారు. దుర్గేష్‌ను నిడదవోలు స్థానానికి పంపించి బుచ్చయ్యకే కేటాయిస్తారని టిడిపి అగ్రనేతల్లో చర్చ జరిగింది. ఇప్పటికీ ఆ సీటు పొందేందుకు ఇరువురు నేతలు వారి వారి ప్రయత్నాలు చేస్తున్నారు. పిఠాపురం సీటు అంశంలో కూడా ఇరు పార్టీల నేతలు బలబలాలు ప్రదర్శిస్తున్నారు. టిడిపి నుంచి ఎస్‌విఎన్‌ఎస్ వర్మ, జనసేన నుంచి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మధ్య కూడా కోల్డ్ వార్ జరుగుతోంది. గుంటూరు జిల్లా తెనాలి సీటును జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్‌కు కేటాయించడంతో టిడిపి సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ గ్రూపు అసంతృప్తిగా ఉంది. ఇటీవల నియోజకవర్గంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న నాదెండ్లపై వాటర్ బాటిల్ విసిరారు. పి.గన్నవరం నుంచి టిడిపి అభ్యర్థిగా సరిపెళ్ల రాజేష్(మహాసేన)ను ప్రకటించారు. అనకాపల్లి సీటు జనసేన నుంచి కొణతాల రామకృష్ణకు కేటాయించారు. కొణతాలకు సహకరించబోమని టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద్ గ్రూపు చెబుతోంది. యలమంచిలిలో టిడిపి నేత పప్పుల చలపతిరావు, సుందరపు విజయ్ కుమార్ మధ్య గ్రూపు పోరు సాగుతోంది. టిక్కెట్లు ప్రకటించిన నియోజకవర్గాల్లో టిడిపి - జనసేన నేతల మధ్య సమన్వయం లేదని ఇరు పార్టీల అధినేతల దృష్టికి వచ్చింది. పై స్థాయిలో పొత్తు బాగున్నా ద్వితీయ స్థాయి నాయకులు, కార్యకర్తలు కలవడం లేదని గ్రహించారు. ఈ కారణం వల్లే తాడేపల్లిగూడెం జెండా సభ అనుకున్నంత భారీ స్థాయిలో జరగలేదని అగ్రనాయకత్వం భావిస్తోంది. అందువల్లే చిలకలూరిపేటలో మరలా ఇరు పార్టీల ఆధ్వర్యాన సభ నిర్వహించాల్సి వస్తుందని చెబుతున్నారు.

'కమలం'పై తెలుగు తమ్ముళ్ల గుర్రు

బిజెపితో టిడిపి పొత్తును చంద్రబాబు, లోకేష్ మినహా ఎవరూ స్వాగతించడం లేదని ఆ పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రులు సైతం పొత్తును వ్యతిరేకిస్తున్నారు. 2014-18 మధ్య కాలంలో బిజెపితో కలిసి ఉన్నా రాష్ట్ర విభజనలోని అంశాలను పట్టించుకోలేదని ఆగ్రహంగా ఉన్నారు. మతతత్వ పార్టీతో కలిసి వెళ్తే ముస్లిం, మైనార్టీ వర్గాలు పార్టీకి దూరమవుతాయనే ఆందోళన నాయకుల్లో ఉంది. రాష్ట్రంలో ఒక శాతం కూడా ఓట్లు లేని ఆ పార్టీకి ఆరు లోక్‌సభ సీట్లు ఇవ్వడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. బిజెపిపై ప్రజల్లో ఉన్న కోపం తమ విజయంపై ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా 400 సీట్లు సాధిస్తామని బిజెపి నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ పొత్తుల పేరుతో ఇతర పార్టీల స్థానాలను ఆక్రమించుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే తమ పార్టీ బలంతోనే రాష్ట్రంలో సీట్లు సాధించాలనే ఆలోచన బిజెపి చేసిందన్నారు.

చిలకలూరి పేట సభకు ప్రధాని మోడీ?

ఎన్‌డిఎ కూటమిలో టిడిపిలో చేరిన తర్వాత తొలిసారి రాష్ట్రంలో ఈనెల 17న చిలకలూరిపేటలో జరుగుతున్న భారీ బహిరంగసభకు ప్రధాని నరేంద్ర మోడీని టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ ఆహ్వానించారు. ఇదే విషయాన్ని చంద్రబాబు పార్టీ సీనియర్ నేతలతో శనివారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో స్పష్టం చేశారు. ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యాన నిర్వహించనున్న సభకు మోడీ తప్పనిసరిగా హాజరవుతారని రాజకీయ పార్టీలు అంచనా వేస్తున్నాయి. సుదీర్ఘకాలం తర్వాత బిజెపితో కలిసి నిర్వహించే బహిరంగ సభ కావడంతో అందరి దృష్టి చిలకలూరిపేట బహిరంగ సభపై ఉంది.

రఘురామకు చేదు అనుభవం

ఎంపి రఘురామ కృష్ణరాజుకు ఢిల్లీలో చేదు అనుభవం ఎదురైంది. చంద్రబాబు, పవన్ తమ వెంట రఘురామను అమిత్ షా వద్దకు తీసుకువెళ్లలేదు. దీంతో, సిబ్బంది ఆయనను అడ్డుకున్నారు. తనను లోపలికి అనుమతించాలని పదేపదే ఫోన్ చేసినా ఆయనను లోపలికి అనుమతించలేదు. దీంతో ఆయన గేటు వద్దే ఆగిపోవాల్సివచ్చింది.

ఇజ్రాయిల్ చర్య యుద్ధ నేరమే!

- ఆక్రమిత భూభాగాల్లో సెటిల్మెంట్ల నిర్మాణంపై ఐరాస

జెనీవా: ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయిల్ సెటిల్మెంట్ విస్తరణనుదచీశీఅవఁ యుద్ధ నేరంగా పరిగణించాల్సి ఉంటుందని ఐక్యరాజ్య సమితి హెచ్చరించింది. ఐరాస మానవ హక్కుల సంస్థ చీఫ్ వోల్కర్ తుర్క్ జెనీవాలోని శనివారం నాడిక్కడ తమ సంస్థ ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ, రికార్డు స్థాయిలో ఇజ్రాయిలీ సెటిల్మెంట్లు ఇలాగే విస్తరించుకుంటూ పోతే స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు ప్రమాదంలో పడుతుందని అన్నారు. ఇజ్రాయిలీ సెటిల్మెంట్లు అంతర్జాతీయ న్యాయ నియమాలకు విరుద్ధమని చాలా దేశాలు విమర్శించాయి. వెస్ట్ బ్యాంకుపై మున్ముందు తన పట్టును మరింత బిగించాలని ఇజ్రాయిల్ చూస్తోంది. తూర్పు జెరూసలెంతో సహా ఆక్రమిత భూభాగాలన్నీ ఇజ్రాయిల్ దేశంలో కలిపేసుకోవాలని నెతన్యాహు ప్రభుత్వ పన్నాగం పన్నింది. మాలె అడుమిమ్, ఎఫ్రాట్, కేదార్ ప్తె ప్రాంతల్లో వచ్చే అక్టోబరు చివరి నాటికి 24,300 సెట్లర్ ఇళ్లను నిర్మించాలని ఇజ్రాయిల్ నిర్ణయించినట్లు ఐరాస మానవ హక్కుల సంస్థ నివేదిక పేర్కొంది. ఇజ్రాయిల్ చర్య ఏకపక్షమూ, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని బ్రెజిల్, దక్షిణాఫ్రికా, జోర్డాన్, జర్మనీ వంటి దేశాలు విమర్శించాయి. ఇజ్రాయిల్ ఈ అక్రమ సెటిల్మెంట్ల నిర్మాణాన్ని తక్షణమే విరమించుకోవాలని అవి కోరాయి.

బిజెపితో పొత్తు రాష్ట్రానికి వినాశకరం

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడటమేనని విమర్శించారు. హోదా ఇవ్వకుండా నిరాకరించిన బిజెపితో భాగస్వామిగా ఎన్‌డిఎలో చేరుతున్నామని చంద్రబాబు ప్రకటించడం తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమేనని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు తిరస్కరించిన బిజెపితో ఎందుకు పొత్తు పెట్టుకుంటున్నారో రాష్ట్ర ప్రజలకు టిడిపి సంజాయిషీ ఇవ్వాలని కోరారు. బిజెపి విద్రోహాన్ని, మతోన్మాదాన్ని 2019 ఎన్నికల్లో చంద్రబాబు దేశమంతా తిరిగి ఎండగట్టారని గుర్తుచేశారు. అదే బిజెపితో కలిసి ఇప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని నమ్మబలకటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. మత విద్వేషాలు రగిలించి మైనార్టీలపై దాడులు చేస్తున్న బిజెపితో కలిసి మైనార్టీలను ఎలా ఆదుకుంటుంది? దళితులకు ఏం సమాధానం చెబుతుంది? దళిత, ఆదివాసీ, బలహీన వర్గాలను ఎలా ఉద్ధరిస్తుంది? స్టీల్‌ప్లాంటును మూసేయడానికి శ్రమ పడుతున్న బిజెపితో కలిసి రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దుతామంటే తెలుగు ప్రజలు ఎలా నమ్ముతారు? మహిళలకు ఏం సమాధానం చెబుతారో టిడిపి వివరించాలని డిమాండ్ చేశారు. బిజెపికి టిడిపి పూర్తిగా లొంగిపోయి ఆ పార్టీ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని తెలిపారు. అనేక రాష్ట్రాల్లో అనుభవాలను చూస్తే బిజెపితో పొత్తు ధృతరాష్ట్ర కౌగిలి వంటిదేనని రుజువైందని, 2014లో బిజెపితో పొత్తు పెట్టుకొని ఏం సాధించారో టిడిపి శ్రేణులకు చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ కార్యకర్తలు ఈ పొత్తును వ్యతిరేకించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని ఆ పార్టీతో పొత్తుపెట్టుకున్న టిడిపి, జనసేన పార్టీలను నిరంకుశ వైసిపిని విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు ఓడించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపితో ఎందుకు కలుస్తున్నారు?

- చంద్రబాబు సమాధానం చెప్పాలి : షర్మిల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపితో ఎందుకు కలుస్తున్నారో టిడిపి అధినేత చంద్రబాబు సమాధానం చెప్పాలని ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడ సమీపంలోని కొండపల్లిలో 'ఇందిరమ్మ అభయం' కార్యక్రమంలో శనివారం పాల్గొన్న ఆమె టిడిపి, జనసేన, బిజెపి పొత్తుపై మాట్లాడారు. అందరు దొంగలు ఎందుకు కలుస్తున్నారో చెప్పాలన్నారు. "మనకు (రాష్ట్రానికి) పోలవరం ఇచ్చారని కలుస్తున్నారా? ప్రత్యేకహోదా ఇచ్చారని కలుస్తున్నారా? లేదా రాజధాని ఇచ్చారని కలుస్తున్నారా? అయిదు సంవత్సరాలు బిజెపితో పొత్తు పెట్టుకున్నారు. పొత్తు పెట్టుకుని కూడా ప్రజలకు న్యాయం చేయకపోతే మళ్లీ అదే బిజెపితో ఎందుకు కలుస్తున్నారో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి" అని షర్మిల డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఎటువంటి మేలు చేయకపోయినా, సిఎం జగన్, చంద్రబాబు బిజెపికి ఎందుకు తొత్తులుగా మారారని ఆమె ప్రశ్నించారు.

బాబు దాసోహం

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లారు.

ఎన్ని సీట్లు....?

పొత్తు కుదిరినట్లు ప్రకటించినప్పటికీ సీట్ల పంపకాలపై ఇంకా తుది నిర్ణయానికి రాలేదు. తెలుగుదేశం నాయకులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో 30 అసెంబ్లీ, 8 పార్లమెంటు స్థానాలను బిజెపి, జనసేనలకు ఇస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. దీనిలో బిజెపికి ఎన్ని, జనసేనకు ఎన్ని అన్న అంశాన్ని ఆయన చెప్పలేదు. అదే విధంగా ఏ స్థానాలను కేటాయించారన్న విషయాన్ని కూడా చెప్పలేదు. అయితే, అరకు, రాజమండ్రి, నర్సాపురం, తిరుపతి, హిందూపూర్, రాజంపేట లోక్ సభ స్థానాల్లో బిజెపి పోటీ చేయనున్నట్లు సమాచారం. అనకాపల్లి, కాకినాడ, మచిలీపట్నం మూడు లోక్‌సభ స్థానాల్లో రెండు చోట్ల జనసేన పోటీ చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. మిగిలిన 17 లోక్‌సభ, 145 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి పోటీ చేయనుంది.

మోడీ నాయకత్వంలో....!

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కలిసి పనిచేయడానికి చంద్రబాబు, పవన్‌లు అంగీకరించారని మూడు పార్టీల ఉమ్మడి ప్రకటనను బిజెపి కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. 'చైతన్యవంతమైన, దూరదృష్టి గల ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి, టిడిపి, జనసేనలు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించారు' అని పేర్కొన్నారు. ఒకప్పుడు ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించి, కేంద్రంలో అధికారాన్ని పంచుకున్న తెలుగుదేశం పార్టీ ఇప్పుడు మరొకరి కింద పనిచేయాల్సి రావడం ఆ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది.

2019ని విస్మరించారు...

ఉమ్మడి ప్రకటనలో 1996, 2014 ఎన్నికల్లో బిజెపి, టిడిపి కలిసి పోటీ చేసిన విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ఆ విధంగానే ఈ ఎన్నికల్లోనూ కలిసి పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, 2019 ఎన్నికల సందర్భంగా టిడిపి అనుసరించిన వైఖరిని విస్మరించారు. 2018లోనే బిజెపితో చంద్రబాబు తెగతెంపులు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ ఏడాది మార్చి 16న తేదిన బిజెపితో తెగతెంపులు చేసుకున్న ఆయన, రాష్ట్రానికి బిజెపి చేస్తున్న అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం కూడా చేశారు. బిజెపి చేసిన ద్రోహంపై ఏడు శ్వేత పత్రాలు విడుదల చేశారు. ప్రత్యేకహోదా, పోలవరం, అమరావతి, విశాఖ రైల్వే జోన్‌తో పాటు ఇతర విభజన హామీల వంటివి వీటిలో ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో దీక్షలు నిర్వహించారు. అదనంగా ఇప్పుడు విశాఖ ఉక్కు కూడా చేరింది. బిజెపి వైఖరిలో ఇసుమంత మార్పు కూడా లేదు. అయినా బాబు బిజెపితో ఎందుకు జత కట్టారో అర్థంకాదు. ఆయన మాత్రం రాష్ట్ర ప్రయోజనాల కోసం అంటారు. కాని, అవేమిటో చెప్పరు!

మైనార్టీలకు ఏం చెబుతారు...?

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి అత్యధిక సందర్భాల్లో మైనార్టీలు ఆ పార్టీతోనే ఉన్నారు. బిజెపి మతోన్మాద రాజకీయం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2014లో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశ వ్యాప్తంగా మైనార్టీలకు రక్షణ కరవైన విషయం తెలిసిందే. ఆ పార్టీ నామమాత్రంగా ఉన్న మన రాష్ట్రంలోనూ గుంటూరు జిన్నా టవర్, రథం దగ్ధం వంటి వివాదాలతో ఘర్షణలను రేకెత్తించడానికి ప్రయత్నించింది. చైతన్యవంతమైన ప్రజానీకం వాటిని తిప్పికొట్టారు. మణిపూర్‌లో సాగుతున్న మారణహోమం బిజెపి మతోన్మాద రాజకీయాలకు తాజా ఉదాహరణ. టిడిపి, జనసేన అందించే పొత్తు బలంతో రాష్ట్రంలోనూ ఉన్మాదం చెలరేగితే మైనార్టీలకు చంద్రబాబు, పవన్‌లు ఏం జవాబు చెబుతారన్నది చర్చనీయాంశంగా మారింది.

సాహిత్య ప్రస్థానం 20 వసంతాలు

ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ నేడు

ప్రజాశక్తి - విజయవాడ

'సాహిత్య ప్రస్థానం' మాసపత్రిక 20 వసంతాల ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ ఆదివారం సాయంత్రం 6 గంటలకు విజయవాడలోని బాలోత్సవ్ భవనంలో జరుగుతుంది. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కెంగార మోహన్ అధ్యక్షతన జరిగే సభలో- నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి.అనిత ఈ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తారు. పత్రిక ప్రధాన సంపాదకులు తెలకపల్లి రవి ప్రసంగిస్తారు. ప్రముఖ కవి ఖాదర్ మొహియుద్దీన్, ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య పాల్గొంటారు. ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ ఈ ప్రత్యేక సంచికను పరిచయం చేస్తారు. ఈ సభకు కవులు, రచయితలు, సాహిత్య ప్రియులూ హాజరు కావాల్సిందిగా సాహితీ స్రవంతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్యరంజన్ కోరారు.

చిరుత మృతి

- ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు (కర్నూలు)

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎస్ఎంఎల్ డిగ్రీ కాలేజ్ సమీపంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో చిరుత అక్కడికక్కడే మరణించినట్లు అటవీ డిఎఫ్ఒ శివశంకర్ రెడ్డి తెలిపారు. మూడు రోజుల కిందట గుర్తు తెలియని వ్యక్తులు కొండకు నిప్పుపెట్టడంతో అగ్ని కీలలకు వన్యప్రాణులు తాళలేక మరొకచోటుకు వెళ్లే క్రమంలో ఈ ప్రమాదానికి లోనైనట్లు చెప్పారు. నెల వ్యవధిలోనే రెండు చిరుతలు ఈ కొండ గుట్టపై కనిపించాయన్నారు. గుడేకల్లు, హనుమాపురం కొండ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సదస్సును ప్రారంభిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

భావ వ్యక్తీకరణకు భాష దోహదం

- సాహితీ సదస్సులో వెంకయ్య నాయుడు

ప్రజాశక్తి-కాకినాడ

భావ వ్యక్తీకరణకు భాష దోహదం చేస్తుందని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. అలాంటి భాష తెలుగు సాహిత్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కాకినాడ జిల్లా కేంద్రంలోని దంటు కళాక్షేత్రంలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 30వ వార్షికోత్సవం సందర్భంగా రచయితల సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే అఖిల భారత తెలుగు సాహితీ సదస్సును శనివారం వెంకయ్యనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడ భాషా జ్ఞానం పెంపొందుతుంతో, ఎక్కడ తెలుగు భాషా పురోగమనం జరగుతుందో అక్కడ సాహిత్య సంపద పెరుగుతుందని అన్నారు. ఆంగ్ల భాషపై మోజుతో మాతృభాషను వదులుకోవడం సరైన నిర్ణయం కాదన్నారు. మాతృభాషకు ప్రాధాన్యతనిస్తూనే సోదర భాషలనూ నేర్చుకోవాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వాలు భాషను ప్రోత్సహించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భాష వ్యాప్తికి దిన పత్రికలు, సినిమాలు దోహదం చేస్తాయని చెప్పారు. పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, పద్మశ్రీ కొనకలూరి ఇనాక్, మండలి బుద్ధ ప్రసాద్, జొన్నవిత్తుల, భువనచంద్ర తదితరులు తెలుగు భాష గొప్పతనం గురించి వివరించారు.

రీ సర్వే పేరుతో సాగదీత!

- షెడ్యూల్ ఏరియా గుర్తింపునకు మీనమేషాలు
- గిరిజనులను మోసగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు కరువు
- నేడు గిరిజన ప్రాంతం బంద్

మక్కువ మండలంలో 5వ షెడ్యూల్‌కు నోచుకోని కాముడువలస గిరిజన గ్రామం

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

రాష్ట్రంలో షెడ్యూల్ ఏరియా పెంపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. రీసర్వే పేరుతో సాగదీత ధోరణి అవలంబిస్తున్నాయి. గిరిజన ప్రాంతంలో పుట్టి, పెరిగినప్పటికీ ఆయా గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చకపోవడంతో రాజ్యాంగం కల్పించిన హక్కులు, సంక్షేమ పథకాలను గిరిజనులు పొందలేకపోతున్నారు. 1/70 చట్టం వర్తించకపోవడంతో స్థానికేతర పెత్తందారులు గిరిజన భూములను కారుచౌకగా కొనేసుకోవడం, దానికి ఆనుకొని ఉన్న కొండలు, డి-పట్టా భూములు ఆక్రమించుకోవడం వంటివి యథేచ్ఛగా సాగుతున్నాయి. అటవీ ప్రాంత గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్‌లో చేర్పించాలని, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని గిరిజన సంఘం, సిపిఎం దశాబ్దాలుగా పోరాడుతున్నాయి. గిరిజన స్పెషల్ డిఎస్‌సి విడుదల చేయాలని, జిఒ నెంబర్ 3పై ఆర్డినెన్స్ ఇవ్వాలని, అటవీ భూముల చట్ట సవరణ రద్దు చేయాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులందరికీ పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని, ఆదివాసీ మాతృభాషా వలంటీర్లను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్లతో ఎపి గిరిజన సంఘం ఆధ్వర్యాన ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంత బంద్ జరగనుంది. బంద్ విజయవంతానికి, ర్యాలీలు, మానవహారాలు తదితర రూపాల్లో నిరసన వ్యక్తం తెలిపేందుకు గిరిజనులు సమాయత్తమయ్యారు.

ఉమ్మడి రాష్ట్రంలో అనేక సర్వేలు చేపట్టిన గిరిజన సంఘం సుమారు 1,200 గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్పించాలని డిమాండ్ చేస్తోంది. రాష్ట్ర విభజన తరువాత విస్తీర్ణం, జనాభా రీత్యా గిరిజన ప్రాంతం మన రాష్ట్రంలోనే ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో కనీసం 700 గ్రామాలను ప్రతిపాదించాల్సి ఉందని గిరిజన సంఘాలు చెబుతున్నాయి. వైసిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పాముల పుష్పశ్రీవాణి అధ్యక్షతన 2019 నవంబర్ 12న జరిగిన గిరిజన సలహా మండలి సమావేశం 554 గ్రామాలను 5వ షెడ్యూల్‌లో చేర్పించేందుకు తీర్మానించింది. ఇందులో విజయనగరం జిల్లాలో 182, శ్రీకాకుళంలో 240, విశాఖలో 91, తూర్పుగోదావరి జిల్లాలో 40 గ్రామాలు, పశ్చిమగోదావరి జిల్లాలో ఒక గ్రామం ఉన్నాయి. అయితే, ఆ తర్వాత మంత్రి పుష్పశ్రీవాణి యూటర్న్ తీసుకున్నారు. ప్రతిపాదిత షెడ్యూల్ గ్రామాల్లో కొన్నిచోట్ల అభ్యంతరాలు, మరికొన్ని గుర్తించాల్సిన గ్రామాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో రీసర్వే చేస్తామని 2019 డిసెంబర్ రెండున ఆమె ప్రకటించారు. ఇందులో వాస్తవం ఉన్నప్పటికీ, సర్వే నివేదిక 35 ఏళ్ల క్రితం నాటిదని కొత్తగా చెప్పడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలంలో 90 రెవెన్యూ గ్రామాలు ఉండగా, షెడ్యూల్ ఏరియాలో ఉన్నవి 24 మాత్రమే. ప్రతిపాదిత గ్రామాలు 44 ఉన్నప్పటికీ మరో పది గ్రామాల వారు షెడ్యూల్ ఏరియాలో చేర్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మక్కువ మండలంలో 21 పంచాయతీల పరిధిలో సుమారు 54 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఇందులో కేవలం శంబర గ్రామానికి చెందిన బీరమాసి ఒక్కటే షెడ్యూల్ ఏరియా పరిధిలో ఉంది. మండలం మొత్తం అటవీ ప్రాంతంలో ఉండడం, మెజార్టీ గ్రామాల్లో ఎక్కువమంది గిరిజనులు ఉండడం వల్ల 52 గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చాలనేది గిరిజన సంఘాల డిమాండ్. గిరిజన సలహా మండలి ప్రతిపాదనలో కేవలం 26 గ్రామాలు మాత్రమే ఉన్నాయి. పాచిపెంట మండలంలో 54 రెవెన్యూ గ్రామాలకుగాను ప్రస్తుతం 21 గ్రామాలు మాత్రమే షెడ్యూల్ ఏరియాలో ఉన్నాయి. మిగిలిన అత్యధిక గ్రామాల్లో గిరిజన జనాభాయే ఎక్కువగా ఉన్నప్పటికీ ఇటీవల కేవలం 17 గ్రామాలను మాత్రమే షెడ్యూల్ ప్రాంతంలో చేర్పించేందుకు ప్రతిపాదించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గిరిజన మండలాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో 35 ఏళ్ల క్రితం నాటి ప్రతిపాది జాబితాను అమలు చేసే బదులు, రీసర్వే చేపట్టడం మంచిదే. కానీ, ఆ పేరుతో కాలక్షేపం చేస్తుండడంతో గిరిజనుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే షెడ్యూల్ ఏరియాలోలేని గిరిజన గ్రామాల్లో స్థానికేతర పెత్తందారులు వందల ఎకరాలు ఆక్రమించుకుని రూ.కోట్లకు పడగలెత్తారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములకు ఏళ్ల తరబడి సాగు హక్కు కల్పించకపోగా, పట్టాలు ఇవ్వడం లేదు. గిరిజనులు అటవీ ఉత్పత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నా వాటికి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. చాలా గ్రామాలకు నేటికీ రహదారి సౌకర్యం లేకపోవడంతో అనారోగ్యానికి గురవుతున్నప్పుడు గిరిజనులకు డోలీ మోతలే దిక్కవుతున్నాయి. గిరిజన సంఘం చేపట్టిన బంద్‌కు సిపిఎం, పలు ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి.

17 శాతమే మానిఫెస్టో అమలు : ఆలపాటి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత ఎన్నికల్లో ప్రకటించిన మానిఫెస్టోలో జగన్ 17శాతమే అమలు చేశారని టిడిపి నాయకులు, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. అంతకంటే ఎక్కువ అమలు చేసి ఉంటే మేదరమెట్ల సిద్ధం సభలో నిరూపించాలని డిమాండ్ చేశారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సిద్ధం సభలో కొత్త మానిఫెస్టో గురించి మాట్లాడబోయే ముందు పాత మానిఫెస్టోను ఏ విధంగా అమలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఐఎంజిపై వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి అర్థరహిత ఆరోపణలను చేస్తున్నారని, వీటిని నమ్మే స్థితిలో ప్రజలు లేరని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు ఏర్పడాలన్న సంకల్పంతో గతంలో ఐఎంజితో చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు.

11న వైఎస్‌ఆర్ జిల్లాలో సిఎం పర్యటన

- పులివెందులలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 11న తన సొంత నియోజకవర్గమైన వైఎస్‌ఆర్ జిల్లా పులివెందులలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. అదే రోజు ఉదయం 9 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు. అనంతరం డాక్టర్ వైఎస్‌ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌ను ప్రారంభిస్తారు. తర్వాత బనానా ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్, డాక్టర్ వైఎస్‌ఆర్ మినీ సెక్రటరియేట్ కాంప్లెక్స్, వైఎస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం డాక్టర్ వైఎస్‌ఆర్ ఉల్లిమెల్ల లేక్ ఫ్రంట్ వద్దకు చేరుకుంటారు. అనంతరం ఆదిత్య బిర్లా యూనిట్‌కు చేరుకుని ఫేజ్-1 ప్రారంభోత్సవంలో సిఎం పాల్గొననున్నారు. వీటితోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సిఎం సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారని సిఎం క్యాంప్ కార్యాలయం పేర్కొంది.

సదస్సులో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

వేతనాలు పెంచకుంటే ఆందోళన తప్పదు

- మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల పట్ల గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఏళ్ల తరబడి వివక్షత చూపుతున్నాయని, వేతనాలు పెంచకుంటే ఆందోళన తప్పదని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. ఇటీవల మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపు నిర్ణయంపై ప్రభుత్వం నియమించిన తొమ్మిది మంది అధికారుల కమిటీ ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, వాటిని సవరించి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర సదస్సు గుంటూరులోని యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం జరిగింది. ఇంజనీరింగ్ విభాగం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలోని పంపు వాల్వ్ ఆపరేటర్, బోరు మెకానిక్, ఎలక్ట్రీషియన్, మెకానిక్, పిట్టర్ కార్మికులకు స్కిల్డ్ కార్మికుల కేటగిరీలో రూ.21,500 ఇవ్వాల్సి ఉందని, కానీ కమిటీ వీరికి రూ.18 వేలు ప్రతిపాదించిందని తెలిపారు. పార్కుల్లో పనిచేసే కార్మికులు సెమీస్కిల్డ్ క్రిందకు వస్తారని, కానీ అన్‌స్కిల్డ్ కార్మికుల కేటగిరీలో రూ.15 వేలు ప్రతిపాదించారని అన్నారు. వీరికి రూ.18,500లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమిటీ ప్రతిపాదనలను సవరించి, ఎన్నికల కోడ్ వచ్చేలోగా వేతనాలు పెంచి, జిఒ ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సదస్సులో సంఘం రాష్ట్ర కోశాధికారి ఎస్.జ్యోతిబసు, మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు పాల్గొన్నారు.

గీత వృత్తిని విస్మరిస్తే బుద్ధిచెబుతాం

- ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు, పింఛను రూ.5 వేలకు పెంచాలి
- గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా)

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో లక్షలాది మంది గీత కార్మికుల కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటించిన రాజకీయ పార్టీలకే తమ మద్దతు ఉంటుందని ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహామూర్తి స్పష్టం చేశారు. కల్లుగీత కార్మికులను విస్మరించిన రాజకీయ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సంక్షేమ పథకాల అమలు, పోరాడి సాధించుకున్న కల్లుగీత కార్పొరేషన్‌ను పునరుద్ధరిస్తామని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలో పెట్టాలని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని సిఐటియు కార్యాలయంలో ఆ సంఘం ముఖ్య నేత కడలి పాండుతో కలిసి ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. కులాల వారీగా కార్పొరేషన్లు పెట్టి వైసిపి ప్రభుత్వం కల్లుగీత వృత్తిని సర్వనాశనం చేసిందని విమర్శించారు. లక్షలాది మంది గీత కార్మికులకు స్వయం ఉపాధి కల్పిస్తున్న కల్లుగీతను రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు గాలికొదిలేయడం బాధాకరమన్నారు. పోరాడి సాధించుకున్న ఎక్స్‌గ్రేషియోను ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గీత కార్మికులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు తప్ప వారి సంక్షేమం పట్టించుకోవడం లేదని తెలిపారు. గీత కార్మికుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే గతంలో ఉన్న వృత్తులవారీ కార్పొరేషన్లు, ఫెడరేషన్లను తక్షణమే పునరుద్ధరించాలని, ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు, పెన్షన్‌ను రూ.5 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

కౌలు రైతు చట్టాన్ని సవరించాలి

- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కౌలు రైతుల సాగు చట్టాన్ని సవరించాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. పంట సాగు చట్టాన్ని సవరిస్తామని, కౌలు రైతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని అన్ని రాజకీయ పార్టీలూ తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. విజయనగరంలోని ఎన్‌పిఆర్ భవనంలో ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. నవరత్నాల పేరుతో బటన్ నొక్కి డబ్బులు వేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కౌలు రైతులకు ఇవ్వాల్సిన రూ.వెయ్యి కోట్ల ధాన్యం బకాయిలు ఇవ్వలేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు రుణ విముక్తి కలిగించే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి, కచ్చితంగా అమలు చేయాలని, కౌలు రైతుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సాగు తగ్గకుండా సరైన ప్రణాళికలను అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించి పూర్తి చేయాలని, కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని, భూ యజమానుల సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ సిసిఆర్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా రైతులు గిట్టుబాటు ధర చట్టం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారని, ఈ నెల 14న ఢిల్లీలో లక్షలాది మందితో భారీ సభ జరగనుందని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఢిల్లీకి రాని రైతులు కార్మిక, రైతు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అదే రోజు అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ, కౌలు రైతు సంఘం, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉజ్వలకు కన్నీటి వీడ్కోలు

- ఆస్ట్రేలియాలో ట్రెక్కింగ్‌కు వెళ్లి మృతి

ప్రజాశక్తి - గన్నవరం, ఉంగుటూరు


ఉజ్వల (ఫైల్)

ఆస్ట్రేలియాలో స్నేహితులతో కలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లి ప్రమాదవశాత్తూ లోయలో పడి మరణించిన కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఎలుకపాడుకు చెందిన డాక్టర్ వేమూరు ఉజ్వల (23) అంత్యక్రియలు శనివారం ఆమె స్వగ్రామంలో నిర్వహించారు. ఆస్ట్రేలియా గోల్డ్‌కోస్ట్‌లోని బాండ్ విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ పూర్తి చేసిన ఆమె రాయల్ బ్రిస్బేన్ ఉమెన్స్ ఆస్పత్రిలో డాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈనెల రెండున తన తోటి స్నేహితులతో కలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లి ప్రమాదవశాత్తూ కాలు జారి లోయలో పడ్డారు. ఈ ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోయారు. తల్లిదండ్రులు వేమూరు మైథిలి, వెంకటేశ్వరరావు కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలోనే స్థిరపడ్డారు. భౌతికకాయాన్ని బంధుమిత్రులు, పలు రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

మహిళా స్టార్టప్‌లకు నిధుల కరువు

- 75 శాతం సంస్థలకు ఫండింగ్ కష్టాలు
- ఒత్తిడిలో 6వేల మంది ఔత్సాహికవేత్తలు

న్యూఢిల్లీ : భారతదేశంలో మహిళ ఔత్సాహికవేత్తలు తమ వ్యాపారాలను కొనసాగించడానికి నిధుల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దేశంలో దాదాపు 8,000 మహిళల స్టార్టప్‌ల ఉన్నాయి. ఇప్పటి వరకు ఆ సంస్థలు 23 బిలియన్ డాలర్ల (రూ.1.90 లక్షల కోట్లు)ను సమీకరించాయని ట్రాక్సన్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. అయితే 6,000 వేల స్టార్టప్‌లకు నిధులు అందలేదు. ఇందులో 590 సంస్థలు 30,000 డాలర్ల (రూ.24 లక్షలు)పైగా రెవెన్యూ సాధిస్తున్నవి ఉన్నాయి. ఆర్థిక స్వేచ్ఛ, సాధికారతల కోసం పోరాడుతున్న మహిళలు అన్ని రంగాల్లోనూ ఆంత్రప్రెన్యూర్స్‌గా దిగుతున్నారు. అయితే ఇప్పుడు వీరందరికీ నగదు లభ్యత ఓ ప్రధాన సవాల్‌గా ఎదురవుతుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) గణంకాల ప్రకారం దేశంలో 1,17,254 స్టార్టప్‌లు ఉన్నాయి.

గడిచిన మూడేళ్లలో నిధుల సమీకరణ అడ్డంకులను ఎదుర్కొంటున్నామని 75 శాతం మహిళా ఔత్సాహికవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధుల సమీకరణ సవాల్‌గా పరిణమిస్తున్నదని పేర్కొన్నారు. 2021లో 6.5 బిలియన్ డాలర్ల (రూ.53వేల కోట్లు) నిధులు సమకూరగా.. 2023లో కేవలం 1.1 బిలియన్ డాలర్ల (రూ.9వేల కోట్లు)నిధులు మాత్రమే పొందగలిగారు. ప్రస్తుత ఏడాది తొలి రెండు మాసాల్లో 112 మిలియన్ డాలర్ల నిధులు అందగా.. గతేడాది ఇదే కాలంలో 123 మిలియన్ డాలర్లను సమీకరించారు.

'అత్యుత్తమ సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం 2021తో పోల్చితే 2023లో 21 నుంచి 26 శాతానికి పెరిగిందని మరో పరిశోధనలో పిక్‌మైవర్క్ సహ వ్యవస్థాకురాలు కాజల్ మాలిక్ తెలిపారు. సామాజిక, ఆర్థికపరమైన అవరోధాలను అధిగమించేలా మరింత చేయూతనందిస్తే మహిళా ఉద్యోగులు మరెన్నో విజయాలను సాధించగలరని అని గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సిఇఒ యశస్వినీ రామస్వామి అన్నారు. మహిళా ఉద్యోగులను కంపెనీలు కూడా ప్రోత్సహించాలని యెస్‌మేడమ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆంకాక్ష వైష్ణోయ్ పేర్కొన్నారు. మరోవైపు గడిచిన ఐదేళ్లలో దేశంలోని ఆయా కంపెనీల్లోని బోర్డుల్లో మహిళా డైరెక్టర్ల సంఖ్య క్రమేణా పెరిగిందని డెలాయిట్ పేర్కొంది. ఈ క్రమంలోనే గత ఏడాది 18.3 శాతానికి వచ్చినట్టు తెలిపింది. 2018లో ఇది 13.8 శాతంగానే ఉందని తెలిపింది. అనేక మంది మహిళ ఔత్సాహికవేత్తలు మదుపరుల విశ్వాసాన్ని చూరగొనడం, వారి నుంచి నిధుల సమీకరణ పొందడంలో అనేక అడ్డంకుల్ని చవి చూస్తున్నారు. దీంతో పోటీ వ్యాపార ప్రపంచంలో మహిళా ఔత్సాహికవేత్తల సాధికారతకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

POLYCAB
IDEAS. CONNECTED.

పాలిక్యాబ్ కొత్త క్యాంపెయిన్

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ పాలిక్యాబ్ ఇండియా కొత్త ప్రచార క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ప్రత్యేకంగా దక్షిణాది మార్కెట్ కోసం రూపొందించిన పాలిక్యాబ్‌మాక్సిమాం గ్రీన్ వైర్ ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొంది. వినియోగదారులను వారి గృహాల శ్రేయస్సు కోసం ప్రాధాన్యత నివ్వడానికి, సమాచార నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిస్తుందని ప్యాలిక్యాబ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఇష్విందర్‌స ఇంగ్ ఖురానా పేర్కొన్నారు.

ఎఐతో ఐటిలో 70% ఉద్యోగాలపై ప్రభావం

- హెచ్‌సిఎల్ మాజీ బాస్ హెచ్చరిక



న్యూఢిల్లీ : కృత్రిమ మేధ (ఎఐ)తో ఐటి పరిశ్రమలో ఉద్యోగాలకు ప్రమాదం నెలకొందని హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎఐ టూల్స్‌తో 70 శాతం ఉద్యోగాలు తగ్గొచ్చని ఓ మీడియా సంస్థతో పేర్కొన్నారు. ఆటోమేషన్‌తో భారీ మొత్తంలో ఉద్వాసనలు ఉండనున్నాయని హెచ్చరించారు. ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్‌ను నియమించుకునే బదులు ప్రస్తుత ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచాలన్నారు. ఐటి ఉద్యోగులు చేపట్టే కోడింగ్, టెస్టింగ్, మెయింటెనెన్స్, ట్రబుల్ టికెట్స్ రెస్పాండింగ్ స్కిల్స్‌ను ఎఐ చేపట్టడంతో ఆయా విభాగాల్లో ఎక్కువ ఉద్యోగాలు పోవచ్చన్నారు.

ఓటమి భయంతోనే నా కుటుంబంపై దాడులు

- అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దుకు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా
- నా తండ్రికి రక్షణ కల్పించాలి : దస్తగిరి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్/అమరావతి బ్యూరో

దాడిలో గాయపడిన దస్తగిరి తండ్రి హాజీవల్లి

ఓటమి భయంతోనే తన తండ్రిపై ముఖ్యమంత్రి దాడి చేయించారని వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఆరోపించారు. తన జోలికొస్తే అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని హెచ్చరించారు. తన తండ్రికి రక్షణ కల్పించాలని కోరారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నీ కొడుకు జగన్‌పై పోటీ చేసే అంతటోడా, నిన్ను, నీ కొడుకును ఇద్దరిని చంపేస్తామని కత్తితో తన తండ్రి హాజీవల్లిపై శుక్రవారం రాత్రి ముగ్గురు వైసిపి నాయకులు దాడి చేశారని' తెలిపారు. సామాన్యుడికి పులి వెందులలో పోటీ చేసే అర్హత లేదా? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై సిబిఐ వారికి తెలియజేసి కోర్టులో పిటిషన్ వేస్తానని తెలిపారు. వైఎస్ అవినాష్‌రెడ్డి బెయిల్‌పై బయట ఉండడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ఆయన బెయిల్ రద్దుకు సుప్రీం కోర్టును ఆశ్రయిస్తానన్నారు. వివేకా హత్య కేసు విచారణ కూడా సజావుగా సాగడం లేదని చెప్పారు. తనను జైల్లో కొనాలని ప్రయత్నం చేశారని, దీనిపై కోర్టులో పోరాటం చేస్తానని తెలిపారు.

దస్తగిరి తండ్రిపై దాడి

దస్తగిరి తండ్రిపై శుక్రవారం రాత్రి పులివెందుల సమీపంలోని నామాలగుండు వద్ద దాడి జరిగింది. శివరాత్రి జాగరణ కోసం వెళ్లిన షేక్ హాజీవల్లిపై వైసిపి నాయకులు దాడి చేశారని దస్తగిరి తెలిపారు. ప్రస్తుతం బాధితుడు పులివెందులలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పులివెందుల పోలీసులను వివరణ కోరగా, ఇంతవరకు తమకు ఎటువంటి ఫిర్యాదూ అందలేదని తెలిపారు.

దస్తగిరి కుటుంబంపై దాడి దుర్మార్గం : అచ్చెన్నాయుడు

వివేకా హత్య కేసులో అప్రూవర్ షేక్ దస్తగిరి తండ్రి షేక్ హాజీవలిపై వైసిపి దాడి దుర్మార్గమని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. ఒకవైపు చెల్లెల్లు, మరోవైపు వివేకా హత్యలో నిందితుడు దస్తగిరి వాస్తవాలు బహిర్గతం చేస్తారనే భయంతో సిఎం వైఎస్ జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పులివెందుల ప్రజలే తిరు గుబాటుకు సిద్ధమయ్యారని, అందుకే దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. హాజీవలిపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి, దస్తగిరి కుటుంబానికి కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో సిఎన్‌జి ధరల తగ్గింపు

- ఎజిఅండ్‌పి ప్రతమ్ వెల్లడి

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

రాష్ట్రంలో తాము సిఎన్‌జి ధరలను తగ్గించినట్లు ఎజి అండ్‌పి ప్రతమ్ వెల్లడించింది. నెల్లూరు, తిరుపతి, అనంతపూర్, కడప నగరాల్లోని వినియోగదారులకు కిలో సిఎన్‌జిపై రూ.2.50 వరకు తగ్గించినట్లు పేర్కొంది. ఈ నిర్ణయం వాహనదారులకు పొదుపు కానుందని తెలిపింది. కొత్త ధరల ప్రకారం.. కిలో సిఎన్‌జి ధర నెల్లూరులో రూ.91.50, చిత్తూరు, తిరుపతిలో రూ.90.50, అనంతపూర్, కడపలో రూ.91 చొప్పున నిర్ణయించినట్లు పేర్కొంది.

హోగర్ కంట్రోల్స్ ట్రేడ్‌మార్క్‌పై విష్ణు రెడ్డికి రిలీఫ్

హైదరాబాద్ : స్మార్ట్ హోమ్ సొల్యూషన్స్‌లకు చెందిన ఐఒటి కంపెనీ హోగర్ కంట్రోల్స్ ట్రేడ్‌మార్క్ విషయంలో తమకు ఉపశమనం లభించిందని ఆ సంస్థ సిఇఒ విష్ణు రెడ్డి తెలిపారు. హోగర్ కంట్రోల్స్ మాజీ డైరెక్టర్లు విజయ్ కుమార్ అనదాసు (యశ్), కరుణ్ కుమార్ అనదాసు (కరణ్ కుమార్), ఇతరులపై ట్రేడ్‌మార్క్ కేసులో ఢిల్లీ హైకోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఇచ్చిందని పేర్కొన్నారు. సినిమాటోగ్రఫిక్ ఫిల్మ్ కాపీరైట్‌పై చౌరబాటు ఉండేలా డిజిటల్, ప్రింట్‌తో సహా ఏ రూపం మాధ్యమం ప్రకటనలలోనైనా వ్యాపార చిహ్నాలు, అనుబంధిత మెటీరియల్‌లను ఉపయోగించడం నుంచి మాజీ డైరెక్టర్లు, సంబంధిత మూడో పక్షాలను నిషేధించిందన్నారు.

HOGAR
Live the future

సంపాదకీయం

ఆకలి కేకలు

'ప్రతిమల పెండ్లి సేయుటకు/ వందలు వేలు వ్యయించుగాని/ దు:ఖితమతులైన పేదల/ పకీరుల శూన్యములైన పాత్రలన్/ మెతుకు విదల్పదీ భరత మేదిని/ ముప్పది మూడు కోట్ల/ దేవత లెగవడ్డ దేశమున/ భాగ్యవిహీనుల క్షుత్తులాఱునే?' అంటాడు జాషువా. లక్షలాది రూపాయలతో దేవుని పెళ్ళిళ్లు చేసే ఈ భూమిలో పేద వారి కడుపు నింపడానికి ఒక మెతుకు కూడా విదల్చని కఠినాత్ములపై తీవ్రంగా ధ్వజమెత్తుతాడు. 'ఆ శిలావిగ్రహంబున కాహుతి యయి/ పోవుచున్నది నా పేద భోజనంబు' అనటంలో రాళ్లకు దీపాలు, నైవేద్యాలు పెట్టటానికి అవసరమైన ఆహార ఉత్పత్తుల వినియోగం ఆ మేరకు పేదవాళ్ల భోజనాన్ని అపహరిస్తున్నదన్నది అని జాషువా ఆంతర్యం. ప్రపంచం సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందుతున్నప్పటికీ జనం ఆకలి మాత్రం తీర్చలేకపోతున్నారు. ముఖ్యంగా పేదలు గుప్పెడు మెతుకుల కోసం పడరాని పాట్లు పడాల్సిన దుస్థితి. మనిషి అంతరిక్షంలోకి దూసుకుపోతున్న ఈ రోజుల్లో కూడా నిత్యం పస్తులు, పసిబిడ్డల ఆకలి కేకలు వినిపిస్తున్నాయి. 'ఆకలికి అసలు కారణం ఆహారం కోసం చెల్లించలేని అసమర్థత' అని ప్రఖ్యాత ఆర్థికవేత్త అమర్త్యసేన్ అంటారు.

పేద కుటుంబాలు ఒకటి రెండు ప్రధాన ఆహారాలపైనే ఆధార పడుతుండటంతో వారికి తగినంత విటమిన్లు, ప్రొటీన్లు అందడం లేదు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల్లో పోషకాహార లోపం కారణంగా అనేక దుష్ఫలితాలు తలెత్తుతాయి. అయిదేళ్లలోపు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకం. ఆకలి సమస్యతో బాధపడేవారు తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత్ వృద్ధి సాధిస్తోందని, పేదరికం తగ్గిపోయిందని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. కానీ, ఆకలి సూచీలో భారత్ స్థానం క్రమంగా దిగజారుతోంది. ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. 'సకల కష్టముల కంటె ఆకలి కష్టము మిక్కిలి ఎక్కువది' అంటారు చిలకమర్తి. ఆరు నెలల నుంచి 23 నెలల వయసు గల పసిపిల్లల్లో సుమారు 67 లక్షల మంది 24గంటల పాటు పస్తుండే పరిస్థితి దేశంలో వుందని కేంద్ర ఆరోగ్యశాఖ జాతీయ కుటుంబ నమూనా సర్వే (2019-21) ఆధారంగా టెలిగ్రాఫ్ అధ్యయనం వెల్లడించింది. గ్లోబల్ హంగర్ సూచి-2023 వివరాల ప్రకారం-125 దేశాల్లో ఆకలి సూచికలో భారత్ స్థానం అట్టడుగున 111వ స్థానంలో ఉండడం విస్మయాన్ని కలిగిస్తున్నది. 2020లో 94, 2021లో 101, 2022లో 107వ స్థానానికి భారత్ దిగజారింది. దక్షిణ ఆసియాలోని పొరుగు దేశాల ఆకలి సూచికలతో పోల్చితే భారత్ ఏడాదికేడాది వెనుకబడి పోవడం విచారకరం.

ప్రపంచ దేశాలన్నింటిలో ఆహార ఉత్పత్తిలో రెండో స్థానంలో వున్న భారత్, పోషకాహార లోపంలో అగ్రస్థానంలోనూ ఆకలి కేకల్లో తొలి స్థానంలో నిలవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. చిన్నారులతో పాటు గిరిజనులు, గర్భిణులు, బాలింతలు, బాలికల్లో పోషకాహార లోపం ఎక్కువగా వుంది. చిన్నారులకు సరైన పోషకాహారం లభించకపోవడం, తల్లులు తమ పిల్లలకు అవసరమైన పాలను అందించకలేక పోవడం దీనికి కారణమని బాలల పౌష్టికాహార నిపుణులు చెబుతున్నారు. 2022లో మృతి చెందిన బాలల్లో 65 శాతం మంది పేదరికం, పోషకాహార లోపం, ఆకలితో మరణించారని ఆక్స్‌ఫాం నివేదిక వెల్లడించింది. మరోవైపున పేద ప్రజల సంపద అదాని, అంబానీ జేబుల్లోకి యథేచ్ఛగా చేరుతోంది. కోవిడ్ తర్వాత వీరి సంపద రెట్టింపు అయ్యిందని అనేక లెక్కలు చెబుతున్నాయి. 'ప్రతి మనుష్యునకు గర్భమందే జీర్ణకోశముండును, గాని పాపయ్యకు జీర్ణకోశము శరీరమంతటా గలదు' అంటారు చిలకమర్తి. ఇలాంటి పాపయ్యల ధన దాహం చిన్నారుల పాలిట శాపంగా మారింది. వీరి ధన దాహం తీర్చడానికి దేశసంపదను నైవేద్యంగా పెడుతోంది కేంద్ర బిజెపి ప్రభుత్వం. 'మీదే మీదే సమస్త విశ్వం/ మీరే లోకపు భాగ్యవిధాతలు/ మీ హాసంలో మెరుగులు తీరును/ వచ్చేనాళ్ల విభాప్రభాతములు' అంటారు మహాకవి శ్రీశ్రీ. ఈ దేశ చిన్నారుల మోములో ఆరోగ్యకరమైన హాసం మెరవాలంటే... చిన్నారులందరికీ పౌష్టికాహారం అందాలి. ఆ బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది.

మహనీయుల మాట

ప్రతి ఒక్కరి జీవితంలోనూ...ప్రతి ఒక్క సమస్య కూడా...రాజకీయాలతో ముడిపడి వుంటుంది. విడదీసి వేరుగా చూడడం సాధ్యం కాదు. అలా ప్రయత్నించడం వల్ల ప్రయోజనం లేదు. వాస్తవాన్ని దాచడానికి పూనుకోవడం తప్ప మరేమీ కాదు.

- పుచ్చలపల్లి సుందరయ్య

తెలుగు రాష్ట్రాలు, భిన్న రాజకీయ శిబిరాలు

ప్రస్తుతం

తెలకపల్లి రవి

తెలుగు రాష్ట్రాల్లో ఉనికిలోనే లేని బిజెపిపై పోరాటం ఏమిటి? దాన్ని ఎందుకు విమర్శించాలంటూ మాట్లాడటం ఎంత అనాలోచితమో ఈ వారం అందరికీ తెలిసి వచ్చింది. ప్రధాని మోడీ విజన్‌ను తాను ఎప్పుడూ బలపరుస్తూనే వున్నానని సంజాయిషీ చెప్పుకున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు జనసేనాని పవన్ కళ్యాణ్‌తో సహా వెళ్లి వెంటబడి మరీ పొత్తు ఖరారు తతంగం పూర్తి చేశారు. సింహం సింగిల్‌గా వస్తుంది గనక నాకు పొత్తులతో పని లేదని గొప్పగా చెప్పుకునే ఎ.పి ముఖ్యమంత్రి జగన్ బిజెపిని, మోడీని ప్రస్తావించకుండానే ఇద్దరు రాష్ట్ర నేతలను వారి పార్టీలపై మాత్రం రెచ్చిపోతున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలుత పేర్కొన్నట్టు బిజెపిపై విమర్శ ఎందుకని ప్రశ్నించి ఆ పైన సర్దుకునేందుకు ఉగ్రరూపంతో చెలరేగిపోతున్నారు. కనిపించని కాషాయ పార్టీ ప్రభావం ఎంతో ఎందుకో ఈ తాజా పరిణామాలే చెబుతున్నాయి. దక్షిణాదిన కర్ణాటక తప్ప మరెక్కడా ఠికానా లేని బిజెపి నోటా కన్నా తక్కువ ఓట్లు తెచ్చుకున్న ఎ.పి లో పార్టీలు మూడింటినీ తన చుట్టూ తిప్పుకోవడం విచిత్రంగా కనిపించే వాస్తవం. ఘర్‌వాపసీ పేరుతో మళ్లీ ఎన్‌డిఎ ప్రాంగణంలో ప్రవేశించి బిజెపి పంచన చేరడానికి టిడిపి, జనసేన పాకులాడటం దివాళాకోరు రాజకీయాలకు తాజా నిదర్శనం.

జగన్, బాబు, పవన్ ప్రదక్షిణలు

ఏదిఏమైనా బిజెపితో కలసి వెళ్లాలని చంద్రబాబు నాయుడు ఆరాటపడటం, ఆఖరి వరకూ తలుపు తీసి వుంటానని ప్రకటించడం రాజకీయ వర్గాలలో తెలిసిన విషయమే. ఓట్ల చీలిక నివారించడం, అరెస్టు తర్వాత కేసుల వేట నుంచి రక్షించుకోవడం, ఎన్నికల్లో ప్రచారం, ఎన్నికల నిర్వహణ సజావుగా వుండేట్టు కేంద్రం సహాయం తీసుకోవడం మూడు కారణాలుగా చెప్పుకుంటున్నవే. ఇలా మూడు కారణాలు చెబుతుండగా నాల్గవది ఆయన 'ఫోర్త్ విజన్' అంటున్నారు. ఎన్నికల అనంతర పరిణామాలు ఎలా వున్నా కేంద్రంలో బిజెపి అండదండలుండటం అవసరమని ఆయన భావిస్తున్నారట. ఎందుకంటే 2004, 2009లో వరుసగా ఓడిపోయిన అనుభవం ఆయనకుంది. ఏ కారణం చేతనైనా అలాంటి స్థితి వస్తే టిడిపిని కాపాడుకోవడానికేగాక పదవుల నీడ కాపాడుకోవడానికి కూడా పొత్తు వుండాలని ఆలోచిస్తున్నారట. టిడిపిలో ఒక పెద్ద భాగం బిజెపితో పొత్తు వల్ల మైనార్టీలలో దళితులలో నష్టం జరుగుతుందని సీట్లు తగ్గి పార్టీ నేతలు దూరమవుతారని హెచ్చరించినా సరే, ఆ సంగతి తనకు వదిలేయమని ఆ దిశలోనే అడుగులు వేయడానికి అదే కారణమంటున్నారు. ఇక పవన్ కళ్యాణ్ చేగువేరాను పక్కన పెట్టి వినాయక్ సావర్కార్‌ను, సనాతన ధర్మాన్ని నెత్తికెత్తుకున్నాక సంఘ పరివార్ బిజెపిలో సహజ మిత్రుడుగా స్థానం కాపాడుకోవాలనుకుంటున్నారు. రాష్ట్రం వరకూ టిడిపితో వెళ్లడం అనివార్యమని నిర్ణయానికొచ్చారు. బిజెపి నాయక త్రయం మోడీ, అమిత్ షా, జె.పి నడ్డాలకు ఈ జంటకవులు చక్కగా అక్కరకు వచ్చారు. ఫిబ్రవరి 7న అమిత్ షాతో అర్ధరాత్రి తొలి భేటీ జరిపిన చంద్రబాబు ఈ నెల రోజులు ఆ పార్టీ తన సంగతి అధికారికంగా ప్రకటించకపోయినా మళ్లీ మార్చి 7 అర్ధరాత్రి వరకూ సహనంతో వేచి వున్నారు. ఈ లోపల జనసేన, టిడిపి సీట్ల సర్దుబాటు ప్రకటించి, ప్రత్యేక హోదా, కేంద్ర నిధుల విడుదల వంటి అంశాలే ప్రస్తావించకుండా, సభలూ సందడులు సాగిస్తూ వచ్చారు. ఎట్టకేలకు అమిత్‌షా నడ్డాలతో ఇప్పుడు చర్చల ప్రక్రియలో ప్రవేశించారు. దక్షిణాదిన బిజెపికి తొలిసారి కాలూనడానికి చోటిచ్చిన చంద్రబాబు ఈ ఎన్నికల సమయంలో మరోసారి దాని వ్యూహాలకు ఊతంగా నిలబడుతున్నారు. ఈ క్రమంలో ముందుగా సమాధి అవబోతున్నది ప్రత్యేక హోదా, దాంతోపాటు రాష్ట్ర ప్రయోజనాలు. తర్వాత సవాలు లౌకికతత్వానికి. బిజెపిని పిలిచి నెత్తిన పెట్టుకోవడమంటే ఎ.పి లో మతతత్వ రాజకీయాలకు పిలిచి పీట వేయడమే. గత ఎన్నికల్లో 'నోటా' కన్నా తక్కువగా ఒక్క శాతం కూడా ఓట్లు రాని బిజెపిని, మోడీని మోసేందుకు టిడిపి, జనసేన సిద్ధమైపోయాయి. ఇక వైసిపి నేరుగా పొత్తు పెట్టుకోకపోయినా మొదటి నుంచి దాన్ని మోస్తూనే వుంది. ఈ అయిదేళ్ల పాలనలోనూ ఒక్కసారి కూడా బిజెపిని ప్రశ్నించిన పాపాన పోలేదు. ఈ విధంగా పాలక ప్రతిపక్ష పార్టీలూ పోటీ పడి మోడీని మోయడం ఒక్క ఏపి లోనే చూస్తాం. అధికార ప్రయోజనాలు, కార్పొరేట్ బంధాలు తప్ప ఇందుకు మరో కారణం కనిపించదు. ఈ మత రాజకీయాలకు తోడు పవన్ కళ్యాణ్‌కూ కాపు పెద్దలకూ మధ్య నడిచిన రాజకీయ రభసలు మరోసారి కులం కుంపటిని రాజేసే అవకాశముంది. వైసిపి, టిడిపి కూడా అనేక రూపాలలో కుల సమీకరణలను పెంచుతున్నాయి. కేవలం ఎన్నికల అవసరాల కోసం దీర్ఘకాలిక ప్రశాంతతను భగ్నం చేసుకోవడం ఆందోళన కలిగించే అంశం.

దక్షిణాదిన బిజెపికి తొలిసారి కాలూనడానికి చోటిచ్చిన చంద్రబాబు ఈ ఎన్నికల సమయంలో మరోసారి దాని వ్యూహాలకు ఊతంగా నిలబడుతున్నారు. ఈ క్రమంలో ముందుగా సమాధి అవబోతున్నది ప్రత్యేక హోదా, దాంతోపాటు రాష్ట్ర ప్రయోజనాలు. తర్వాత సవాలు లౌకికతత్వానికి. బిజెపిని పిలిచి నెత్తిన పెట్టుకోవడమంటే ఎ.పి లో మతతత్వ రాజకీయాలకు పిలిచి పీట వేయడమే. గత ఎన్నికల్లో 'నోటా' కన్నా తక్కువగా ఒక్క శాతం కూడా ఓట్లు రాని బిజెపిని, మోడీని మోసేందుకు టిడిపి, జనసేన సిద్ధమైపోయాయి. ఇక వైసిపి నేరుగా పొత్తు పెట్టుకోకపోయినా మొదటి నుంచి దాన్ని మోస్తూనే వుంది. ఈ అయిదేళ్ల పాలనలోనూ ఒక్కసారి కూడా బిజెపిని ప్రశ్నించిన పాపాన పోలేదు. ఈ విధంగా పాలక ప్రతిపక్ష పార్టీలూ పోటీ పడి మోడీని మోయడం ఒక్క ఏపి లోనే చూస్తాం. అధికార ప్రయోజనాలు, కార్పొరేట్ బంధాలు తప్ప ఇందుకు మరో కారణం కనిపించదు.

వామపక్షాల పంథా, ఇతర పార్టీలు

దీనికి తోడు అవకాశవాదంతో టికెట్ల కోసం చూసి రాకపోతే అవతలి పార్టీలోకి దూకడం, అప్పటిదాకా తిట్టిపోసిన వారినే అక్కున చేర్చుకోవడం విచ్చలవిడిగా సాగుతున్నది. ఈ సమయంలోనే ముఖ్యమంత్రి అమరావతి పూర్తికి హామీ ఇచ్చే బదులు విశాఖ రాజధాని పేరిట మళ్లీ మూడు రాజధానుల వివాదాన్ని పైకి లేపడం ప్రాంతీయ పరమైన రాజకీయాలను పురికొల్పే ప్రయత్నమే. జగన్ సర్కారు తప్పులు, ప్రజా వ్యతిరేక చర్యలపై పోరాటం సరైందే అయినా ఆ పేరిట బిజెపితో జట్టు కట్టడం ఏ విధంగానూ సరైంది కాదని ఆలోచనాపరులు అర్థంచేసుకోవలసి వుంటుంది. కాని టిడిపి, వైసిపి అనుకూల మీడియా కథనాలలో తమ తగాదాలు తప్ప మతతత్వం, సమాఖ్యతత్వం వంటి అంశాల ఊసే చూడం.

ఈ సమయంలో వామపక్షాలు రాష్ట్ర ప్రయోజనాలు, దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువల కోసం గట్టిగా నిలబడి కలిసి వచ్చేవారిని సమీకరించడం ఒకింత ఉపశమనం కలిగించే అంశం. సిపిఎం సిపిఐ లతో పాటు కాంగ్రెస్, ఆప్, జైభారత్, ప్రత్యేక హోదా పరిరక్షణ సమితి వంటివి ఈ కార్యక్రమాలలో కలసి వచ్చాయి. ఆ విధంగా ఒక సమాంతర ప్రజాస్వామిక స్వరం వినిపించే అవకాశం కాపాడబడింది. వై.ఎస్ షర్మిల వచ్చాక ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితరులతో సహా పర్యటనకు రావడం, తిరుపతి, అనంతపురం వంటి చోట్ల సభలు జరపడం కొంత కదలికకు దోహదపడింది. కాంగ్రెస్ విధానం ఇంకా సమగ్రంగా తెలియవలసి వుంటుంది.

రేవంత్ వ్యాఖ్యల దుమారం

తెలంగాణ ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా త్వరలోనే ఎ.పి లో పర్యటించి ప్రచారం చేస్తారని అంటున్నారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి కోసం కలసి పని చేయాలని ఆయన ఈ మధ్యనే ఆకాంక్షించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోయిందని ఆయన ఆవేదన వెలిబుచ్చుతూ చంద్రబాబును వదిలేసి వెంకయ్య నాయుడు పేరును ప్రస్తావించడం ఆసక్తి కలిగించింది. ఇప్పుడు స్వయంగా ఆయనే ఎ.పి పర్యటనకు రానుండడంతో ఏం చెబుతారో చూడవలసి వుంటుంది. ఎందుకంటే ఇటీవల తెలంగాణలో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా రేవంత్ రెడ్డి మాటలు దుమారం రేపాయి. మోడీని బడా భాయ్ (పెద్దన్న) అంటూ అభివర్ణించిన రేవంత్...కెసిఆర్ హయాంలో కేంద్రంతో సంబంధాలు దెబ్బ తింటే తాను దారిలో పెడుతున్నానన్న సంకేతం ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర సత్సంబంధాలు వుండాలనడం బాగానే వున్నా అందుకు ప్రధాన ఆటంకం కేంద్రం ఏకపక్ష పోకడలేనన్న ప్రాథమిక వాస్తవం విస్మరించారు. గుజరాత్‌లా తెలంగాణ అభివృద్ధి కావడానికి మోడీ సహకారం అభ్యర్థించారు. ఎన్నికలకు నెల రోజుల ముందు జరుగుతున్న సభలో మోడీని ఇలా అభ్యర్థించడమంటే రాబోయేది ఆయన ప్రభుత్వమేనని సంకేతాలిచ్చినట్టయిందని మీడియాలో వ్యాఖ్యానాలు వచ్చాయి. గుజరాత్‌లా అభివృద్ధి అని ఆ రాష్ట్రాన్ని నమూనాగా చూపడం కూడా దేశంలో వున్న విమర్శల నేపథ్యంలో చెల్లుబాటయ్యేది కాదు. అంతేగాక ఇన్ని ప్రశంసల తర్వాత కూడా మోడీ తన పర్యటనలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌లను తీవ్రంగా విమర్శించి వెళ్లారు. తెలంగాణ కాంగ్రెస్‌కు తాజా ఎటిఎం అన్నారు. విమర్శలు వచ్చాక రేవంత్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ తాను సమాఖ్య స్ఫూర్తితో ప్రధానిని గౌరవించినట్టు సమర్థించుకున్నారు. గుజరాత్‌కు ఇచ్చినట్టే తమకూ ఇవ్వాలని తమ ఉద్దేశమని కొత్త అర్థం చెప్పారు. ఎవరో పక్కదోవ పట్టించడం వల్లనే మోడీ ఎటిఎం అన్నారని సర్దుబాటు చేశారు. నిజంగా మోడీని పక్కదోవ పట్టించేదెవరు? ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి చేయడం, అవినీతి పేరుతో ఇ.డి, సిబిఐ లను పురికొల్పడం మోడీ సర్కారుకు రివాజుగా మారిందని తెలిసీ ముఖ్యమంత్రి ఇలా వెనకేసుకు రావడం ఆశ్చర్యం కలిగించింది. కాంగ్రెస్ పెద్దలలోనూ తన మాటలపై అసంతృప్తి వ్యక్తం కాగా బిజెపికి అనుకూలమైన కొన్ని మీడియాల్లో మద్దతు లభించింది. ఇదే సమయంలో బిఆర్ఎస్ నేతలు కెసిఆర్, కెటిఆర్ ఈ ప్రభుత్వం నాలుగు నెలల్లో కూలిపోతుందని బెదిరించడం ఆయన కోపానికి కారణమైంది. వీటన్నిటికి సమాధానంగా రెచ్చిపోయిన రేవంత్ రెడ్డి స్వంత జిల్లా పాలమూరు సభలో ఉగ్రరూపం దాల్చారు. తన ప్రభుత్వాన్ని కూల్చాలనుకుంటే మెడపై కాలు పెట్టి తొక్కుతానని, పేగులు మెడలో వేసుకుంటామనీ తమ వాళ్లు మానవ బాంబులవుతారనీ తీవ్ర హెచ్చరికలు చేశారు. రాజకీయ సవరణ కోసం ఆయన చేసిన ఈ తీవ్ర వ్యాఖ్యలు మరోసారి వివాదాస్పదమైనాయి.

టి బిజెపి ఎత్తుగడలు

మొదటి నుంచి బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో ఒక షిండే వున్నాడనీ ఎప్పుడైనా ఆ ప్రభుత్వం కూలిపోతుందని అంటూనే వున్నారు. మోడీపై రేవంత్ మెతక వైఖరి దాని ఫలితమేనని ఆరోపించారు. తమాషా ఏమంటే బిజెపి ఎం.పి లక్ష్మణ్ కూడా షిండే ఎవరో త్వరలోనే తెలుస్తుందని చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారు. బిజెపితో కలవడానికి బిఆర్ఎస్ ప్రయత్నం చేసిందని కథలు నడుస్తూనే వున్నాయి. ఈ మధ్యలోనే బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కెసిఆర్‌ను కలిసి పొత్తు ప్రయత్నాలు ప్రారంభించారు. మాయావతి ఆశీస్సులతోనే ఇది జరిగిందని సమాచారం, మతతత్వంపై పోరాటం కోసం కాంగ్రెస్‌ను ఎదిరిస్తామని వారు చెప్పడం ఈ పొత్తు ఉద్దేశాలపై ప్రశ్నలు రేపింది. కాంగ్రెస్, బిజెపి మధ్య సమ దూరం అనడం బిజెపిపై పోరాటం పదును తగ్గించేందుకే దారితీస్తుందన్న అభిప్రాయాలు బలంగా వున్నాయి. బిఆర్ఎస్ పేరుతో హడావుడి చేసిన కెసిఆర్ ఆ ప్రయత్నాలు దాదాపు విరమించుకున్న దశలో తెలంగాణలో ఈ ప్రయత్నం ఎటువైపనేది ప్రశ్న. బిజెపి అభ్యర్థులను ప్రకటించి తామే గెలుస్తామని ప్రకటిస్తుంటే కాంగ్రెస్ కూడా నాలుగు పేర్లు విడుదల చేసింది. ఈ విధంగా తెలుగు రాష్ట్రాలలో భిన్న శిబిరాలుగా పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. బిజెపి మాత్రం దేశమంతటిలాగే ఇక్కడా తన ఏకపక్ష వ్యూహాలతో చాప కింద నీరులా రాజకీయం నడుపుతుందనేది గమనించాల్సిన వాస్తవం.

ఎన్నికల బాండ్లు : ఎస్‌బిఐ హాస్యాస్పద వైఖరి

వ్యాఖ్య

ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమైనదని, ఏకపక్షంగా వుందని పేర్కొంటూ భారత అత్యున్నత న్యాయస్థానం ఆ పథకాన్ని రద్దు చేసింది. రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసేందుకే బిజెపి ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని రూపొందించిన వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ తీర్పు మోడీ ప్రభుత్వానికి రుచించదు.

ఈ తీర్పు అమలును దెబ్బ తీసేందుకు ఎస్‌బిఐ ద్వారా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 2019 ఏప్రిల్ నుండి కొనుగోలు చేసిన ఎన్నికల బాండ్ల వివరాలన్నింటినీ తప్పనిసరిగా బహిర్గతం చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. బాండ్లను కొనుగోలు చేసిన వివరాలు, కొనుగోలు చేసిన వ్యక్తి పేరు, బాండ్ల విలువ వంటి వివరాలను అందచేయాలని కోరింది. ఇందుకు గానూ, మార్చి 6వ తేదీకల్లా ఎన్నికల కమిషన్‌కు సంబంధిత వివరాలను అందచేయాలని ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించిన ఏకైక సంస్థ అయిన ఎస్‌బిఐని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఆ తర్వాత ఆ వివరాలన్నింటినీ మార్చి 13కల్లా ఎన్నికల కమిషన్‌కు వెల్లడించాలని కోరింది.

అయితే ఈ ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించిన వివరాలను వెల్లడించడానికి మరికొంత సమయం కావాలంటూ ఎస్‌బిఐ మార్చి 4వ తేదీన సుప్రీంను ఆశ్రయించింది. జూన్ 30 వరకు గడువు కావాలని కోరింది. అంటే చెప్పిన పని పూర్తి చేయాలంటే ఎస్‌బిఐకి సుప్రీంకోర్టు ఇచ్చిన 21 రోజుల గడువుకు బదులుగా మరో 116 రోజులు కావాలని పేర్కొంది. అంటే... లోక్‌సభ ఎన్నికలయ్యే వరకు ప్రజలు ఎన్నికల బాండ్ల వివరాలను తెలుసుకోకుండా చేయాలన్నదే దాని ఉద్దేశం.

ఎస్‌బిఐ చేసిన విజ్ఞప్తిపై సర్వత్రా విమర్శలు, ఖండనలు వెల్లువెత్తాయి. ఎస్‌బిఐ కార్యకలాపాలన్నింటినీ డిజిటలైజ్ చేసింది. ఎస్‌బిఐ ఇచ్చిన ఆర్‌టిఐ సమాధానం ప్రకారం చూస్తే, ఎన్నికల బాండ్ల లావాదేవీలను చేపట్టేందుకే రూ.1,50,15,33 ఖర్చు చేయగా అందులో ఐ.టి వ్యవస్థల అభివృద్ధి కోసమే రూ.60,43,005 ఖర్చు చేసింది. ఎన్నికల బాండ్ల పథకం కోసం ఐ.టి వ్యవస్థ అభివృద్ధికి రూ.60 లక్షలను ఖర్చు పెట్టినట్టైతే ఎన్నికల బాండ్లకు సంబంధించిన కొన్ని రికార్డులను డిజిటలైజ్ చేయలేదని, వాటిని రాతపూర్వకంగా సీల్డ్ కవర్లలో ముంబయి హెడ్‌క్వార్టర్స్‌లో భద్రపరిచామని ఎస్‌బిఐ ఎలా చెబుతోంది?

ఈ ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించిన వివరాలను వెల్లడించడానికి మరికొంత సమయం కావాలంటూ ఎస్‌బిఐ మార్చి 4వ తేదీన సుప్రీంను ఆశ్రయించింది. జూన్ 30 వరకు గడువు కావాలని కోరింది. చెప్పిన పని పూర్తి చేయాలంటే ఎస్‌బిఐకి సుప్రీంకోర్టు ఇచ్చిన 21 రోజుల గడువుకు బదులుగా మరో 116 రోజులు కావాలని పేర్కొంది. అంటే... లోక్‌సభ ఎన్నికలయ్యే వరకు ప్రజలు ఎన్నికల బాండ్ల వివరాలను తెలుసుకోకుండా చేయాలన్నదే దాని ఉద్దేశం.

ఎస్‌బిఐ డిజిటలైజ్ చేయబడిన బ్రాంచిలో ఏ వ్యక్తి లేదా సంస్థ బాండ్‌ను కొనుగోలు చేసినా వెంటనే అది డిజిటల్‌గానే నమోదవుతుంది. బేరర్ బాండ్‌ను మరే ఇతర ఎస్‌బిఐ బ్రాంచీల్లోనైనా డిపాజిట్ చేయవచ్చు. దానికి కూడా డిజిటల్ రికార్డు వుంటుంది. ఎస్‌బిఐ జారీ చేసే బాండ్‌కు రహస్య ఆల్ఫా న్యూమరిక్ కోడ్ ఎలా వుంటుందో చూపించేలా 2019 లోనే 'హఫ్ పోస్ట్-ఇండియా'లో నితిన్ సేథీ రాశారు. బాండ్‌ను ఎవరు కొనుగోలు చేశారు, ఏ పార్టీకి విరాళంగా ఇచ్చారో వివరాలు తెలుసుకునేందుకు ఈ కోడ్‌ను ఉపయోగించవచ్చు.

ఒకవేళ కొన్ని రికార్డులను రాతపూర్వకంగా భద్రపరిచారనుకున్నా 21 రోజుల వ్యవధిలో 22,217 ఎన్నికల బాండ్లను లెక్కించలేకపోయారని నమ్మడానికి ఎలాంటి కారణం కనిపించడం లేదు. దీనికోసం ఎస్‌బిఐ చేయాల్సిందల్లా అదనపు సిబ్బందిని నియమించుకోవడమే.

అందువల్ల, ఎస్‌బిఐ కేవలం కుంటి సాకులు, బూటకపు కారణాలు చెప్పిందన్న విషయం స్పష్టమవుతోంది. పైగా ఇదంతా కూడా సుప్రీం కోర్టు వివేకాన్ని అవమానపరచడమే కాగలదు. పైగా మార్చి 6కి కేవలం ఒకే ఒక్క రోజు ముందుగా ఎస్‌బిఐ కోర్టును ఆశ్రయించిందంటేనే కచ్చితంగా గడువు ముగిసిపోతుందనడంలో దాని దురుద్దేశ్యం స్పష్టమవుతోంది.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ఇప్పటివరకు జారీ చేసిన, ఉపయోగించుకున్న ఎన్నికల బాండ్ల వివరాలు ప్రచురితం కాకుండా అడ్డుకోవడానికి మోడీ ప్రభుత్వానికి, పాలక బిజెపికి అనేక కారణాలు వున్నాయి. పైగా పరస్పరం ఇచ్చి పుచ్చుకునేందుకు వెసులుబాటు కల్పించేలా ఈ పథకాన్ని రూపొందించారంటూ కోర్టే స్వయంగా వ్యాఖ్యానించింది కూడా. బిజెపి అందుకున్న రూ.6565 కోట్ల విలువ చేసే బాండ్ల వివరాలు బయటకు వస్తే, ఏ పెట్టుబడిదారుడు లేదా కంపెనీ ఆ బాండ్లను విరాళంగా ఇచ్చిందో తెలిసిపోతుంది. విరాళానికి ఫలితంగా ఆ సంస్థ లేదా వ్యక్తికి లబ్ధి చేకూర్చేలా చేసిన పనులు లేదా విధానాలేంటో కూడా వెల్లడైపోతాయి.

బిజెపి అందుకున్న ఎన్నికల బాండ్ల వివరాలను ప్రచురించడం వల్ల బహిర్గతమయ్యే కోణం మరొకటి వుంటుంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో బిజెపికి దాదాపు రూ.335 కోట్లు కార్పొరేట్ విరాళంగా (ఎన్నికల బాండ్ల ద్వారా కాదు) ఇచ్చిన కంపెనీలు కనీసం 30 వున్నాయని న్యూస్ లాండ్రీ, ది న్యూస్ మినిట్‌లు ఇటీవల జరిపిన అధ్యయనం వెల్లడించింది. ఇదే కాలంలో ఈ 30 కంపెనీలు కేంద్ర దర్యాప్తు సంస్థల నుండి దర్యాప్తులను, చర్యలను ఎదుర్కొన్నాయి. వీటిల్లో, 23 కంపెనీలు 2014 నుండి ఇ.డి లేదా ఐ.టి విభాగాలు చర్యలు తీసుకున్న సంవత్సరం వరకు ఏనాడూ బిజెపికి ఒక్క పైసా కూడా విరాళమివ్వలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఒకసారి వచ్చి వెళ్ళిన నాలుగు మాసాల వ్యవధిలోనే నాలుగు కంపెనీలు రూ.9.05 కోట్లు విరాళంగా ఇచ్చాయి. బిజెపికి అప్పటికే విరాళమిచ్చిన ఆరు సంస్థలు తమ కంపెనీలపై దర్యాప్తుల నేపథ్యంలో మరింత పెద్ద మొత్తాలు అందచేశాయని ఆ వార్తా సంస్థల అధ్యయనంలో వెల్లడైంది.

బిజెపి కోసం నిధులను బలవంతంగా వసూలు చేయడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఏ రీతిన ఉపయోగించు కుంటున్నారో చెప్పడానికి ఇదొక స్పష్టమైన రుజువు. ఒకసారి ఎన్నికల బాండ్ల వివరాలు బయటకు వస్తే, ముడుపులు తీసుకుని అవినీతికి పాల్పడినందుకు ప్రతిగా ఏమిచ్చారో నిర్ధారణ అవుతుంది. కేంద్ర దర్యాప్తు సంస్థల బలవంతపు చర్యలు, బ్లాక్‌మెయిలింగ్ ఎత్తుగడల ద్వారా నిధులు ఎలా వసూలు చేస్తున్నారో తెలిసిపోతుంది.

మార్చి 6 వరకు సుప్రీం కోర్టు, ఎస్‌బిఐ పిటిషన్‌ను విచారణ నిమిత్తం స్వీకరించలేదు. గడువును ఎగవేసే ఇటువంటి ఎత్తుగడలు, ఉపాయాలను కోర్టు అనుమతించరాదు. ఎస్‌బిఐ అభ్యర్థనపై ఎప్పుడు విచారణ చేపట్టినా స్వల్ప వ్యవధి ఇచ్చి, వెంటనే దాన్ని పాటించడానికి తక్షణమే గడువు విధించాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

అభిప్రాయం

ఆహార కాలుష్యం!

మనం ఎక్కువగా పర్యావరణ కాలుష్యం గురించి మాట్లాడుతూ వుంటాం. కానీ ఇటీవల ఆహార కాలుష్యం కూడా పర్యావరణ కాలుష్యంలో భాగమైంది. ఆహార కాలుష్యం తేలికపాటి నుండి తీవ్రమైన అనారోగ్యాలకు కారణమవుతుంది. రోజురోజుకు పంటలు, కూరగాయల పెంపకంలో రసాయనిక ఎరువుల వినియోగం ఎక్కువైంది. అదే విధంగా ప్రజలకు కూడా బయట లభించే ఆహార పదార్థాలను తీసుకోవడం అనివార్యమైంది. దీనివల్ల త్వరగా అనారోగ్యానికి గురౌతున్నారు. ఇటీవల తమిళనాడులో పీచు మిఠాయి తయారీలో ప్రమాదకరమైన కెమికల్ ఉపయోగిస్తున్నారని తేలడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం పీచు మిఠాయి విక్రయాలపై నిషేధం విధించింది. ఇటీవల హైదరాబాద్‌లో కూడా క్యాడ్‌బరీ రోస్ట్ ఆల్మండ్, ఫ్రూట్ అండ్ నట్స్ చాక్లెట్లు తినడం ఆరోగ్యానికి సురక్షితం కాదని నిర్ధారించారు. దాంతో ఆ చాక్లెట్లు తినకూడదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. వేసవిలో శీతల పానీయాలకు, మామిడి పండ్లకు డిమాండ్ వుంటుంది. దాంతో వివిధ రకాల పండ్లను త్వరగా పక్వానికి రావడానికి పలు రకాల రసాయనాలను వాడుతున్నారు. శీతల పానీయాలు లేదా సోడాలలో చక్కెర వంటి ఫాస్పోరిక్ ఆమ్లం, సేంద్రీయ ఆమ్లాలుంటాయి. ఇవి దంతాలపై రక్షణ కవచంగా ఉండే ఎనామెల్‌ను దెబ్బతీస్తాయి. ఫలితంగా దంతాలు పెళుసుగా మారతాయి. లేదా పుచ్చిపోతాయి. మనం చేయగలిగినదల్లా కలుషితమైన ఆహారానికి దూరంగా వుండాలి. ప్రభుత్వాలు కూడా మార్కెట్లో అమ్మే వివిధ రకాల ఆహార పదార్థాలపై సరైన పర్యవేక్షణ చేయాలి. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలి. పంటల సాగులోనూ రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించే విధంగా చూడాలి.

- యం.రాం ప్రదీప్,
జన విజ్ఞాన వేదిక ప్రతినిధి.

ఎన్నికల బాండ్ల వివరాలు..
బయట పెట్టాల్సిందే!

అంతవరకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించొద్దు ● ఎన్నికల సంఘానికి 80మంది రిటైర్డ్ ఐఎఎస్‌ల లేఖ

న్యూఢిల్లీ : తక్షణమే ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే అందజేయాలని ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బిఐని ఆదేశించాలని 80మంది రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎన్నికల సంఘాన్ని కోరారు. వారు శనివారం నాడిక్కడ ఈ మేరకు ఒక బహిరంగ లేఖ రాశారు. ఎస్‌బిఐ ఈ సమాచారాన్నంతా అందించే సేంతవరకు 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించరాదని వారు ఆ లేఖలో కోరారు. సుప్రీం ఇచ్చిన గడువును ఎస్‌బిఐ ఉల్లంఘించిన నేపథ్యంలో ఈ లేఖ వెలువడింది. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన, మార్చి6వ తేదీ కల్లా ఆ వివరాలను ఎన్నికల సంఘానికి అందజేయాలని సుప్రీం ఆదేశించగా, ఈ గడువు ముగియడానికి ఒక రోజు ముందు అంటే ఎన్నికల బాండ్లను రద్దు చేసిన 17రోజుల తర్వాత ఎస్‌బిఐ తమకు జూన్ 30వరకు గడువు కావాలంటూ సుప్రీం కోర్టుకు దరఖాస్తు చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని వారు వ్యాఖ్యానించారు. ఈ లేఖపై సంతకాలు చేసిన వారిలో ఐఎఎస్ (రిటైర్డ్) అనితా అగ్నిహోత్రి, సామాజిక న్యాయం, సాధికారతా శాఖ మాజీ కార్యదర్శి జి.బాలచంద్రన్, పశ్చిమ బెంగాల్ మాజీ అదనపు చీఫ్ సెక్రటరీ గోపాలన్ బాలగోపాల్, బొగ్గు శాఖ మాజీ కార్యదర్శి చాంద్రా బెనర్జీ తదితరులు ఆ లేఖపై సంతకాలు చేశారు. 48కోట్ల ఖాతాలు కలిగిన, ఉన్నత స్థాయిలో డిజిటలైజేషన్ జరిగిన, దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ అయిన ఎస్‌బిఐ, రికార్డులు రాతపూర్వకంగా భద్రపరిచామని పేలవమైన సాకు చూపి గడువు పొడిగించమని కోరడం హాస్యాస్పదంగా ఉందని ఆ లేఖలో వారు వ్యాఖ్యానించారు. అసలు ఈ మొత్తం ప్రక్రియకు పది నిముషాల కన్నా ఎక్కువ పట్టదని థామస్ ఫ్రాంకో , మాజీ ఆర్థిక కార్యదర్శి సుభాష్ గార్గ్ వంటి బ్యాంకింగ్ రంగ నిపుణులే చెప్పారని అన్నారు. ఈ లేఖ రాసిన మాజీ అత్యున్నత సివిల్ సర్వెంట్లు కానిస్టిట్యూషనల్ కండక్ట్ గ్రూప్ (సిసిజి)లో భాగంగా ఉన్నారు. తాము ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగాలేమని, నిష్పక్షికత, తటస్థ పట్ల నమ్మకం, భారత రాజ్యాంగం పట్ల నిబద్ధత కలిగినవారమని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లోగా తాము సమాచారం అందించలేమని ఎస్‌బిఐ చెప్పడం చూస్తుంటే అధికారంలో వున్న ప్రభుత్వంపై ఎలాంటి విమర్శలు రాకుండా కాపాడేందుకు ఎస్‌బిఐ ఒక కవచంలా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బాండ్లు ఇచ్చినవారికి, తీసుకున్నవారికి మధ్య క్విడ్ ప్రో (నీకిది నాకిది) భాగోతం నడిచిందని, కొన్ని సార్లు తమకు అనుకూలంగా లేని కార్పొరేట్లపై ఒత్తిడి తెచ్చేందుకు కొన్ని సంస్థలతో దాడులు, బెదిరింపులు దిగారని, పేర్కొంది. విరాళాలు ఇచ్చిన వారికి ప్రభుత్వం చేసి పెట్టిన పనుల వివరాలు కూడా బయటకు రావాలని వారు కోరారు. రాజ్యాంగంలోని 324వ అధికరణ కింద తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించడం ద్వారా తన పేరు ప్రతిష్టలను సమగ్రతను ఎన్నికల కమిషన్ తిరిగి నిలబెట్టుకోవాలని అందుకు ఇదొక అవకాశమని ఎన్నికల కమిషన్‌కు వారు ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

వడదెబ్బకు వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

వడదెబ్బకు వృద్ధుడు మృతి చెందాడు. అలిపిరి సమీపంలోని దివ్యారామంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పిచ్చాటూరుకు చెందిన పి.దేసిరెడ్డి (80) అలిపిరి ప్రాంతంలో భిక్షాటన చేస్తూ దివ్యారామం ప్రాంతంలో బస చేసేవాడు. శనివారం బహిర్భూమికి వెళ్లిన ఆ వృద్ధుడు చేతిలోని కర్రతోపాటు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వాకర్స్ సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే ఆ వృద్ధుడు మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు. వడదెబ్బ కారణంగానే వృద్ధుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని కొడుకు సతీష్ ఫిర్యాదు మేరకు అలిపిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కళ్లు ఆర్పితేనే హాజరు

● కొత్త యాప్ సిద్ధంచేసిన సిఎఫ్ఎస్ఎస్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రభుత్వ ఉద్యోగుల హాజరుపై రాష్ట్ర ఆర్థిక శాఖ మరో యాప్‌కు తెరతీస్తోంది. గత ఏడాదికిపైగా ముఖచిత్ర ఆధారిత గుర్తింపుతోనే హాజరు నమోదు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం 2022లోనే ఒక యాప్‌ను సిద్ధం చేసింది. ఇకపై శాఖాధిపతుల కార్యాలయాల్లో, సచివాలయంలో, ఇతర జిల్లా కేంద్రాల్లో కూడా యాప్ ద్వారానే హాజరు నమోదుకు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై అప్పట్లోనే ఉద్యోగుల నుంచి వ్యతిరేకత కూడా వ్యక్తమైంది. ఇప్పుడు ఈ హాజరుపైనే మరో కొత్త యాప్‌కు ఆర్థికశాఖ పరిధిలోని సిఎఫ్ఎస్ఎస్ (సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సిస్టమ్) రంగం సిద్ధంచేసింది. దీనిని మరింత ఆధునిక పరిజ్ఞానంతో సిద్ధంచేసినట్లు అధికారులు చెబుతున్నారు. విధులకు వచ్చిన వెంటనే హాజరు నమోదుకు (చెక్ ఇన్), తిరిగి



వెళ్లిపోయే సమయంలో (చెక్ ఔట్)ల నమోదు ఈ యాప్ ద్వారానే చేయాలని నిర్ణయించింది. యాప్‌లోకి వెళ్లిన తరువాత ఆన్‌డ్యూటీ బటన్ నొక్కితే, విధుల్లో ఉన్నట్లు చూపిస్తుందని, ఆ తరువాత యాప్ కెమేరా ముందు ముఖాన్ని ఉంచి కళ్లను ఆర్పితే చెక్ఇన్ హాజరు రికార్డవుతుందని అధికారులు పేర్కొన్నారు. అనంతరం డ్యూటీలో ఉన్నట్లు రికార్డవుతుందని వివరించారు. సాయంత్రం విధుల నుంచి వెళ్లిపోయే సమయంలో కూడా చెక్ ఔట్ బటన్ ద్వారా కళ్లు ఆర్పే ప్రక్రియ సాగించాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఒక యాప్ ద్వారా హాజరు నమోదు సాగిస్తుండగా, మళ్లీ కొత్తగా ఇంకో యాప్ అవసరం ఏమొచ్చిందంటూ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఫోన్‌లలో సిగ్నల్స్ సక్రమంగా లేక హాజరుకు ఇబ్బందులు కలుగుతున్నాయన్న విషయాన్ని కూడా వారు గుర్తు చేస్తున్నారు.

పంజాబ్ & సింధ్ బ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

(బ్రాంచి: విజయవాడ #29-13-7/1, గ్రౌండ్ ఫ్లోర్, యల్ఎ రెసిడెన్సీ, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002 ☎ 0866-2432861/2434193

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

తనఖావుంచిన ఆస్తిని తనిఖీచేసుకొనుటకు చివరి తేదీ మరియు సమయం: 26-03-2024, సా।। 5.00 గం।।ల వరకు

బయానా మరియు డాక్యుమెంట్ సమర్పించుటకు చివరి తేదీ మరియు సమయం : 27-03-2024, సా।। 4.00 గం।।ల వరకు

ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం : 28-03-2024, మ।। 3.00 గం।।ల నుండి సా।। 5.00 గం।।ల వరకు

పంజాబ్ & సింధ్ బ్యాంక్ అధీకృత అధికారియగు దిగువ సంతకందారు మా బ్రాంచినందు దిగువ పేర్కొన్న లోన్ ఖాతాలకు సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ ఆస్తులను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంక్‌కు తనఖావుంచిన స్థిరాస్తులను అమ్మకం. బ్యాంక్ బకాయిలు రాబట్టుకునేందుకు దిగువ పేర్కొన్న ఆస్తులను **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే పద్ధతిన''** మరియు దిగువ నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం దిగువ సంతకందారునిచే ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ప్రొవైడ్ చేయబడిన వెబ్‌సైట్: **https://www.bankeauctions.com** నందు ఆస్తుల అమ్మకం నిర్వహించబడునని యావన్మందికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వ. నెం.	ఋణగ్రహీత / హామీదారు పేరు	బకాయిసొమ్ము	ఆస్తి యొక్క వివరములు (అందుబాటులోవున్న వివరాల ప్రకారం)	రిజర్వుధర	డిపాజిట్ బయానా	బిడ్ పెంపుదల అమౌంట్ (రూ.)
1	**శ్రీ ఉప్పతల కృష్ణారావు,** ఫ్లాట్ నెం.T2, 4వ అంతస్తు, కీర్తన అపార్ట్‌మెంట్స్, టీచర్స్ కాలనీ రోడ్డు, పటమట, విజయవాడ-520008 మరియు **శ్రీమతి ఉప్పతల రాజేశ్వరి,** ఫ్లాట్ నెం.T2, 4వ అంతస్తు, కీర్తన అపార్ట్‌మెంట్స్, టీచర్స్ కాలనీ రోడ్డు, పటమట, విజయవాడ-520008	రూ.40,01,969.42 (అక్షరాల నలభై లక్షల ఒక వెయ్యి తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయలు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) మరియు 31-01-2023 వరకు వడ్డీతో కలుపుకొని ప్లస్ 01-02-2023 తేదీ నుండి వడ్డీ	(పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలోని 16-04-2019 తేదీగల రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 3543/2019 ద్వారా శ్రీ ఉప్పతల కృష్ణారావుకి సొంతమైన ఆస్తి) విజయవాడ పటమట న్యాయపరిధిలో 17-06-2019 తేదీగల మెమొరాండమ్ ఆఫ్ డిపాజిట్ టైటిల్ డీడ్స్ డాక్యుమెంట్ నెం. 5445/2019 ప్రకారము విజయవాడ, పిన్-520008, పటమట, టీచర్స్ కాలనీ రోడ్డు, డోర్ నెం. 59A-18/1-2 నందు కీర్తన అపార్ట్‌మెంట్స్ మూడవ అంతస్తులో 1050.00 చ।।అ।। ప్లింత్‌ఏరియాలోని ఫ్లాట్ నెం. టిఎఫ్-2 మరియు 100 చ।।అ।। కార్ పార్కింగ్ ఏరియాతో సహా రెసిడెన్షియల్ స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము, ఉమ్మడి వరండా (ఫ్లాట్ నెం. టిఎఫ్-1కి దగ్గరలో); **ఉత్తరం:** ఓపెన్ టెర్రాస్.	రూ. 48,52,800/-	రూ. 4,85,280/-	రూ. 25000/-

నియమ నిబంధనలు:

1) ఇ-వేలం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే పద్ధతిన"** జరుగుతుంది
2) అధీకృత అధికారి పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు ఆస్తులపైన తాకట్టు రుణభారాలు లేవు అయితే కాగోరు బిడ్డర్లు, తమ బిడ్ దాఖలు చేసే ముందు వేలమునకు ఉంచబడిన ఆస్తుల యొక్క తాకట్టు రుణభారాలు టైటిల్ మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిములు/హక్కులు, బకాయిలకు సంబంధించి, తమ సొంత స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను లేదా ఎటువంటి ప్రాతినిధ్యాన్ని కల్పించదు మరియు కల్పించినట్లు భావించరాదు. ఆస్తి బ్యాంకుకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు భవిష్యత్ తాకట్టు రుణభారాలతో విక్రయించబడుతోంది. ఏ మూడవ పార్టీ క్లెయిములు / హక్కులు / బకాయిలకు ఏ రూపంలోను అధీకృత అధికారి / సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు.
3) బిడ్ దాఖలు చేసేముందు ఆస్తికి సంబంధించి తనిఖీ చేసుకొని, తమంత తాము సంతృప్తి చెందుట ఆసక్తిగల బిడ్డర్ల బాధ్యత అవుతుంది.
4) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ రూపకల్పనలో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్ డాక్యుమెంట్ల దాఖలులో, ఆన్‌లైన్ పరస్పర బిడ్డింగ్ లో శిక్షణ, సహాయం కావలసిన ఆసక్తిగల బిడ్డర్లు సంప్రదించండి: పి.ధరిణి, సంప్రదించవలసిన నెం. 9948182222, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com మరియు **ఆస్తికి సంబంధించిన విచారణకు :** ఏదైనా పనిదినములలో ఆఫీస్ పనిగంటలలో **పంజాబ్ & సింధ్ బ్యాంక్, బ్రాంచి: ప్రకాశం రోడ్డు, #29-13-7/1, గ్రౌండ్ ఫ్లోర్, యల్ఎ రెసిడెన్సీ, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002, ఫోన్ నెం. 0866-2432861 / 2434193, సెల్ నెం. 9393486378, 9034722903, 9814076039, 9966588413** సంప్రదించగలరు.
5) కొనుగోలుదారులు చెల్లుబాటు అయ్యే యూజర్ ఐడి / పాస్‌వర్డ్ కలిగి ఉండవలెను మరియు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనడానికి NEFT/RTGS ద్వారా మాత్రమే బయానాను చెల్లించవలెను.
6) ఆసక్తిగల బిడ్డర్లు రిజర్వుధరలో 10%కు తగ్గకుండా బయానాను **27-03-2024 తేదీన సా।। 04.00 గం।।లలోపు** ఆన్‌లైన్ మోడ్ పద్ధతిలో జమచేస్తేనే అర్హులవుతారు. బిడ్డర్ల మధ్య పరస్పర బిడ్డింగ్ ద్వారా ప్రతి ఆస్తికి ఎదురుగా తెలిపిన షెడ్యూల్ తేది మరియు సమయాన పైన తెలిపిన ఆస్తుల ఇ-వేలం/బిడ్డింగ్ ఖచ్చితంగా నిర్వహించబడుతుంది. ప్రతి ఆస్తికి ఎదురుగా తెలిపిన **"బిడ్ పెంపుదల అమౌంట్"** కాలమ్ క్రింద పేర్కొనబడిన మొత్తం గుణకాలలో బిడ్డర్లు తమ ఆఫర్‌ను పెంచుకోవచ్చును. ఇ-వేలం ముగింపు సమయానికి చివరి 5 నిమిషాలలో ఒకవేళ బిడ్ వేస్తే ముగింపు సమయం దానంతటఅదే 5 నిమిషాల వరకు పొడిగించబడుతుంది. ఇ-వేలం ప్రక్రియ ముగించిన తర్వాత అత్యధిక బిడ్ మొత్తం (రిజర్వు ధర కంటే తక్కువ కాకుండా) దాఖలు చేసినటువంటి బిడ్డరు కృతార్థుడైన బిడ్డరుగా ప్రకటించబడతారు మరియు దానికి సంబంధించి న సమాచారం ఎలక్ట్రానిక్ విధానం ద్వారా జారీచేయబడుతుంది. ఇది అధీకృత అధికారి/సెక్యూర్ క్రెడిటార్ ఆమోదానికి లోబడి ఉంటుంది.
7) గెలుపొందిన బిడ్డరు యొక్క బయానా (EMD) పాక్షిక అమ్మకపు ప్రతిఫలంగా ఉంచుకోబడుతుంది. గెలుపొందని బిడ్డరు యొక్క బయానా వాపసు ఇవ్వబడుతుంది. బయానా పైన ఎటువంటి వడ్డీ రాదు. గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధరలో 25% మొత్తాన్ని అధీకృత అధికారిచే బిడ్ ధర అంగీకరించబడిన వెంటనే అనగా అదే రోజున లేదా 48 గంటలు దాటకుండా మరియు మిగిలిన అమ్మకం ధరను 75%ను అమ్మకం 15వ రోజున లేదా ఆలోగా లేదా అధీకృత అధికారి ఏకైక విచక్షణ మేరకు మరియు వ్రాతపూర్వకంగా అంగీకరించబడిన పొడిగించబడే గడువులోగా చెల్లించాలి. గెలుపొందిన బిడ్డరు మొత్తం డిపాజిట్ చేయటంలో విఫలమైతే ఇప్పటికే డిపాజిట్ చేసిన పూర్తి మొత్తం స్వాధీనం చేసుకోబడును మరియు ఆస్తిని తిరిగి వేలంనకు ఉంచటం జరుగుతుంది మరియు డిఫాల్ట్ అయిన బిడ్డరు ఆస్తి మొత్తానికి సంబంధించి ఎటువంటి క్లెయిమ్/హక్కు కలిగి ఉండరు.
8) కాగోరు అర్హతగల బిడ్డర్లు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను **M/s C1 India Pvt. Ltd.** నుండి ఇ-వేలం తేదికి ముందు వినియోగించుకోవచ్చును. ఏదైనా ఇంటర్నెట్ నెట్వర్క్ సమస్య మొ।।వాటికి అధీకృత అధికారి/బ్యాంక్ లేదా **M/s C1 India Pvt. Ltd.** వారు ఎటువంటి బాధ్యత వహించరు. కాగోరు బిడ్డర్లు ఇ-ఆక్షన్ ఈవెంట్ లో విజయవంతంగా పాల్గొనేందుకు సాంకేతికంగా అన్ని హంగులు తాము కలిగి ఉన్నట్టు నిశ్చయించుకోవలసిందిగా కోరడమైనది.
9) ఎవరికైనా ముందు మరియు భవిష్యత్తులో వర్తించే స్టాంపు డ్యూటీలు/అదనపు స్టాంప్ డ్యూటీ/బదిలీ చార్జీలు, రుసుములు మొదలగు వాటిని మరియు ఎవరికైనా బకాయి ఉన్న అన్ని చట్టబద్ధమైన / చట్ట బద్ధం కాని బకాయిలు / పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, రుసుములు మొదలగు వాటిని కూడా కొనుగోలుదారులు భరించవలెను.
10) అత్యధిక ఆఫరును అంగీకరించుటకు అధీకృత అధికారి కట్టుబడి ఉండరు మరియు ఎట్టి కారణాలు తెలియజేయకుండా ఏ దశలోనైనా ఏదైనా లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా ఇ-వేలం నిలుపుదల చేసేందుకు / వాయిదా వేసేందుకు, రద్దు చేసేందుకు అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు కలదు.
11) బిడ్డర్లు తమ బిడ్లను సమర్పించడానికి మరియు పాల్గొనడానికి ముందు **M/s C1 India Pvt. Ltd.** వెబ్‌సైట్‌లో **(https://www.bankeauctions.com)** అందుబాటులో ఉన్న ఇ-వేలం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతులను పరిశీలించాలని సూచించడమైనది.

చట్టబద్ధ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన ప్రకటన

ఇ-వేలం విక్రయాన్ని నిర్వహించడం గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6), రూల్ 9(1) క్రింద పై రుణం యొక్క రుణగ్రహీతలకు / గ్యారంటార్లకు కూడా ఇది నోటీసుగా కూడా పరిగణించబడును.

SARFAESI రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద చట్టబద్ధమైన ప్రకటన

ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **27.03.2024**న లేదా అంతకన్నా ముందు పైన పేర్కొన్న విధముగా మొత్తాన్ని చెల్లించవలసినదిగా రుణగ్రహీత / గ్యారంటార్లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. లేనియెడల బ్యాంకు వారు **SARFAESI** యాక్ట్, 2002 లో పేర్కొన్న నిబంధనల ప్రకారం ఆస్తిని విక్రయించెదరు. **Ac.No.03185040050001, IFSC Code:PSIB0000318**

తేది: 07-03-2024, ప్రదేశము: విజయవాడ — సం/- అధీకృత అధికారి, పంజాబ్ & సింధ్ బ్యాంక్

30 నుంచి డిఎస్‌సి

● ఏప్రిల్ 30 వరకు నిర్వహణ
● కొత్త షెడ్యూల్ ప్రకటించిన విద్యాశాఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి-2024 కొత్త షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. 6,100 పోస్టులకు ఫిబ్రవరి 12వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్, డిఎస్‌సి పరీక్షలకు నాలుగు వారాల సమయం ఉండాలని హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో కొత్త షెడ్యూల్ రూపొందించామని పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమవ్వడానికి తగినంత విరామం ఇస్తూ నూతన షెడ్యూల్ రూపొందించామని పేర్కొన్నారు. మార్చి 30 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు రోజుకు రెండు పూటల ఎస్‌జిటి పరీక్ష ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 7 నుంచి టిజిటి, పిజిటి, ప్రిన్సిపల్ పోస్టులకు ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 13 నుంచి 30 వరకు స్కూల్ అసిస్టెంట్, టిజిటి, పిజిటి, ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ పరీక్షలను జరుగుతాయని తెలిపారు. మార్చి 20 నుంచి పరీక్ష కేంద్రాలను అభ్యర్థులు ఎంపిక చేసుకునేందుకు వెబ్ ఆప్షన్లు ఇస్తామని వెల్లడించారు. మార్చి 25 నుంచి అభ్యర్థులు హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఏప్రిల్ ఐఐటి, జెఇఇ వంటి ఎంట్రన్స్ పరీక్షలు ఉండటం వల్ల పరీక్ష కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బిఎడ్ అర్హత కలిగిన అభ్యర్థులు ఎస్‌జిటి పోస్టులకు అర్హులు కారని హైకోర్టు ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో గతంలో ప్రకటించిన జివో 11లో ఎస్‌జిటి అర్హతలు మారుస్తూ జివో 22ను ఈ నెల 6వ తేదీన విడుదల చేశామని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు apdsc.apcfss.in వెబ్‌సైట్‌లో పొందుపరిచామని తెలిపారు.

తమిళనాడులో సీట్ల సర్దుబాటు ఖరారు

● పుదుచ్చేరి సహా 10 స్థానాలు కాంగ్రెస్‌కు
● సిపిఎం, సిపిఐ, విసికెలకు రెండేసి స్థానాలు
● 'ఇండియా' వేదికకు కమల్ పార్టీ మద్దతు

చెన్నయ్ : బిజెపిని ఓడించేందుకు ఏర్పాటైన 'ఇండియా' ఫోరం పక్షాలు రాష్ట్రాల వారీగా సయోధ్య పెంపొందించుకుంటూ దూసుకుపోతున్నాయి. తాజాగా తమిళనాడులో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పుదుచ్చేరితో పాటు తమిళనాడులో 9 స్థానాలు కలిపి మొత్తం 10 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయనుంది. ఈ మేరకు తమిళనాడులోని అధికార డిఎంకెతో తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టిఎన్‌సిసి) మధ్య శనివారం సాయంత్రం ఒప్పందం కుదిరింది. ఒప్పంద పత్రాలపై డిఎంకె అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, టిఎన్‌సిసి అధ్యక్షులు సెల్వపెరుంథాగై సంతకాలు చేశారు. సీట్ల కేటాయింపు పట్ల తమకెంతో ఆనందంగా ఉందని సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ సెల్వపెరుంథాగై చెప్పారు. ఫోరంలోని అన్ని పక్షాల అభ్యర్థుల విజయం కోసం తమ పార్టీ అధినేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ప్రచారం చేస్తారని ఆయన తెలిపారు. కాగా 2019లోనూ కాంగ్రెస్‌కు 10 స్థానాలు కేటాయించగా.. నాటి టిఎన్‌సిసి అధ్యక్షులు ఇవికెఎస్ ఎలన్‌గోవన్ పోటీ చేసిన థెని నియోజకవర్గం మినహా అన్ని స్థానాల్లోనూ విజయం సాధించింది. ఇండియా ఫోరంలో కీలకమైన సిపిఎం, సిపిఐకి రెండేసి స్థానాలు చొప్పున కేటాయించారు. అలాగే ఎండిఎంకె పార్టీకి ఒక స్థానం, రెండు రిజర్వుస్థానాలైన విల్లుపురం, చిదంబరం నియోజకవర్గాలను విసికె పార్టీకి కేటాయించారు. రామనాథపురం స్థానాన్ని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్)కు, నమక్కల్ స్థానాన్ని కొంగునాడు మక్కళ్ దేశియ కట్చి (కెఎండికె)కు కేటాయించారు. ప్రఖ్యాత నటుడు, మక్కల్ నీధి మయం (ఎంఎన్ఎం) అధినేత కమల హాసన్ 'ఇండియా' ఫోరానికి మద్దతు ప్రకటించారు. ఈ దఫా లోక్‌సభ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని ముఖ్యమంత్రి స్టాలిన్‌తో భేటీ అనంతరం కమల్ ప్రకటించారు. 'నేను పోటీ చేయడం లేదు. డిఎంకె నేతృత్వంలోని ఫోరానికి సంపూర్ణ మద్దతు ఉంటుంది. ఇది పదవులకు సంబంధించిన అంశం కాదు.. దేశానికి సంబంధించిన అంశం' అని ఆయన అన్నారు. కాగా ఎంఎన్ఎంకు ఒక రాజ్యసభ సీటు కేటాయించేందుకు ఒప్పందం కుదిరినట్లు తెలిసింది.

తెలంగాణ ఆర్‌టిసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

● జూన్ ఒకటి నుంచి అమలు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ఆర్‌టిసి ఉద్యోగులకు యాజమాన్యం పిఆర్‌సిని ప్రకటించింది. వారికి 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వనున్నట్లు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జూన్ ఒకటో తేదీ నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలులోకి రానుంది. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 53,071 మంది ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. శనివారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో మంత్రి విలేకరులతో మాట్లాడారు. పిఆర్‌సి అమలుతో సంస్థపై నెలకు రూ.35 కోట్ల అదనపు భారం పడనుందని తెలిపారు. నష్టాల్లో ఉన్న సంస్థ ప్రస్తుతం గాడిలో పడుతోందని, బస్సుల్లో ఆక్యుపెన్సీ వంద శాతం దాటుతోందని చెప్పారు. కొత్త రూట్లలో బస్సులు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం అంశం పరిశీలనలో ఉందని, దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

यूको बैंक UCO BANK Honours Your Trust
सम्मान आपके विश्वास का

అబిడ్ సర్కిల్ శాఖ, 5-8-600 నుండి 604, 1వ అంతస్తు, ముబారక్ బజార్, అబిడ్ సర్కిల్, హైదరాబాద్-500001. టెలి నం.:040-23201404; 23205756 మరియు 23200294.

అనుబంధం-4 (రూల్-8(1))

స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే యూకో బ్యాంక్ యొక్క దిగువ సంతకందారుడైన అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్. 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తేది 16.12.2023న డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీతలు మెసెర్స్.ఇన్‌స్టన్ గ్లోబల్ ఇంపెక్స్, దీని పాట్నర్.శ్రీ. అమీర్ ఖాన్, తండ్రి. లేట్ శ్రీ.రంజాన్ ఖాన్ ద్వారా ప్రాతినిధ్యం, ఫ్లాట్ నం.101, వి.ఆర్.సన్‌షైన్ అపార్టుమెంట్, వీధి నం.3, పత్రిక నగర్, మాదాపూర్, హైదరాబాద్-500081, ఫ్యాక్టరీ/షాప్ ఇక్కడ కూడా : డో.నం.2-53, ఎస్‌వై.నం.406, కాపు వీధి, అయ్యప్పనగర్, కృష్ణానగర్, విజయవాడ అర్బన్-520007, కృష్ణాజిల్లా, ఎపి., ఇక్కడ కూడా : వ్యాపార ప్రధాన ప్రదేశం : 74-28/1-8/1, ఫ్లాట్ నం.622, సుబ్రమణ్యం వీధి, అయ్యప్పనగర్, కృష్ణానగర్, విజయవాడ అర్బన్-520007, కృష్ణాజిల్లా, ఎ.పి. శ్రీ.అమీర్ ఖాన్, తండ్రి. లేట్ శ్రీ రంజాన్ ఖాన్ (లేట్ శ్రీ.రంజాన్ ఖాన్ యొక్క చట్టపరమైన వారసులు), శ్రీమతి. రషీదా బేగం పఠాన్, తండ్రి. లేట్ శ్రీ రంజాన్ ఖాన్ (లేట్ శ్రీ.రంజాన్ ఖాన్ యొక్క చట్టపరమైన వారసులు) శ్రీమతి. షాబీర పఠాన్, భర్త. లేట్ శ్రీ రంజాన్ ఖాన్ (లేట్ శ్రీ రంజాన్ ఖాన్ చట్టపరమైన వారసులు), పేర్కొన్న నోటీసులో తెలిపిన మొత్తాన్ని చెల్లించేందుకు ఉన్న రూ.6,22,69,750.19/- (ఆరు కోట్ల ఇరవై రెండు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల యాభై రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే) 30.11.2023 నాటికి (30.11.2023 వరకు వడ్డీ తో సహా) సదరు నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు ఆకస్మిక ఖర్చులు, ఖర్చు, ఛార్జీలు మొదలైనవాటితో పాటు పైన పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటులో మీరు భవిష్యత్తు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుందని పేర్కొనడమైనది.

రుణగ్రహీత మరియు/లేదా హామీదారు మరియు/లేదా చట్టపరమైన వారసులు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు 07 మార్చి, 2024న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

రుణగ్రహీత మరియు/లేదా హామీదారు మరియు/లేదా చట్టపరమైన వారసులు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం రూ.6,22,69,750.19/- (ఆరు కోట్ల ఇరవై రెండు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల యాభై రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే) 30.11.2023 నాటికి (30.11.2023 వరకు వడ్డీ తో సహా) మరియు దానిపై వడ్డీతో యూకో బ్యాంక్ చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు మీకు ఉన్నంత సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీత మరియు/లేదా హామీదారు మరియు/లేదా చట్టపరమైన వారసులు శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాము.

స్థిరాస్తి వివరణ

1. తేది : 02.09.1997న సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.2184/1997 (తూర్పు భాగం)
ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, ఈడుపుగల్లు గ్రామం మరియు గ్రామ పంచాయతీ యొక్క రెవెన్యూ సర్వే నం.511/4 లో మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఓపన్ వ్యవసాయేతర ప్లాట్ కొలత ఎసి. 0.50 సెంట్లు. మరియు క్రింది విధమైన హద్దులు : ఉత్తరం : శ్రీ షేక్ దావూద్ కి చెందిన ఆస్తి, దక్షిణం : పోలిమేర డొంక, తూర్పు : గవర్నమెంటు పోరంబోకు, పడమర : శ్రీ. షేక్ సుభాని నుండి విక్రేత ద్వారా కొనుగోలు చేయబడిన ఆస్తి.

2. తేది 02.09.1997న సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.2185/1997 (పశ్చిమ భాగం)
ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, ఈడుపుగల్లు గ్రామం మరియు గ్రామ పంచాయతీ యొక్క రెవెన్యూ సర్వే నం.511/4 లో మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఓపెన్ వ్యవసాయేతర ప్లాట్ కొలత ఎసి. 0.50 సెంట్లు. మరియు క్రింది విధంగా హద్దులు : ఉత్తరం : షేక్ మస్తాన్ ఆస్తి, దక్షిణం : పొలిమేర డొంక, తూర్పు : శ్రీ.అబ్దుల్ ఖాదిర్ జీలాని నుండి విక్రేత ద్వారా కొనుగోలు చేయబడిన ఆస్తి, పడమర : పర్వతనేని కోటేశ్వరరావుకు చెందిన ఆస్తి.

ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి,
తేది: 07.03.2024 — యూకో బ్యాంక్

HDFC BANK We understand your world
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

బ్రాంచ్ ఆఫీసు: 50-96-5, ప్లాట్ నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువగల చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** దీని రిజిష్టర్డు ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (డబ్ల్యు), ముంబయి-400013, దీని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, బాపులపాడు, హనుమాన్ జంక్షన్ బ్రాంచ్, శుభ కృష్ణ ఎన్‌క్లేవ్, ఐఓసి పెట్రోల్ బంక్ ఎదురుగా, విజయవాడ రోడ్, బాపులపాడు, హనుమాన్ జంక్షన్ 521105, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు/ప్రచురణ స్వీకరణ తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తం **రూ.5,08,19,510.43** (రూపాయలు ఐదుకోట్ల ఎనిమిది లక్షల పందొమ్మిదివేల ఐదువందల పది & నలభై మూడు పైసలు మాత్రమే), తదుపరి వడ్డీ మరియు **29.12.2023** నుండి చార్జీలు, ఖర్చులు డిఫాల్ట్ చెందిన విషయంలో పెనాల్ వడ్డీతో తిరిగిచెల్లించమని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు: **1) శ్రీ వెంకటేశ్వర పౌల్ట్రీ ఫార్మ్,** డోర్ నెం.193, ముక్కొల్లుపాడు, (దరఖాస్తుదారు) నూజివీడు మండలం, కృష్ణా- 521201. **2) ప్రేమ్ కుమార్ కనకమేడల,** తండ్రి వెంకటేశ్వరరావు కనకమేడల (హామీదారు), డి.నెం 1-18,ముక్కొల్లుపాడు, నూజివీడు మండలం, కృష్ణా- 521201, **3) హనుమంతరావు సూరపనేని** తండ్రి వెంకట రామారావు సూరపనేని, (హామీదారు) ఇ.నెం.1-57, గంగానమ్మ గుడి బజార్, గరికపర్రు, తోట్లవల్లేరు మండలం, కృష్ణ-521201, **4) సీతాదేవి సూరపనేని** భర్త హనుమంత రావు సూరపనేని, (హామీదారు), ఇ.నెం.1-57,గంగానమ్మ గుడి బజార్, గరికపర్రు, తోట్లవల్లేరు మండలం, కృష్ణ-521201. **5) నిర్మల కుమారి సూరపనేని** తండ్రిరాజేంద్ర, (హామీదారు) ఇ.నెం.3-34, ఓసికాలనీ, పెనమకూరు, తోట్లవల్లూరు మండలం, కృష్ణ-521201 వారిని కోరుతూ తేది.12.07.2023నాటి డిమాండ్ నోటీసు& తేది.29.12.2023 నాటి ప్రచురణను జారీచేయబడినది.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరురూల్‌లోని రూల్9తో చదువగల సదరు ఆర్డినెన్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని **05-03-2024**న స్వాధీనం చేసుకొన్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానికాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరపదలచినవారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వారికి **09.07.2023** నాటికి **రూ.5,08,19,510.43** (రూపాయలు ఐదుకోట్ల ఎనిమిది లక్షల పందొమ్మిదివేల ఐదువందల పది & నలభై మూడు పైసలు మాత్రమే) మరియు దానిపై ఖర్చులు వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

ఆస్తుల యొక్క షెడ్యూలు

ఐటం నెం.1): కె. ప్రేమ్ కుమార్ పేరుగల ముక్కొల్లుపాడు (గ్రా), నూజివేడు (మం) & ఎస్ఆర్ఓ క్రిష్ణ జిల్లాలోని ఆర్ఎస్ నెం.193లో 4000చ.మీ.ల (పౌల్ట్రీ ఫారం) ఏసిసి ప్లింత్ ఏరియా ఎక 4.49సెంట్ల (21731.6చ.గ.ల) విస్తీర్ణపు డోర్ నెం.1-18 (ఆర్ఎస్ నెం.193ను 193/1గా సబ్ డివిజన్‌గా అయినది) పత్రం నంబర్ 4684/1998 ప్రకారం సరిహద్దులు: **తూర్పు:** ఎం.కమలమ్మ భూమి, **దక్షిణం:** ఎస్ నారాయణ విక్రయించిన భూమి, **పడమర:** ఎస్ నిర్మల ద్వారా విక్రయించబడిన భూమి, **ఉత్తరం:** ఎం కమలమ్మ & ఇతరుల భూమి.

ఐటం నెం.2): ముక్కొల్లుపాడు (గ్రా), నూజివేడు (మం) & ఎస్ఆర్ఓ క్రిష్ణ జిల్లాలోని ఆర్ఎస్ నెం.201లో 2000చ.మీ.ల (పౌల్ట్రీ ఫారం) ఏసిసి ప్లింత్ ఏరియా ఎక 350సెంట్ల (16940చ.గ.ల) విస్తీర్ణపు డోర్ నెం.1-18 (ఆర్ఎస్ నెం.201ను 201/1గా సబ్ డివిజన్‌గా అయినది) పత్రం నెం.683/1999 ప్రకారం సరిహద్దులు: **తూర్పు:** కె ద్రౌపతి మరియు కెరాజరాజేశ్వరి మామిడి తోట, **దక్షిణం:** టి బేబీ సరోజిని మామిడి తోట, **పడమర:** ఆర్&బి రోడ్, **ఉత్తరం:** వెండర్ మామిడి తోట.

ఐటం నెం.3) ఎస్.హనుమంత రావు @ముక్కొల్లుపాడు వారిపేరున కృష్ణా జిల్లా, నూజివేడు ఎస్ఆర్ఓ, నూజివీడు (మం), ముక్కొల్లుపాడు పంచాయతీ మరియు గ్రామం యొక్క ఆర్ఎస్ నెం.200/1లోని 2000చ.మీ.ల (పౌల్ట్రీ ఫారం) ఏసిసి ప్లింత్ ఏరియా ఎక 2.17 సెంట్ల (105020.8చ.గ.ల) విస్తీర్ణపు డోర్ నెం.1-18, పత్రం నెం.3092/2021 ప్రకారం సరిహద్దులు: **తూర్పు:** ఎం కమలకుమారి భూమి, **దక్షిణం:** కె.ప్రేమ్ కుమార్ భూమి, **పడమర:** ఆర్&బి రోడ్, **ఉత్తరం:** కె. ప్రేమ్ కుమార్ భూమి.

ఐటం నెం.4) కృష్ణా జిల్లా, నూజివేడు ఎస్ఆర్ఓ, నూజివీడు (మం), ముక్కొల్లుపాడు పంచాయతీ మరియు గ్రామం యొక్క ఆర్ఎస్ నెం.200/2లోని 2000చ.మీ.ల (పౌల్ట్రీ ఫారం) ఏసిసి ప్లింత్ ఏరియా ఎక 2.04 సెంట్ల (9873.6చ.గ.ల) విస్తీర్ణపు డోర్ నెం.1-18, పత్రం నెం.4337/2021 ప్రకారం సరిహద్దులు: **తూర్పు:** పి సరోజనమ్మ భూమి, **దక్షిణం:** కె ప్రేమ్ కుమార్ భూమి, **పడమర:** వెండీ భూమి. **ఉత్తరం:** కెద్రౌపతమ్మ మరియు కె సీతా రాంబాబు భూమి.

ఐటం నెం.5): కృష్ణా జిల్లా, నూజివేడు మండలం, ముక్కొల్లుపాడు పంచాయతీ మరియు గ్రామం యొక్క ఆర్ఎస్ నెం.193/లోని 300చ.మీ.ల (పౌల్ట్రీ ఫారం) ఏసిసి ప్లింత్ ఏరియా, ఎక 0.36 సెంట్ల (1742.4చ.గ.ల) విస్తీర్ణపు డోర్ నెం.1-18, పత్రం నెం.4685/1998 ప్రకారం సరిహద్దులు: **తూర్పు:** కె. ప్రేమ్ కుమార్ భూమి, **పడమర:** రోడ్ మార్జిన్ మరియు డ్రెయిన్, **ఉత్తరం:** రోడ్డు మార్జిన్ మరియు టి.బేబీ సరోజిని భూమి, **దక్షిణం:** ఎస్.నారాయణ విక్రయించిన భూమి.

ఐటం నెం.6): ఎస్.సీతాదేవి వారిపేరున కృష్ణా జిల్లా, వుయ్యూరు ఎస్ఆర్ఓ, గరికపర్రు పంచాయితీ & గ్రామంలోని ఆర్ఎస్ నెం.105/20లో 388 చదరపు గజాల విస్తీర్ణం మొత్తం, పత్రం నెం.1778/1991 ప్రకారం సరిహద్దులు: **తూర్పు:** పి. సుబ్రమణ్యం భూమి, **దక్షిణం:** పంచాయితీ రోడ్డు, **పడమర:** ఎస్ విష్ణు వరధన్ రావుతో జాయింట్ పాత్ వే, **ఉత్తరం:** ఆర్ఎస్ నెం.105/20లో 221 చదరపు గజాలు.

ఐటం నెం.7): కృష్ణా జిల్లా, వుయ్యూరు ఎస్ఆర్ఓ, గరికపర్రు పంచాయితీ & గ్రామంలోని ఆర్ఎస్ నెం.105/20లోని 221చ.గ.ల విస్తీర్ణం మొత్తం, సరిహద్దులు: **తూర్పు:** పి. సుబ్రమణ్యం భూమి, **దక్షిణం:** ఐటం నెం.1, **పడమర:** ఎస్ విష్ణు వరధన్ రావుతో జాయింట్ పాత్ వే, **ఉత్తరం:** వెండీ ఐటం.

ఐటం నెం.8): ఎస్.నిర్మళ పేరునగల కృష్ణా జిల్లా, వుయ్యూరు ఎస్ఆర్ఓ, గరికపర్రు పంచాయితీ & గ్రామంలోని ఆర్ఎస్ నెం.105/18.19 లోని ఎక 0.04.1/2 (217.8చ.గ.ల) విస్తీర్ణం మొత్తం, పత్రం నెం.849/1993 ప్రకారం సరిహద్దులు: **తూర్పు:** జిల్లా పరిషత్ రోడ్ మార్జిన్, **దక్షిణం:** వెండీ భూమి మరియు ఎస్.టి.రామారావు భూమి, **పడమర:** ఎస్.విష్ణు వరధన్ రావు &సుబ్బా రావుతో ఉమ్మడి మార్గం, **ఉత్తరం:** వెండీ భూమి.

తేది: 09-03-2024 — అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

Arcil
ఎసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (ఎఆర్‌సిఐఎల్)

తన హోదాలో వివిధ ఎఆర్‌సిఐఎల్ ట్రస్టుల యొక్క ట్రస్టీగా పని చేస్తోంది.

ఎఆర్‌సిఐఎల్ కార్యాలయం : ద రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (ఈస్ట్), ముంబయి- 400 028.

బ్రాంచ్ కార్యాలయం : ఫ్లాట్ నం. 207, 2వ అంతస్తు, భువన టవర్స్, ముగ్ధ షాపింగ్ మాల్ పైన, ఎస్. డి. రోడ్డు, పాట్నీ, సికింద్రాబాద్ – 500 003.

వెబ్‌సైట్ : https://auction.arcil.co.in; **CIN - U65999MH2002PLC134884**

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002లోని నిబంధనలు 6, 8 మరియు 9తో కలిపి చదవవలసిన సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 (సర్ఫేయిసి చట్టం) అమలు మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం కింద అధికారాలను వినియోగించుకుని ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా బహిరంగ నోటీసు.

ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగా మరియు రుణగ్రహీత(లు)/గ్యారంటార్(లు)/మార్టగేజర్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా, ఎసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్‌కి మార్టగేజ్/చార్జ్‌చేసిన ఈ కింద వివరించిన స్థిరాస్తి/లను, వివిధ ఎఆర్‌సిఐఎల్ ట్రస్టుల యొక్క ట్రస్టీ హోదాలో (**''ఎఆర్‌సిఐఎల్ ''**) (రిజిస్టర్డు ఎసైన్‌మెంట్ ఒప్పందాల ద్వారా ఆర్థిక ఆస్తి ఎసైన్‌మెంట్‌కి అనుగుణంగా) చర్య తీసుకుంటూ, సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002లోని (''నిబంధనలు'') 6, 8 మరియు 9 నిబంధనలతో కలిపి చదవవలసిన సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 (''చట్టం'') అమలు మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఈ కింద వివరించినట్లుగా, బకాయిలను వాటిపై అయ్యే వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులతో పాటు రికవరి చేసేందుకు, ఆన్‌లైన్ ఈ-వేలం రూపంలో, ''ఎక్కడ ఉన్నది అక్కడ ఉన్నట్లుగా'', ''ఉన్నది ఉన్నట్లుగా'', ''అక్కడ ఏది ఉంటే అది'' మరియు ''రీకోర్స్ బేసిస్ లేకుండా''పై ఆధారపడి విక్రయించబడును.

రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/లు/ గ్యారంటార్/లు/ మార్టగేజర్ల పేరు	లాన్ నం. మరియు విక్రయించే బ్యాంక్	ట్రస్ట్ పేరు	తేది 21.07.2022 నాటి సర్ఫేయిసి ప్రకారం చెల్లించవలసివున్న మొత్తం	స్వాధీనం రకం మరియు తేదీ	తనిఖీ చేసిన తేదీ	ప్రాపర్టీ రకం	ధరావతు సొమ్ము (ఇఎండి)	రిజర్వు ధర	ఈ-వేలం తేదీ మరియు సమయం
రుణగ్రహీత: మద్దిగిరి సాయి వెంకట కృష్ణారెడ్డి (యజమాని, కృష్ణ సాయి చిల్లీస్) మరియు మద్దిగిరి లక్ష్మి తిరువతమ్మ	లోన్ అకౌంట్ నం. HHLVJW00503399 - ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఐహెచ్ఎఫ్ఎల్)	ఎఆర్‌సిఐఎల్ -సిపిఎస్-II -ట్రస్ట్	14.07.2022 నాటికి రూ. 1,23,49,046.75/- (ఒక కోటి ఇరవై మూడు లక్షల నలభై తొమ్మిది వేల నలభై ఆరు రూపాయలు మరియు డెబ్బై అయిదు పైసలు మాత్రమే) + దానిపై అయిన మరింత వడ్డీ + లీగల్ ఖర్చులు.	భౌతిక స్వాధీనం 20.07.2023	అభ్యర్థన మేరకు ఏర్పాటు చేయబడుతుంది	ఫ్రీహోల్డ్ - 859 చ.అ (బిల్ట్ అప్ ఏరియా)	రూ. 11,60,000/- (పదకొండు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)	రూ. 1,16,00,000/- (ఒక కోటి పదహారు లక్షల రూపాయలు మాత్రమే)	26.03.2024న సాయంత్రం 4:00 గంటలకు

వేలం వేయబడుతున్న సురక్షితమైన ఆస్తి విశదీకరణ: శ్రీ మద్దిగిరి ప్రభాకరరెడ్డి మరియు శ్రీ మద్దిగిరి వెంకట కృష్ణారెడ్డి:
859 చ.అ స్థిరాస్తి మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:
331.08 చదరపు గజాలు లేదా 276.81 చదరపు మీటర్ల విస్తీర్ణం గల సైట్ ఆర్‌సిసి రూఫ్డ్ నిర్మాణాలతో, డీమార్కేషన్ నం.: 175/బి- విస్తీర్ణం 0.98 ఎకరాలు, డీమార్కేషన్ నం.: 175/సి- విస్తీర్ణం 1.99 ఎకరాలు (రెండూ వక్కవక్క భూములు), డోర్ నం.: 4-15-117/46, జిఎంసి కేటాయించిన కొత్త డోర్ నం. 22-18-1240, పాత ఎసెస్‌మెంట్ నంబరు 11376/హెచ్, కొత్త ఎసెస్‌మెంట్ నంబరు 41613, కొరెటిపాడు గ్రామం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, కొరెటిపాడు ఉప జిల్లా, గుంటూరు జిల్లా, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్ మరియు దీనికి సరిహద్దులు ఇలా ఉన్నాయి:
తూర్పు : సిహెచ్.కోటేశ్వరరావు స్థిరాస్తి, పశ్చిమం : ఇతరులకు యర్రంశెట్టి సుబ్బారెడ్డి విక్రయించిన స్థిరాస్తి
దక్షిణం : అంజనీదేవి స్థిరాస్తి, ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు

ఎఆర్‌సిఐఎల్‌కి తెలిసి పెండింగులో ఉన్న వ్యాజ్యాలు	లేవు	ఎఆర్‌సిఐఎల్‌కి తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌లు/బకాయిలు	లేవు
బిడ్‌ని సమర్పించేందుకు ఆఖరి తేదీ	అదే రోజున వేలానికి 2 గంటల ముందు	బిడ్ ఇంక్రిమెంట్ సొమ్ము	బిడ్ డాక్యుమెంటులో పేర్కొన్న విధంగా
డిమాండ్ డ్రాఫ్టని ఈ పేరుతో తీయాలి:	ఎఆర్‌సిఐఎల్ -సిపిఎస్-II-ట్రస్ట్	పేయబుల్ ఎట్ పార్	
ఆర్‌టిజిఎస్ వివరాలు	ఎఆర్‌సిఐఎల్ -సిపిఎస్-II-ట్రస్ట్, ట్రస్ట్ అకౌంట్ నం. 57500001169088, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: కమలా మిల్, ముంబయి, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : HDFC0000542		
సంప్రదించవలసిన వ్యక్తి పేరు మరియు నంబరు	ప్రతీక్ హెచ్ : 9894127070 (prathik.h@indiabulls.com), గంటా శ్రీరాం : 9849724797 (ganta.sreeram@arcil.co.in), దేవి విబిఎస్ : 7799411125 (devi.vbs@arcil.co.in), శైలేష్‌గైక్వాడ్ : 9867929121 (shailesh.gaikwad@arcil.co.in), మహేష్ బంగేరా: 9004173256 (mahesh.bangera@arcil.co.in).		

నియమ నిబంధనలు :

1. బిడ్ డాక్యుమెంట్ నియమ నిబంధనల ప్రకారం మరియు వాటిల్లో పొందుపరిచిన ప్రక్రియ ప్రకారం వెబ్‌సైట్ https://auction.arcil.co.in ద్వారా ఈ- వేలం ద్వారా వేలం విక్రయం నిర్వహించబడుతోంది.
2. ఇంటర్నెట్ కనెక్టివిటి, నెట్‌వర్క్ సమస్యలు, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్‌కావడం, పవర్ విఫలం కావడం మొదలైనవాటికి ఎఆర్‌సిఐఎల్ యొక్క అధీకృత అధికారిని (''ఎఒ'') బాధ్యునిగా చేయకూడదు.
3. కారణం ఏదీ ఇవ్వకుండానే మరియు ముందుగా నోటీసు ఇవ్వకుండానే వేలంని ఏ దశలోనైనా వాయిదావేయవచ్చు లేదా బిడ్/ఆఫర్‌ని ఆమోదించవచ్చు/తిరస్కరించవచ్చు/మార్పుచేయవచ్చు/రద్దుచేయవచ్చు.
4. విజయవంతమైన కొనుగోలుదారు/బిడ్డర్, వర్తించే చట్టం కింద సెక్యూర్డ్ ఆస్తిని తన (అతని/ఆమె/దానియొక్క) పేరుతో పొందడానికి/అప్పగించడానికి చెల్లించవలసివున్న చట్టబద్ధ బకాయిలు, పన్నులు, ఫీజు, కొనుగోలుపై వర్తించే జిఎస్‌టి, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు ను భరించాలి.
5. ఆసక్తి ఉన్న బిడ్డర్లు తమ బిడ్‌ని సమర్పించడానికి ముందు చట్టబద్ధ బకాయిలతో సహా ఎన్‌కంబ్రెన్స్‌లు, సెక్యూరిటి ఆస్తి యొక్క టైటిల్ మరియు సెక్యూర్డ్ ఆస్తులను ప్రభావితం చేస్తున్న క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలను సమర్పించాలి. వేలం ప్రకటన ఎఆర్‌సిఐఎల్ యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా రిప్రజెంటేషన్ కాదు. ఏవైనా మూడవ పక్షం క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఎఆర్‌సిఐఎల్ యొక్క అధీకృత అధికారి బాధ్యులు కాదు.
6. దినపత్రికలో ప్రచురించిన వేలం నోటీసులో తెలియజేసిన వివరాలను ఈ కింద సంతకంచేసిన వ్యక్తికి శాయశక్తులా తెలియజేశాను, అయితే, ఈ కింద సంతకం చేసిన వ్యక్తి ఏదైనా ఎర్రర్, తప్పు స్టేట్‌మెంట్ లేదా ఒమిషన్‌కి బాధ్యుడు కాదు.
7. సదరు చెల్లించవలసిన బకాయిలకు బాధ్యులైన రుణగ్రహీత/గ్యారంటార్‌లు/తాకట్టుదారులు, ఈ విక్రయ నోటీసును పైన పేర్కొన్న విక్రయ వేలం నిర్వహించడం కొరకు సెక్యూరిటి ఇంటరెస్ట్ (అమలు) నిబంధనల లోని నిబంధనలు 8 మరియు 9 కింద నోటీసుగా పరిగణించవలెను.
8. ఒకవేళ పైన తెలియజేసిన తేదీలో ఏ కారణంతోనైనా వేలం జరగకపోతే, చట్టం మరియు నిబంధనలు లోని నిబంధన 8 (5) ప్రొవిజన్‌ల కింద సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించే హక్కు ఎఆర్‌సిఐఎల్‌కి ఉంది.

స్థలం : గుంటూరు
తేదీ : 08.03.2024

సంతకం/-
అధీకృత అధికారి
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
(ఎఆర్‌సిఐఎల్ -సిపిఎస్-II-ట్రస్ట్ యొక్క ట్రస్టీ)

మీ కోసం

ఒక కప్పు వేడినీటిలో చిటికెడు పసుపు వేసి రాత్రి పడుకునే ముందు తాగితే గొంతునొప్పి, జలుబు నుంచి ఉపశమనం కలుగుతుంది.

జీవన సౌరభం

మనలో ఉన్న అన్ని లోపాల కన్నా వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడమే అతిపెద్ద లోపం.

మొట్టమొదటి ఫోన్ కాల్ ...



పిల్లలూ, టెలిఫోను ఆవిష్కర్త అలెగ్జాండర్ గ్రహంబెల్ గురించి మీకు తెలుసు కదా! ఈ రోజు అలెగ్జాండర్ మొట్టమొదటి సారి తన స్నేహితుడు వాట్సన్‌కి ఫోన్ చేసిన రోజు... అంటే తొలిసారి ఫోనులో సంభాషణ మొదలైన రోజు.

గ్రహంబెల్ 1847 మార్చి 3న స్కాట్‌లాండ్ ఎడిన్‌బర్గ్లో జన్మించారు. చిన్నతనం నుంచి చదువులో ఎంతో చురుకుగా ఉన్న గ్రహంబెల్, వినికిడి శక్తి కోల్పోయిన తన తల్లితో సంజ్ఞల ద్వారా సంభాషించేవారు. ఆ ప్రయత్నంలో భాగంగా ధ్వని శాస్త్రాన్ని అధ్యయనం చేయడం ప్రారంభించాడు. ఎడింరో విశ్వవిద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికా బోస్టన్ విశ్వవిద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం'లో ప్రొఫెసర్‌గా చేరాడు. గ్రహంబెల్ భార్యకి కూడా వినికిడి లోపం ఉండేది. దీంతో తల్లి, భార్య వినగలిగే శబ్ద పరికరాలు తయారుచేయడంలో గ్రహంబెల్ ఎన్నో పరిశోధనాలు చేశాడు. పగలంతా క్లాసులో బోధన, రాత్రుళ్లు ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోను ఆవిష్కరణకి దారితీసింది.



1876లో అమెరికాలో శాస్త్రరంగంలో మొట్టమొదటి పేటెంట్ తీసుకున్న ఘనత గ్రహంబెల్‌ది. ఆపై ఆప్టికల్ టెలికమ్యూనికేషన్స్, హైడ్రోఫాయిల్స్, ఏరోనాటిక్స్ రంగాల్లో కూడా అనేక ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాపకుల్లో గ్రహంబెల్ ఒకరు.

మార్చి 7న గ్రహంబెల్ టెలిఫోను ఆవిష్కరణకు పేటెంట్ లభించింది. ఆ తరువాత కొన్ని రోజులకు అంటే 1876 మార్చి 10న వాట్సన్‌కి గ్రహంబెల్ మొట్టమొదటి ఫోన్ కాల్ చేశారు. 'మిస్టర్ వాట్సన్.. కమ్ హియర్, ఆ వాంట్ యు' అన్న మాటలు టెలిఫోను ద్వారా వినిపించిన మొదటి మాటలు.

సరిచేసి రాయండి

పిల్లలూ ఇక్కడ రెండక్షరాల పదాలు రాయాలి. మొదటి పదం చివరి అక్షరంతో రెండో పదం రాయాలి. ఉదాహరణకు ఒకటి ఇచ్చాం. మిగతావి మీరు రాయండి.

నెపం
పంకా

కా-
-తి
తి-రం
-పం
-విరి
రి-జు
జు-యి

నేను గీసిన బొమ్మ

కింతాడ లోకేష్
4వ తరగతి,
ఎంపిపిఎస్,
గొంపవానిపాలెం,
కె.కోటపాడు మండలం,
అనకాపల్లి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అతడి మాట .. ఆ పిల్లలకు బడిబాట ...

ఓ ఆటో డ్రైవర్ చెప్పిన మాట ఆమెకు ప్రేరణ అయింది. వందలాది మంది నిరుపేద బాలబాలికలకు బడిగా అవతరించింది. ఒకప్పుడు ఆలనాపాలనా లేని ఆ వాడ పిల్లలకు బడి విద్యాబుద్ధులు పంచుతోంది. మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తోంది. కార్పొరేట్ ఉద్యోగాన్ని వదులుకొని ఆ పిల్లలకు విద్యావెలుగులు అందివ్వడంలో ఆత్మసంతృప్తి పొందుతున్నారు సీమాసేథ్.

ఢిల్లీలోని గురుగ్రామ్‌లో నివసించే సీమాసేథ్ ఓ కార్పొరేట్ సంస్థలో హెచ్‌ఆర్ విభాగంలో గతంలో పనిచేసేవారు. సామాజిక సేవలో భాగంగా ఆమె తన ఉద్యోగ సమయం ముగిసిన తర్వాత సాయంత్రం పూట సికిందర్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు సబ్జెక్టును ఉచితంగా బోధించేవారు. ప్రతిరోజూ ఇలా రెండు, మూడు గంటలు చొప్పున శిక్షణ ఇచ్చేవారు. ఆ తర్వాత ఇంటికి వెళ్లేవారు. ఓ రోజు ఇలా స్కూలుకు వెళ్లి తిరిగి ఇంటికి రావటానికి ఆమె ఆటో ఎక్కారు. మాటల సందర్భంలో "ఇక్కడ చదువు చెప్పటానికి మీరు ఫీజు తీసుకుంటారా?" అనడిగాడు ఆటోడ్రైవరు మహేష్. "లేదు. ఉచితంగానే చెబుతాను." అన్నారావిడ.

"మా వాడలోని పేద పిల్లలకు చదువు చెబుతారా? వాళ్ల తల్లిదండ్రులు రోజువారీ పనులకు వెళ్లిపోతే- పిల్లలు ఎందుకూ కొరకాకుండా పోతున్నారు." అని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ మాటలు ఆమెను ఆలోచింపచేశాయి. తనవంతుగా మురికివాడ పిల్లల చదువుకు సహకరిస్తానని చెప్పారు. బోధనకు ఏదైనా అనువైన ప్రదేశం చూడాలని సూచించారు. అతడు అంగీకరించి ఆ కాలనీ మధ్యలో ఉన్న ఓ పాత గోదామును చూపించాడు.

ఆ తరువాత సీమాసేథ్ కొన్ని ఏర్పాట్లు చేసుకొని, 35 మంది పిల్లలతో 'నయిదిశ' పేరుతో పాఠశాలల ప్రారంభించారు. పిల్లల్లోని ఆసక్తి ఆమెను ఆకట్టుకొంది. డ్రైవర్లు, అసంఘటిత కార్మికులు, చిన్నపాటి వ్యాపారాలు చేసుకునే తల్లిదండ్రుల పిల్లలే వీరంతా. ఆర్థిక ఇబ్బందులకుతోడు చదువుకోవటానికి పాఠశాలలు సైతం అందుబాటులో లేని పరిస్థితుల్లో బాలకార్మికులుగా మిగిలిపోతున్నారు. 2013లోనే తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. 'నయీ దిశా' పేరుతో స్వచ్ఛంధ సంస్థ (ఎన్‌జిఒ)ను ఏర్పాటు చేశారు. తరగతులు ప్రారంభమయ్యాక ప్రాథమిక దశలో పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదవటం, రాయటం రాక ఇబ్బందులు పడుతుండటాన్ని గమనించారు.

ఈ పరిస్థితిలో ఎంతోకొంత మార్పు తీసుకురావటం తన వంతుగా కృషి చేయటానికి పూనుకున్నారు. ఈ విషయం ఆనోటా, ఈనోటా తెలిసి పిల్లలు చాలామంది ఇక్కడికి చదువుకోవటానికి రావటం ప్రారంభించారు. మొదట్లో పాత గోదాములో ప్రారంభమైన

తరగతులు ఆ తర్వాత భవనానికి మారాయి. ఎన్‌సిఆర్‌టి సిలబస్‌కు అనుగుణంగా 12 మంది ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి సిలబస్‌ను పూర్తిచేయటానికి చర్యలు తీసుకున్నారు. పిల్లలకు ఇంగ్లీష్, హిందీ, గణితం, ఇంగ్లీష్, పర్యావరణ శాస్త్రం, కళలు, థియేటర్ ఆర్ట్స్, కంప్యూటర్ తరగతులు నేడు బోధి స్తున్నారు. అందరూ ఆయా సబ్జెక్టుల్లో నిపుణత సాధిస్తున్నారు.

అనాథ నుంచి 12వ తరగతి వరకూ ...

బప్పన్‌దాస్ తల్లిదండ్రులు బెంగాల్ నుంచి గురుగ్రామ్ ప్రాంతానికి వలస వచ్చారు. దాస్‌కు ఎనిమిదేళ్ల వయస్సులో ఉండగా 1999 వరదల్లో తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయారు. అనాథగా మారిన బప్పన్‌దాస్ 2014లో సీమాసేథ్ సాయంత్రం పూట నిర్వహించే ఇంగ్లీషు తరగతులకు హాజరయ్యాడు. ఆ తర్వాత స్థానిక విద్యా నియోస్‌లో చేరాడు. చదువుపై ఆసక్తి ఉన్నా భౌతిక పరిస్థితులు సరిగా లేకపోవటంతో నిరుత్సాహంతో ఆగిపోయాడు. బప్పన్‌ను సీమాసేథ్ చదువుకోవాలనీ, భవిష్యత్తులో ఇంజనీర్ అవుతావని ప్రోత్సహించారు. ఆమె ప్రోత్సాహంతో బప్పన్ ఇప్పుడు 12వ తరగతి చదువుతున్నాడు. ఇలా ఎందరో పిల్లలకు ఆమె ప్రేరణగా, సహాయంగా నిలుస్తున్నారు.

కరోనాలో ఆన్‌లైన్ తరగతులు

కరోనా సమయంలో పాఠశాల మూత పడినప్పటికీ ఆమె ఆన్‌లైన్ తరగతులు నిర్వహించారు. ఫోన్ల ద్వారా పిల్లలు ఆన్‌లైన్ తరగతుల్లో పాల్గొనేవారు. తమ పిల్లలు టీచర్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతుండటం చూసి తల్లిదండ్రులు సంతోషపడేవారు. లాక్‌డౌన్ ముగిసే నాటికి పిల్లలు ఆయా సబ్జెక్టుల్లో పురోగతితోపాటుగా గుణకార పట్టికలను అలవోకగా చెప్పేలా నేర్చుకున్నారు. ఐదో తరగతి చేరుకున్న తర్వాత ప్రతి విద్యార్థి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తేనే వారికి ఎన్‌ఒఎస్ కింద ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోకి ప్రవేశం లభిస్తుంది. వీరికి ఢిల్లీ పబ్లిక్ స్కూల్, శిక్షా కేంద్రం, ఎస్‌ఆర్‌ఎఫ్, లోటస్ పెటల్ ఫౌండేషన్ వంటి పాఠశాలల్లోకి చేరేందుకు అనుమతి లభిస్తుంది. ఆ ప్రవేశపరీక్షలో నెగ్గటానికి అవసరమైన తర్ఫీదును సీమా అందించారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

స్కూలు నిర్వహణలో సీమా చాలా కచ్చితమైన పద్ధతులను అవలంబిస్తున్నారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ అయ్యేలా శిక్షణాతరగతులను నిర్వహిస్తున్నారు. ప్రణాళిక ప్రకారం ... సిలబస్ అయ్యేలా తనిఖీలు జరుపుతారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలనూ తెలుసుకొని, పరిష్కరిస్తారు. ప్రతినెలా చివరి శనివారం పేరెంట్-టీచర్ మీటింగ్ కూడా ఏర్పాటుచేశారు. ఈ విద్యాలయం కొనసాగేందుకు నిధులు సమకూర్చటం కూడా సేథ్‌కు ఎంతో సవాల్‌గా నిలిచేది. 68 ఏళ్ల వయస్సులోనూ ఆమె అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూనే 400 మంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. కొందరు దాతల సహకారం అందుకుంటూ స్కూలును ముందుకు నడిపిస్తున్నారు.

వీధినపడనున్న కార్మికులు

- నేటినుండి జిల్లా వ్యాప్తంగా గ్రానైట్ పరిశ్రమల నిరవధిక మూసివేత
- ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణే కారణమంటున్న యజమానులు

ప్రజాశక్తి- మార్టూరు రూరల్ (బాపట్ల జిల్లా)

బాపట్ల జిల్లాలోని గ్రానైట్ పరిశ్రమలు ఆదివారం నుంచి నిరవధికంగా మూతపడనుండడంతో వాటిలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు వీధినపడనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలు, కక్ష సాధింపు ధోరణి, వేధింపులు భరించలేక గ్రానైట్ పరిశ్రమలను మూసివేయాలని నిర్ణయించుకున్నట్లు వాటి యాజమానులు చెప్తున్నారు. బాపట్ల జిల్లా మార్టూరు పరిసరాల్లో వందలాది గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయి. దీంతో, ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివద్ధి చెందింది. బతుకుదెరువు కోసం వేలాది మంది కార్మికులు రాజస్థాన్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల నుండి కుటుంబాలతో సహా వలస వచ్చి ఇక్కడి గ్రానైట్ పరిశ్రమల్లో జీవనోపాధి పొందుతున్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గ్రానైట్ పరిశ్రమలపై పట్టు సాధించడానికి తమ పట్ల నిరంకుశ విధానాలు అవలంభిస్తోందని వాటి యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాట వినని తమ పార్టీకే చెందిన వారితోపాటు టిడిపి నేతలు నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీలు, ఫ్యాక్టరీలే టార్గెట్‌గా చేసుకుందని, మైనింగ్ విజిలెన్స్ అధికారులతో దాడులు చేయిస్తోందని వాపోతున్నారు. ఈ ఏడాది జనవరిలో నెల్లూరు జిల్లా విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.బాలాజీనాయక్, కృష్ణా జిల్లా మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ప్రతాప్‌రెడ్డి నేతృత్వంలో ప్రయివేట్ వ్యక్తులతో గ్రానైట్ పరిశ్రమలపై దాడులు నిర్వహించడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. టిడిపికి సానుభూతి పరులుగా ఉన్న పారిశ్రామికవేత్తల లక్ష్యంగానే ఈ దాడులు జరిగాయని గ్రానైట్ పరిశ్రమల యజమానులు ఆరోపిస్తున్నారు. పైగా, అధికారులపై గ్రానైట్ యజమానులతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దాడులు చేయించారంటూ పోలీస్ స్టేషన్‌లో మైనింగ్ అధికారి బాలాజీ నాయక్‌తో ఎదురు అక్రమ కేసులు పెట్టించారని, గ్రానైట్ యజమానులను అరెస్ట్ చేయించారని, ఇది ప్రభుత్వ కక్ష సాధింపు చర్యని వాపోతున్నారు. అధికారుల తీరును నిరసిస్తూ కోర్టుకు ఎమ్మెల్యే వెళ్లారు. కోర్టు మొట్టికాయలు వేయడంతో వెనక్కి తగ్గిన అధికారులు 41 నోటీసు ఇచ్చారు. గ్రానైట్ పరిశ్రమలను వేధింపులకు గురిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీరుతో పరిశ్రమలు నిర్వహించడం పెనుభారంగా మారిందని, గత్యంతరం లేక గ్రానైట్ పరిశ్రమలను ఆదివారం నుంచి నిరవధికంగా మూసివేస్తున్నామని పరిశ్రమల యజమానులు ప్రకటించారు.

జిల్లాలో సంతమాగులూరు, గురిజేపల్లి, బల్లికురవ, వేమవరం, మార్టూరుకు చెందిన 570 గ్రానైట్ పరిశ్రమల్లో సుమారు రెండు లక్షల మంది కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. పరిశ్రమల నిరవధిక మూసివేత నిర్ణయంతో వీరంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మార్టూరులోని గ్రానైట్ ఫ్యాక్టరీ

కార్మికులకు న్యాయం చేయాలి



లక్షలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్న గ్రానైట్ పరిశ్రమలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు సరికాదు. వివిధ రాష్ట్రాల నుండి కుటుంబాలతో సహా వచ్చిన కార్మికులు పరిశ్రమల మూతపడడంతో జీవనోపాధి కోల్పోతారు. కార్పొరేట్ సంస్థలకు అనేక రాయితీలు ఇస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఎటువంటి ప్రోత్సాహమూ అందించడం లేదు. దీనికి తోడు జిఎస్‌టి భారం వల్ల పరిశ్రమలలు కుదేలవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రానైట్ పరిశ్రమల సమస్యలను పరిష్కరించి లక్షలాది మంది కార్మికులు వీధిన పడకుండా చర్యలు తీసుకోవాలి. **-సిహెచ్.గంగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి**

అక్రమ దాడులు అరికట్టాలి

సంక్షోభంలో ఉన్న గ్రానైట్ పరిశ్రమలను ప్రభుత్వం ఆదుకోవాలి. తనిఖీల పేరుతో మైనింగ్ అధికారులు దౌర్జన్యంగా దాడులు నిర్వహిస్తున్నారు. వీటిని అరికట్టాలి. పరిశ్రమలు బాగుంటేనే కార్మికులు జీవనోపాధి పొందగలుగుతారు. ఎన్నో ఒడుదుకుల మధ్య పరిశ్రమలను నడుపుతున్నాం. విద్యుత్‌పై రాయితీలు ఇస్తామని పాదయాత్ర సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి.

-పత్తిపాటి సురేష్, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు, మార్టూరు



హీరో కమల్ రూ.కోటి విరాళం

దక్షిణ భారత సినీ నటుల సంఘం (నడిగర్ సంఘం) నూతన భవన నిర్మాణానికి తమిళ హీరో కమల్‌హాసన్ రూ.కోటి విరాళాన్ని అందజేశారు. సుమారుగా రూ.40 కోట్లతో ఈ భవన నిర్మాణం జరుగుతుండగా పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయి. అధ్యక్షుడిగా నాజర్, ఉపాధ్యక్షులుగా పూచి మురగన్, ప్రధాన కార్యదర్శిగా విశాల్, ట్రెజరర్‌గా హీరో కార్తి నిధుల కోసం కృషిచేస్తున్నారు. వీరితో సమావేశమైన కమల్ తనవంతుగా రూ.కోటి విరాళం చెక్కును అందజేశారు. ఇప్పటికే సూర్య రూ.25 లక్షలు, కార్తీ రూ.కోటి, విశాల్ రూ.25 లక్షలు భవన నిర్మాణం కోసం తమ వంతుగా విరాళాలను అందజేశారు.

సామాజిక సేవలకు ప్రాధాన్యత : సాయిధరమ్‌తేజ్

తన సంపాదనలో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నానని హీరో సాయిదుర్గతేజ్ (సాయి ధరమ్‌తేజ్) అన్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సత్య'. స్వాతి హీరోయిన్. ఈ మ్యూజికల్ షార్ట్‌ఫీచర్‌ను దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంతో కలిసి సాయి దుర్గతేజ్ తన సొంత విజయ దుర్గ ప్రొడక్షన్ ద్వారా నిర్మించారు. హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మాతలు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం ప్రత్యేక షోను మీడియాకు ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సాయిదుర్గతేజ్ మాట్లాడారు. సామాజిక కోణంలోనే ఆలోచించి మహిళల పట్ల తనకున్న అమితమైన గౌరవం, సైనికుల పట్ల ఉన్న ప్రేమతో సమాజానికి తనవంతుగా ఏదైనా చేయాలనే ఆలోచనతోనే ఈ సినిమా చేశానన్నారు. ఈ సమావేశంలో బాలనటి సాయి తేజస్విని పాల్గొన్నారు.

అశ్విన్ దెబ్బకు ఇంగ్లండ్ ఢమాల్

- చివరి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో గెలుపు
- సిరీస్ 4-1తో టీమిండియా కైవసం

ధర్మశాల: ఐదో, చివరి టెస్ట్‌లోనూ టీమిండియా ఘన విజయం సాధించింది. స్పిన్నర్ అశ్విన్ ఐదు వికెట్లు పడగొట్టడడంతో టీమిండియా ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో జో రూట్(84) ఒంటరి పోరాటం మినహా.. మిగిలిన బ్యాటర్స్ నిరాశపరిచారు. దీంతో ఇంగ్లండ్ జట్టు 195 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 218పరుగులు చేసిన విషయం తెలిసిందే. ఓవర్‌నైట్ స్కోర్ 8వికెట్ల నష్టానికి 473పరుగులతో శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ మరో 4పరుగులు జతచేసి 477 పరుగుల వద్ద చివరి రెండు వికెట్లు కోల్పోయింది. ఇంగ్లండ్ సీనియర్ సీమర్ ఆండర్సన్ కుల్దీప్‌ను ఔట్ చేసి 700 వికెట్ల క్లబ్‌లో చేరాడు. యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ ఈ సిరీస్‌లో రెండోసారి ఐదు వికెట్లతో రాణించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఏ దశలోనూ కనీస పోరాటం చూపలేదు. వందో టెస్ట్ ఆడుతున్న అశ్విన్ ఓపెనర్లు బెన్ డకెట్(0), జాక్ క్రాలే(2), ఓలీ పోప్(19)లను ఔట్ చేసి ఇంగ్లండ్ నడ్డి విరాచాడు. బెయిర్‌స్టో(39)ను కుల్దీప్ ఎల్బీగా ఔట్ చేయగా.. రూట్(84) ఒంటరి పోరాటం చేశాడు. టెయిలెండర్లతో కలిసి జట్టు స్కోర్ 150 దాటించాడు. అశ్విన్ ఐదు వికెట్ల తోడు కుల్దీప్, బుమ్రా రెండేసి వికెట్లతో రాణించారు. కుల్దీప్ యాదవ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', యశస్వీ జైస్వాల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు అందుకున్నారు.

టెస్టు ఆటగాళ్లకు అదనపు ప్రోత్సాహకం: జై షా

ఇంగ్లండ్‌పై టెస్ట్ సిరీస్ నెగ్గిన టీమిండియా టెస్టు ఆటగాళ్లకు బిసిసిఐ కార్యదర్శి జై షా అదనపు ప్రోత్సాహకాలను ప్రకటించారు. దీంతో బిసిసిఐ కాంట్రాక్టు జాబితాలో ఉన్న ఆటగాళ్లు మ్యాచ్ ఫీజుతో పాటు అదనంగా ప్రోత్సాహక నగదును కూడా అందుకోనున్నారు. ఓ సీజన్‌లో 50 శాతం కంటే ఎక్కువ టెస్టుల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు ప్రతి మ్యాచ్‌కు ప్రోత్సాహకం కింద ఫీజుకు అదనంగా రూ.30 లక్షలు లభిస్తాయి. ఓ సీజన్‌లో 50 శాతం కంటే ఎక్కువ టెస్టుల్లో రిజర్వ్ బెంచ్‌లో ఉన్న ఆటగాళ్లకు మ్యాచ్‌కు రూ.15 లక్షలు ఇస్తారు. ఓ సీజన్‌లో 75 శాతం కంటే ఎక్కువ టెస్టుల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు మ్యాచ్‌కు రూ.45 లక్షల చొప్పున ఇస్తారు. అదే సమయంలో 75 శాతం కంటే ఎక్కువ మ్యాచ్‌లలో రిజర్వ్ బెంచ్‌లో ఉన్నవారికి మ్యాచ్‌కు రూ.22.5 లక్షల చొప్పున లభిస్తాయి. నాలుగు టెస్టుల కంటే తక్కువ ఆడిన వారికి మ్యాచ్ ఫీజు తప్ప ఎలాంటి ప్రోత్సాహక నగదు దక్కదు. ఈ పథకాన్ని 2022-23 సీజన్ నుంచి వర్తింపజేయనున్నట్లు బిసిసిఐ కార్యదర్శి జై షా వెల్లడించారు.

స్కోర్‌బోర్డు...

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ : 218పరుగులు

ఇండియా తొలి ఇన్నింగ్స్ : 477పరుగులు

ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: క్రాలే (సి)సర్ఫరాజ్ (బి)అశ్విన్ 0, డకెట్ (బి)అశ్విన్ 2, పోప్ (సి)జైస్వాల్ (బి)అశ్విన్ 19, రూట్ (సి)బుమ్రా (బి)కుల్దీప్ 84, బెయిర్‌స్టో (ఎల్‌బి)కుల్దీప్ 39, స్టోక్స్ (బి)అశ్విన్ 2, ఫోక్స్ (బి)అశ్విన్ 8, హార్ట్లీ (ఎల్‌బి)బుమ్రా 20, మార్క్ వుడ్ (ఎల్‌బి)బుమ్రా 0, బషీర్ (బి)జడేజా 13, ఆండర్సన్ (నాటౌట్) 0, అదనం 8. (48.1ఓవర్లలో ఆలౌట్) 195పరుగులు. **వికెట్ల పతనం:** 1/2, 2/21, 3/36, 4/92, 5/103, 5/113, 6/141, 7/141, 8/141, 9/189, 10/195 **బౌలింగ్:** బుమ్రా 10-2-38-2, అశ్విన్ 14-0-77-5, జడేజా 9-1-25-1, కుల్దీప్ 14.1-0-40-2, సిరాజ్ 1-0-8-0

టెస్ట్ సిరీస్ ట్రోఫీతో భారత ఆటగాళ్లు

టెస్ట్ క్రికెట్‌లో 700కు పైగా వికెట్లు తీసిన బౌలర్లు

800 : ముత్తయ్య మురళీ ధరన్(శ్రీలంక)
708 : షేన్ వార్న్(ఆస్ట్రేలియా)
700 : జేమ్స్ ఆండర్సన్(ఇంగ్లండ్)
619 : అనీల్ కుంబ్లే(ఇండియా)
604 : స్టువర్ట్ బ్రాడ్(ఇంగ్లండ్)

హడలెత్తించిన హర్మన్

గుజరాత్‌పై ఏడు వికెట్ల తేడాతో ముంబయి గెలుపు

న్యూఢిల్లీ: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో డిఫెడింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్ హవా కొనసాగుతోంది. అరుణ్ జైట్లీ స్టేడియంలో శనివారం గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి జట్టు ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. గుజరాత్ జట్టు నిర్దేశించిన 191 పరుగుల లక్ష్యాన్ని ముంబయి జట్టు మరో బంతి మిగిలి ఉండగానే ఛేదించింది. ఓపెనరు యాస్తికా భాటియా(49) తృటిలో అర్ధసెంచరీని మిస్ చేసుకోగా.. మాథ్యూస్(18), స్కీవర్(2) నిరాశపరిచారు. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్(95నాటౌట్; 48బంతుల్లో 10ఫోర్లు, 5సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగింది. చివరి 6బంతుల్లో 13 పరుగులు చేయాల్సిన దశలో హర్మన్ తొలి రెండు బంతుల్లోనే 10పరుగులు రాబట్టింది. ఆ తర్వాత 3 బంతుల్లో మూడు సింగిల్స్ తీయడంతో ముంబయి గెలుపు ఖాయమైంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు లభించింది. అంతకుముందు గగుజరాత్‌ను కెప్టెన్ మూనీ(66), హేమలత(74) అర్ధసెంచరీలతో కదం తొక్కారు. చివర్లో భారతి(21నాటౌట్) రాణించడంతో గుజరాత్ జెయింట్స్ మహిళల జట్టు భారీస్కోర్ చేసింది. ముంబయి బౌలర్లు శిఖా ఇషికాకు రెండు, మాథ్యూస్, ఇస్మాయిల్, వస్త్రాకర్, సజనకు ఒక్కో వికెట్ దక్కాయి.

తుషార హ్యాట్రిక్

- మూడో టి20లో బంగ్లాపై 28పరుగుల తేడాతో లంక గెలుపు
- సిరీస్ 2-1తో కైవసం

తుషార (5/20)

సైహేత్(బంగ్లాదేశ్): నువాన్ తుషార టి20ల్లో హ్యాట్రిక్‌తో చెలరేగడంతో మూడో, చివరి టి20లో బంగ్లాదేశ్‌పై శ్రీలంకజట్టు ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 174పరుగులు చేయగా.. ఛేదనలో బంగ్లాదేశ్ జట్టు 146పరుగులకే కుప్పకూలింది. దీంతో మూడు టి20ల సిరీస్‌ను శ్రీలంక జట్టు 2-1తో చేజిక్కించుకుంది. తొలుత వికెట్ కీపర్ కుశాల్ మెండీస్(86) అర్ధసెంచరీకి తోడు శనక(19) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించడంతో శ్రీలంక జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 174పరుగులు చేసింది. బంగ్లాదేశ్ బౌలర్లు తస్కిన్ అహ్మద్, రిషాద్ రెండేసి వికెట్లు పడగొట్టారు. ఛేదనలో బంగ్లాదేశ్‌ను లంక పేసర్ నువాన్ తుషార కట్టడి చేశాడు. వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టి టి20ల్లో హ్యాట్రిక్ తీసిన ఐదో లంక బౌలర్‌గా నిలిచాడు. నాలుగో ఓవర్లో రెండో బంతికి నజ్ముల్ షాంటో(1)ను, ఆ తర్వాత బంతికి తౌహిద్ హృదయ్(0)లను బౌల్డ్ చేసిన తుషార్.. చివరి బంతికి మహ్మదుల్లా(0)ను ఎల్బీగా ఔట్ చేశాడు. దాంతో, టి20ల్లో హ్యాట్రిక్ తీసిన ఐదో లంక బౌలర్‌గా తుషార రికార్డుపుటల్లోకెక్కాడు.

సెలా టన్నెల్

సెలా టన్నెల్ జాతికి అంకితం

- ప్రపంచంలోనే అతిపొడవైన టన్నెల్‌గా గుర్తింపు

ఇటానగర్ : అరుణాచల్ ప్రదేశ్ ఇటానగర్‌లోని ప్రపంచంలో అతి పొడవైన రెండు లైన్ల టన్నెల్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం ప్రారంభించారు. 'విక్షిత్ భారత్ విక్షిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాజెక్టును మోడీ ప్రారంభించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఒ) ఒక ప్రకటనలో తెలిపింది. ఈ న్నెల్ అరుణాచల్‌ప్రదేశ్‌లోని సెలాపాస్ మీదుగా తవాంగ్‌కి అనుసంధానం చేశారు. దీనిని రూ.825 కోట్లతో నిర్మించారు. 2019లో మోడీయే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆయనే ప్రారంభించారు. సరిహద్దు ప్రాంతాలు అభివృద్ధి చేయకుండా గతంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని ఈ సందర్భంగా ప్రసంగిస్తూ మోడీ విమర్శించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు లోక్‌సభ స్థానాలు మాత్రమే ఉన్నాయని, అందుకనే ఈ ప్రాంతంలో అభివృద్ధిని కాంగ్రెస్ కోరుకోవడం లేదని ఆయన ఆరోపించారు. మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్‌లలో దాదాపు రూ.55,600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రారంభించినట్లు పిఎంఒ తెలిపింది.

బిజెపిలోకి చేరిన మధ్యప్రదేశ్ కాంగ్రెస్ మాజీ ఎంపి

భోపాల్ : మధ్యప్రదేశ్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు శనివారం బిజెపిలో చేరారు. కేంద్ర మాజీ మంత్రి సురేష్ పచౌరి, మాజీ ఎంపి గజేంద్రసింగ్ రాజుఖేడి తదితరులు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు విడి శర్మ, మాజీ సిఎం శిరాజ్‌సింగ్ చౌహాన్ సమక్షంలో కమలం కండువా కప్పుకున్నారు. భోపాల్‌లోని బిజెపి కార్యలయంలో ఈ కార్యాక్రమం జరిగింది. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు అయిన సంజయ్ శుక్లా, అర్జున్ పాలియా, విశాల్ పటేల్‌లు కూడా బిజెపిలోకి చేరిన వారిలో ఉన్నారు. కాగా, పచౌరి గాంధీ కుటుంబానికి సన్నిహితుడు. కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి (డిఫెన్స్ ప్రొడక్షన్ అండ్ సప్లైస్)గా పనిచేశారు. కాంగ్రెస్ నుంచి నాలుగు సార్లు రాజ్యసభ సభ్యునిగా పని చేశారు. అలాగే కాంగ్రెస్‌లో కీలక పదవుల్లోనూ పచౌరి పనిచేశారు. మాజీ ఎంపి రాజుఖేడి గిరిజన నాయకుడిగా పేరొందారు. కాంగ్రెస్ టికెట్‌పై మూడుసార్లు ఎంపీగా 1998, 1999, 2009లో మూడు పర్యాయాలు ధర్ లోక్‌సభ సభ్యునిగా ఎన్నికయ్యారు. అయితే ఈయన కాంగ్రెస్‌లో చేరకుముందు 1990లో బిజెపి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ : మాయావతి

లక్నో : లోక్‌సభ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు మాయావతి ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. బిఎస్‌పి పూర్తి సన్నద్ధతతో, బలంతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోరాడుతుందని పేర్కొన్నారు. 'ఎన్నికల్లో కూటమి, థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు పుకార్లపై మీడియా తప్పుడు వార్తల్ని ప్రసారం చేస్తుంది. మీడియా విశ్వసనీయతను కోల్పోకూడదు. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలి.' అని ఆమె తెలిపారు. ఈ ఎన్నికల్లో బహుజనుల ప్రయోజనాల దృష్ట్యా ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేయాలని బిఎస్‌పి నిర్ణయించుకుందని పేర్కొన్నారు.

రామేశ్వరం కేఫ్ పునఃప్రారంభం

బెంగళూరు : బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ శనివారం పునఃప్రారంభమైంది. పేలుడు జరిగిన తర్వాత 8 రోజులకు ఈ కేఫ్ తెరుచుకోవడం విశేషం. ఈ కేసుని ఎన్‌ఐఏకు అప్పగించిన తర్వాత.. కేఫ్‌లో దెబ్బతిన్న భాగాలకు మరమ్మతులు చేసి ప్రారంభించినట్లు కేఫ్ హెచ్‌ఆర్ హెడ్ తెలిపారు. పేలుడు తర్వాత మరింత బలంగా, ప్రకాశవంతంగా తిరిగి తెరుస్తున్నాం అని ఆయన అన్నారు. మరోవైపు కేఫ్ దగ్గర భద్రత కట్టుదిట్టం చేశారు. మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. రామేశ్వరం కేఫ్‌లో ఈ నెల ఒకటో తేదీన పేలుడు జరిగి 10 మంది గాయపడిన సంగతి తెలిసిందే.

ఎన్నికల కమిషనర్ గోయెల్ రాజీనామా

- రాజీనామాను వెనువెంటనే ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- కమిషనర్ అనుప్ పాండే ఇంతకు ముందే పదవీ విరమణ
- ముగ్గురు సభ్యుల ఇసిఐలో ప్రస్తుతమున్నది సిఇసి ఒక్కరే

పదవీ కాలం మూడేళ్లు ఉన్నా.. తప్పుకున్న వైనం

అరుణ్ గోయెల్

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆయన తన పదవి నుంచి తప్పుకోవటం సంచలనం రేపింది. ఆయన పదవీ కాలం మరో మూడేండ్లు ఉన్నది. అయినప్పటికీ.. ఆయన రాజీనామా నిర్ణయం తీసుకోవటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఆయన రాజీనామా వెనక గల కారణం ఏమిటో మాత్రం తెలియరాలేదు. కాగా, అరుణ్ గోయెల్ రాజీనామాను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. సిఇసి, ఇతర ఎన్నికల కమిషనర్లు (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం, 2023లోని సెక్షన్ 11 క్లాజ్ 1 కింద అరుణ్ గోయెల్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించినట్టు అందులో వివరించింది.

అరుణ్ గోయెల్ 1962, డిసెంబర్ 7న పాటియాలలో జన్మించారు. 2022, నవంబర్ 18న ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు నిర్ణయించుకున్నారు. అయితే, అదే నెల 21న ఆయన భారత ఎన్నికల కమిషనర్‌గా నియమితులై పదవీ బాధ్యతలు చేపట్టటం గమనార్హం. అప్పట్లో ఆయన నియామకాన్ని సుప్రీంకోర్టు సైతం ప్రశ్నించింది. ఆయన పంజాబ్ క్యాడర్‌కు చెందిన 1985వ బ్యాచ్ ఐఎఎస్ అధికారి. 37 ఏండ్లకు పైగా ఆయన సేవలందించారు.

18వ లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, మహారాష్ట్ర, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించటం కోసం దేశవ్యాప్తంగా ఏర్పాట్లు జరుగుతున్న సమయంలోనే ఆయన పదవి నుంచి తప్పుకోవటం ఆశ్చర్యాన్ని కలిగించింది. ముగ్గురు సభ్యుల భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ)లో ఇప్పటికే గతనెల 14న మరోక కమిషనర్ అనుప్ చంద్ర పాండే (65) పదవీ విరమణ చేశారు. అనుప్ స్థానమే భర్తీ కాకుండా.. ఇప్పుడు అరుణ్ గోయెల్ సైతం తప్పుకోవటంతో ఈసీఐపై భారం పడనున్నదని నిపుణుల అంచన. ప్రస్తుతం ఇద్దరు కమిషనర్లు లేకపోవటంతో ప్రస్తుతం ఈసీఐలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ ఒక్కరే సభ్యుడిగా ఉండటం గమనార్హం.

సిఇసి, ఇసి ఎన్నిక ఇలా..

ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్లు (నియామకం, సేవా నిబంధనలు మరియు పదవీకాలం) చట్టం ప్రకారం, ప్రధానమంత్రి నేతత్వంలోని ఎంపిక కమిటీ పరిశీలన కోసం.. న్యాయ మంత్రి నేతృత్వంలోని ఇద్దరు కేంద్ర కార్యదర్శులతో కూడిన సెర్చ్ కమిటీ ఐదుగురు అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తుంది. ఫిబ్రవరి 7న సెర్చ్ కమిటీ సమావేశం కావాల్సి ఉన్నది. అయితే, సమావేశం వాయిదా పడిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. సెర్చ్ కమిటీలో యూనియన్ హోం సెక్రెటరీ, పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగంలో సెక్రెటరీ సభ్యులుగా ఉన్నారు.

ఇప్పటికీ సమావేశం కాని ప్రధాని నేతృత్వ సెలక్షన్ ప్యానెల్

వచ్చే వారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషనర్లు లేకపోవటం ఈసీఐకి పెద్ద భారమేనని విశ్లేషకులు అంటున్నారు. సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్లు (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) బిల్లు, 2023, పార్లమెంటు ఆమోదించినప్పటి నుంచి ఎన్నికల కమిషనర్‌ను ఎన్నుకునే ఎంపిక ప్యానెల్ ఇంకా సమావేశం కాకపోవటం గమనార్హం. దీంతో అనుప్ చంద్ర స్థానం ఖాళీగా ఉన్నది. దీనికి అరుణ్ గోయల్ రాజీనామా కూడో తోడయ్యింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) స్థానంలో ప్రధాన మంత్రి ఎంపిక ప్యానెల్‌లో కేంద్ర క్యాబినెట్ మంత్రిని చేర్చటానికి కొత్త చట్టం సులభతరం చేసింది. ఈ చర్య ప్రతిపక్ష పార్టీల నుంచి విమర్శలకు దారితీసింది. మోడీ, క్యాబినెట్ మినిస్టర్‌తో పాటు లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి కూడా ప్యానెల్‌లో సభ్యులు గా ఉంటారు. కాగా, ఇంత తక్కువ సమయంలోనే ఇద్దరు కమిషనర్లు రాజీనామా చేయటంతో ఎలక్షన్ కమిషనర్లు లేకుండానే ఎన్నికలు జరగుతాయో లేదో వేచి చూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు, నిపుణులు అంటున్నారు.

మాదక ద్రవ్యాల కేసులో సినీ నిర్మాత అరెస్ట్

- రూ.2 వేల కోట్ల డ్రగ్స్ స్మగ్లింగ్ చేసినట్లు ఆరోపణలు

ఎన్‌సిబి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్, ఇన్‌సెట్‌లో జాఫర్

చెన్నయ్ : మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ప్రధాన సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తమిళ సినీ నిర్మాత, డిఎంకె మాజీ సభ్యుడు జాఫర్ సాదిక్‌ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) అధికారులు అరెస్టు చేశారు. గత నాలుగు నెలలుగా పరారీలో ఉన్న అతడిని ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నట్లు ఎన్‌సిబి శనివారం వెల్లడించింది.

భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య డ్రగ్స్ అక్రమ రవాణా నెట్‌వర్క్‌కు ఇతడే 'మాస్టర్‌మైండ్, సూత్రధారి' అని ఎన్‌సిబి అధికారులు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు ఇతడు రూ.రెండు వేల కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్మగ్లింగ్ చేసినట్లు తెలిపారు. మదురైలో కొందరు రైల్వే ప్రయాణికుల వద్ద, చెన్నైలోని ఓ డంప్ యార్డ్‌లో రూ.180 కోట్ల విలువైన డ్రగ్స్‌ను గుర్తించారు. వీటిని శ్రీలంకకు స్మగ్లింగ్ చేసేందుకు యత్నిస్తుండగా అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం తీగ లాగితే ఈ అంతర్జాతీయ డ్రగ్స్ దందా బయటపడింది. ఈ నెట్‌వర్క్ వెనుక జాఫర్ సాదిక్ ఉన్నట్లు తెలిసింది. అతడి కోసం గాలింపు చేపట్టారు. ఇటీవల తమిళనాడులోని అతడి నివాసాలు, ఆఫీసుల్లో ఎన్‌సిబి అధికారులు సోదాలు జరిపారు.

కోలివుడ్‌లో నాలుగు సినిమాలను నిర్మించిన జాఫర్ సాదిక్.. రాజకీయాల్లోనూ చురుగ్గా ఉన్నాడు. గతంలో డిఎంకె ఎన్‌ఆర్‌ఐ విభాగానికి ఆఫీస్ బేరర్‌గా పనిచేశాడు. అయితే, డ్రగ్స్ స్మగ్లింగ్ వ్యవహారం ఆరోపణలు వచ్చిన వెనువెంటనే డిఎంకె అతడిని పార్టీ నుంచి బహిష్కరించింది.

పరస్పర సోదర భావంతోనే

సమానత్వం సాధ్యం

- సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

జస్టిస్ చంద్రచూడ్

జైపూర్ : దేశంలో సమానత్వం నెలకొనాలన్నా, కొనసాగాలన్నా ప్రజల మధ్య పరస్పర సోదర భావం నెలకొనడం చాలా అవసరమని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఉద్ఘాటించారు. 'మన రాజ్యాంగం..మన గౌరవం' పేరిట బికనీర్‌లో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రచారకార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు ఒకరితో ఒకరు పోట్లాడుకుంటుంటే దేశం ఏ రీతిన పురోగతి సాధిస్తుందని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా మనం ఒకరినొకరం గౌరవించుకోవాలన్నారు. వ్యక్తి పరువు, ప్రతిష్టలకు మన రాజ్యాంగ రూపకర్తలు అత్యధిక ప్రాముఖ్యత ఇచ్చారని అన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, వ్యక్తి హుందాతనం, సోదరభావం వంటి విలువలకు మన రాజ్యాంగం హామీ కల్పించిందన్నారు.

జిల్లా కోర్టుల్లో పరిస్థితులను మెరుగుపరి చేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సున్నితమైన పరిస్థితులు, కష్టసుఖాలు వంటి వాటికి జిల్లా కోర్టులు ముందుగా స్పందించాలని, ఎందుకంటే న్యాయం కల్పించే దిశగా ఇవే మొదటి అడుగు అని పేర్కొన్నారు. చట్టపరమైన చైతన్యం తీసుకురావడానికి, సేవలందించడానికి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటున్నామని ఆయన తెలిపారు. కొన్నేళ్ళ క్రితం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరిగేదని, నేడు అనేకమంది న్యాయవాదులు ఆ పద్ధతిని అనుసరిస్తున్నారని చెప్పారు. న్యాయ స్థానాలిచ్చే తీర్పులను మరిన్ని ప్రాంతీయ భాషల్లో తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేగ్వాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గాజాలో చిన్నారుల ఆకలి కేకలు

ఆహారం కోసం ఎదురుచూస్తున్న చిన్నారులు (ఫైల్)

రాఫా : ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధంతో అతలాకుతలమవుతున్న గాజాలో చిన్నారులు కేవలం బాంబుల వల్లనే కాకుండా, తీవ్రమైన ఆకలి బాధలతో అల్లాడుతూ చనిపోతున్నారని పాలస్తీనా ఆరోగ్య శాఖ తెలిపింది. అత్యవసరంగా అందాల్సిన ఆహార సరఫరాలను కూడా కట్టడి చేయడంతో గాజాప్రాంతం దుర్భిక్షంగా మారుతోందని ఇప్పటికి నెలల తరబడి అధికారులు హెచ్చరిస్తూనే వున్నారు. అయినా పరిస్థితుల్లో మార్పు లేదు. ఉత్తర గాజాలో ఆకలి సమస్య అతి దారుణంగా వుంది. కమల్ అద్వాన్, షిఫా ఆస్పత్రుల్లో పోషకాహార లోపంతో 20 మంది మరణించారని వీరిలో ఎక్కువ మంది చిన్నారులేనని ఆరోగ్య శాఖ తెలిపింది. దక్షిణ గాజాలో కూడా ఇప్పటికే ఇతరత్రా సమస్యలతో బాధపడుతున్న పిల్లలు, ఈ ఆకలి బాధ తట్టుకోలేక కన్ను మూస్తున్నారు. రాఫాలోని ఎమిరటి ఆస్పత్రిలో ఇంకా నెలలు నిండని 16 మంది నవజాత శిశువులు గత ఐదు వారాల్లో మృత్యువాత పడ్డారని డాక్టర్లు తెలిపారు. గాజాలో చిన్నారుల మరణాలే తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని యునిసెఫ్ మధ్య ప్రాచ్యం చీఫ్ అడెలె ఖోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇజ్రాయిల్ బాంబు దాడులు, పదాతి దాడులు ఇప్పటికి 30 వేలకు పైగా ప్రాణాలను బలిగొన్నాయని, వాటిలో మూడు వంతుల మంది మహిళలు, చిన్నారులేనని గాజా ఆరోగ్య శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం లేకపోవడంతో గాజాలో డయేరియా కూడా చాలా ప్రబలంగా వుంది. అంటు వ్యాధుల సమస్య కూడా పొంచి వుందని యునిసెఫ్ నిపుణుడు హెచ్చరించారు. ఐక్యరాజ్య సమితి చర్యల వల్లనే ఈ సమస్య ముదురుతోందని ఇజ్రాయిల్ ఆరోపిస్తోంది. అయితే ఇజ్రాయిల్ అతిగా విధించిన ఆంక్షలు, తనిఖీలతో ఆహార కాన్వాయ్‌లు అత్యంత నెమ్మదిగా కదులుతున్నాయని పాలస్తీనా తెలిపింది. అంతర్జాతీయ ఒత్తిళ్లకు తలొగ్గిన ఇజ్రాయిల్ ఈ వారంలో నేరుగా ఆహార సాయమందడానికి వీలుగా మరిన్ని సరిహద్దులను తెరవనున్నట్లు తెలిపింది.

ఆహార ప్యాకెట్లు మీద పడి ఐదుగురి మృతి

గాజాలో శుక్రవారం విషాద ఘటన జరిగింది. షాతి శరణార్థి శిబిరానికి సమీపంలో ప్రజలకు ఆహారం అందించేందుకు సహాయక సంస్థలు పంపిన పారాచూట్‌లు ప్రమాదానికి గురయ్యాయి. ఎయిర్‌డ్రాప్ తెరవడంలో సమస్య ఏర్పడి, పారాచూట్‌లు ఒక్కసారిగా కూలిపోయాయి. ఆహారం ప్యాకెట్లు ఆకాశం నుంచి పడడంతో ఐదుగురు వ్యక్తులు మరణించారు. పలువురు గాయపడ్డారు. దీనిని గాజా ప్రభుత్వ మీడియా ధవీకరించింది. గాయపడిన వారిని అల్-షిఫా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పాలస్తీనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌డ్రాప్ ఆకలి సమస్యకు పరిష్కారం కాదని.. ఇది పనికిరాని చర్య అంటూ మండిపడింది. ఎయిర్‌డ్రాప్ ప్రమాదానికి దారి తీస్తుందని తెలిపింది.

కేరళ రుణాలకు మళ్లీ మోకాలడ్డిన కేంద్రం

- రూ.19,370 కోట్ల రుణ అభ్యర్థనకు తిరస్కరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేరళకు కేంద్ర ప్రభుత్వం మరోసారి మోకాలడ్డింది. రుణం కోసం కేరళ చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులతో జరిపిన చర్చల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో రూ.19,370 కోట్ల మేర రుణం తీసుకోవాలన్న కేరళ ప్రభుత్వ అభ్యర్థనను మోడీ ప్రభుత్వం తిరస్కరించింది. ఈ విషయాన్ని కేరళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వేణు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరోమారు సమావేశమై రాష్ట్ర ఆర్థిక బకాయిల సమస్యకు పరిష్కారం కనుక్కోవాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేరళ చీఫ్ సెక్రెటరీ నేతృత్వంలోని అధికారులు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమయ్యారు.

కేరళ రుణ పరిమితిపై అర్హత అంశాలను పట్టించుకోకుండా కేంద్రం అడ్డంకులను సృష్టిస్తోందని, ఆంక్షలను విధిస్తోందని వేణు తెలిపారు. బకాయిలు చెల్లింపునకు అవసరమైన నిధుల సమీకరణ గురించి తాము పదేపదే విన్నవించినా కేంద్ర ప్రభుత్వం రూ.13,608 కోట్లకే పరిమితం చేసి ఆంక్షలు విధించిందన్నారు. తాము రూ.19,370 కోట్లు ఇవ్వాలని ఎంత విన్నవించినా అందుకు కేంద్రం అంగీకరించకుండా రుణస్వీకరణకు అడ్డుపడిందని తెలిపారు. ఈ చర్చల సారాంశాన్ని సుప్రీంకోర్టుకు నివేదించి న్యాయం కోసం అభ్యర్థిస్తామని ఆయన తెలిపారు.

జైలులో చిత్రహింసలు పెట్టారు

- నాగపూర్ జైలులో అనుభవాలపై ప్రొ. సాయిబాబా

మీడియాతో మాట్లాడుతున్న సాయిబాబా, వేదికపై రాజా , మురళీధరన్

న్యూఢిల్లీ: 'పోలియో కారణంగా కాళ్లు చచ్చుబడి పోవడంతో చిన్నప్పుడు మా అమ్మే నన్ను స్కూలుకు తీసుకెళ్లింది. ఆ తల్లి జబ్బు చేసి చనిపోయినప్పుడు కడసారి చూసుకునే అవకాశం కూడా ఇవ్వలేదు. పెరోల్ కోసం అభ్యర్థిస్తే తిరస్కరించారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయని మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణలపై సెషన్స్ కోర్టు విధించిన పదేళ్ల జైలు శిక్షను కొట్టివేస్తూ, తనను నిర్దోషిగా మహారాష్ట్ర బాంబే హైకోర్టు అప్పటికే ఒకసారి ప్రకటించింది. నాగ్‌పూర్ జైలులో తాను ఎదుర్కొన్న చిత్రహింసలను ప్రొఫెసర్ సాయిబాబా శుక్రవారం నాడిక్కడి సుర్జిత్ భవన్‌లో విలేకరుల గోష్టిలో వివరించారు. జైలులో ఉన్న సమయంలో తాను గుండె జబ్బుతో బాధపడ్డాను, అప్పుడప్పుడు స్పృహ కోల్పోయేవాణ్ణి, అయినా, చికిత్స చేయించేవాళ్లుకాదు. .తన తోటి ఖైదీలు ఇద్దరు వాష్‌రూమ్‌కు తనను తీసుకెళ్లి స్నానం చేయించేవారు. భార్య పంపిన మందులను తీసుకోవడానికి కూడా నిరాహారదీక్ష చేయాల్సి వచ్చింది. అధికారులు పిరికివారిలా వ్యవహరించారు అరెస్టు చేసినప్పుడు, పోలీసులు తనను ఈడ్చుకెళ్లడం వల్ల కుడి చేయి వాచిపోయింది.

నరాలు దెబ్బతినడంతో కుడి చేయి పైకి లేపలేకపోయాను. ఇంతలో, మెదడు, మూత్రపిండాలలో తిత్తులు ఏర్పడ్డాయి. పాండునరోతే జ్వరంతో అరెస్టయిన గిరిజన యువకుడు వైద్యం అందక మృతి చెందాడు. తమ కోసం సెషన్స్ కోర్టులో కేసు వాదించిన సురేంద్ర గాడ్లింగ్ కూడా జైలు పాలయ్యాడు. ఇప్పటికీ తాను తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నానని ఆయన తెలిపారు.

సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు మురళీధరన్, ఈ కేసులో నిర్దోషిగా విడుదలైన హేమ్ మిశ్రా, సాయిబాబా భార్య వసంతకుమారితోబాటు నందితా నరేన్, కరెన్ గాబ్రియేల్ తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.



దుబాయ్‌లో భారీ వర్షాలు

- నదులను తలపిస్తున్న రహదారులు
- పలు విమాన సర్వీసులు రద్దు

దుబాయి : ఎడారి దేశమైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో కుండపోత వర్షాలతో శనివారం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. వర్షాల ధాటికి దుబాయ్‌లోని రహదారులు నదులను తలపించాయి. దుబాయ్ సంవత్సర సగటు వర్షపాతం 120 మిల్లీమీటర్లుగా ఉండగా..శనివారం కేవలం 6 గంటల్లోనే 50 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. రోడ్లపై భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రభుత్వ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

కాగా భారీ వర్షాల కారణంగా ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు విమానాలు రద్దు చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. భారీ వర్షాల కారణంగా యుఎఇ జాతీయ వాతావరణ కేంద్రం పలు ప్రాంతాల్లో ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావొద్దని హెచ్చరించింది. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాలకు, బీచ్‌లకు దూరంగా ఉండాలని సూచించింది.

ఇండోనేసియాలో కూడా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. సుమత్రా ద్వీపంలో కొండచరియలు విరిగిపడడం, ఆకస్మిక వరదలు సంభవించడం వల్ల పది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. పశ్చిమ సుమత్రా ప్రావిన్స్‌లోని పలు గ్రామాల్లో ఒక్కసారిగా భారీ వరదలు సంభవించాయని, చెట్లు నేలకూలాయని రెస్క్యూ అధికారి డోని యుస్రిజల్ తెలిపారు.

అమెరికాలో ఉద్యోగాల కోత

- బిక్కుబిక్కుమంటున్న ఐటి వర్కర్లు

వాషింగ్టన్: ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతున్న అమెరికాలో ఉద్యోగాలపై కోత పడుతోంది. ముఖ్యంగా ఐటి రంగంలో ఇది తీవ్రంగా ఉంది. తమ ఉద్యోగం ఎప్పుడు ఊడిపోతుందోనన్న భయం 89 శాతం మంది ఐటి వర్కర్లను ఇప్పుడు వెంటాడుతోందని ఓ అధ్యయనంలో తేలింది. ఆన్‌లైన్ మార్కెటింగ్ ఎడ్యుకేషన కంపెనీ హ్యాకర్ అథారిటీ నిర్వహించిన ఈ అధ్యయనంలో ఒక్క టెక్ ఇండస్ట్రీలోనే 54.58 శాతం మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలు ఎప్పుడు కోల్పోతామోనన్న భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ఐటి సేవల రంగంలో డేటా విభాగంలో 89.66 శాతం, సాఫ్ట్‌వేర్ రంగంలో 74. 42 శాతం వర్కర్లలో ఉద్యోగ అభద్రత నెలకొంది. దీనికి కృత్రిమ మేధ కూడా ఒక కరాణమని వారు పేర్కొన్నారు. 2024 ఫిబ్రవరిలో అమెరికాలోని 193 కంపెనీలు 50 వేల మంది ఉద్యోగులకు లే ఆఫ్ ఇవ్వగా, మార్చి నెలలో ఇంతవరకు 7 కంపెనీలలో 500 మందికి లే ఆఫ్ కింద పక్కన పెట్టారు.

(మొదటి పేజీ తరువాయి)

ఉరితీసినా తప్పలేదు

మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు కాపాడటంలో, జిఓ నెంబరు 3పై ఆర్డినెన్స్ తెచ్చి స్పెషల్ డిఎస్‌సి నిర్వహించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. అడవులను , భూమిని అదానీకి కట్టబెడుతూ ఆదివాసీలను షెడ్యూలు ప్రాంతాల నుండి తరిమేసేందుకు కుట్ర చేస్తున్నాయని అన్నారు. పోలవరం ముంపులో మునిగిపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే సిపిఎం ఆధ్వర్యాన రెండు రోజులపాటు మన్యం, ఏజెన్సీలో దీక్షలు జరిగాయని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణ కోసం గిరిజన ప్రాంతాల్లో వివిధ గిరిజన సంఘాల పిలుపు మేరకు ఆదివారం జరగనున్న బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అరకు పార్లమెంటు అంతా ఐదో షెడ్యూలులో ఉందని, అయినా అక్కడ ఆదివాసీల హక్కులను కేంద్రం హరిస్తోందని చెప్పారు.

ఇప్పటికే అల్లూరి సీతారామరాజు జిల్లాలో పంప్డ్ స్టోరేజీ హైడల్ ప్రాజెక్టు పేరుతో గ్రామసభలు కూడా నిర్వహించకుండా భూములు లాగేసుకున్నారని తెలిపారు. మైనింగ్, అటవీ సంపద దోపిడీ కోసం అదానీలకు అనుకూలంగా మన్యం జిల్లా నుండి రాజమండ్రి వరకూ హైవే వేస్తున్నారని చెప్పారు. ఏజెన్సీలో రోడ్లులేని గ్రామాలు ఇప్పటికీ ఉన్నాయని, వాగులు, వంకలపై చిన్న వంతెనలు కట్టాలని దశాబ్దాలుగా డిమాండ్లున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అన్యాయంపై ప్రశ్నించిన వారిపై ఉపా లాంటి చట్టాలు తెచ్చి నక్సలైట్ల సాకు చెబుతూ కాల్చిపారేస్తున్నారని చెప్పారు. మరోసారి ఏజెన్సీ ప్రాంతాన్ని అశాంతి నిలయంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఉద్యోగాలు నూటికి నూరుశాతం వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదో షెడ్యూలు ప్రకారం చట్టం చేయాల్సి ఉన్నా చేయడం లేదని, స్పెషల్ డిఎస్‌సి పెట్టాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మాతృభాషా వలంటీర్లకు రూ.5000 ఇస్తున్నారని, వారి ఉద్యోగాలూ రెగ్యులరైజ్ చేయడం లేదని తెలిపారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడుభూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. నా ఎస్‌సిలు, ఎస్‌టిలు అని చెప్పుకునే జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో ఎన్ని పట్టాలు ఇచ్చారో చెప్పాలన్నారు.

టిడిపి, బిజెపిలది తప్పుడు ప్రచారం...

పోలవరం ప్రాజెక్టు అంటే అందరూ డ్యామ్ అనుకున్నారని, సిపిఎం ఆందోళన తరువాత ముంపునకు గురవుతున్న ప్రజల బాధలు ప్రపంచానికి తెలిశాయని శ్రీనివాసరావు అన్నారు. పోలవరానికి జాతీయ హోదా ఇచ్చామని బిజెపి నాయకులు చెప్పుకుంటున్నారని, అది తప్పుడు ప్రచారమని చెప్పారు. రాష్ట్ర విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా హక్కుగా ఉందని చెప్పారు. ప్రాజెక్టు తాజా అంచనా రూ.55 వేల కోట్లని, అందులో రూ.33 వేల కోట్లు పునరావాసులకు

ఇవ్వాలని ఇంతవరకు ఇవ్వలేదని తెలిపారు. అవేమీ చేయకుండా సిగ్గులేని ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. ఇటువంటి అబద్ధాలకోరు ప్రభుత్వాలకు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. టిడిపి నాయకులు తమ హయాంలో 75 శాతం ప్రాజెక్టు పూర్తయిందని చెబుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఇది కూడా తప్పుడు ప్రచారమేనని అన్నారు. ఆచరణలో 22 శాతానికి మించి పూర్తికాలేదని అన్నారు, ప్రాజెక్టు అంటే పునరావాసం కూడా పూర్తి చేయాలనే ఇంగిత జ్ఞానాన్ని వారు మరచిపోయారన్నారు.

జగన్ ముంచేశాడు...!

జగన్ నిర్వాసితులను నిలువునా ముంచేశాడని అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పెంచుతానని చెప్పి 50 కుటుంబాలకు మాత్రమే ఇచ్చి చేతులు ఎత్తేశాడని అన్నారు. నిర్వాసితులపై సిపిఎం ఆందోళన తరువాత సర్వే చేసి అందరికీ 2023 సెప్టెంబరు అక్టోబరులోపు న్యాయం చేస్తామని హామీనిచ్చారని, ఇంతవరకు చేయలేదని అన్నారు. ఇన్ని అన్యాయాలు చేసిన టిడిపి, బిజెపి, వైసిపిలకు పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కులేదని పేర్కొన్నారు. పోలవరం గైడ్‌వాల్ కుంగిందని, కాపర్‌డ్యాం రంధ్రాలు పడ్డాయని, డయాఫ్రం వాల్ దెబ్బతిందని అన్నారు. ఇది కాళేశ్వరంకంటే పెద్ద కుంభకోణంగా మారుతోందని, ఆ ప్రాజెక్టు కంటే అధ్వానంగా తయారైందని చెప్పారు. వరదలు వచ్చి జరగరానిది జరిగితే పాత ఉభయగోదావరి జిల్లాలు తుడిచిపెట్టుకుపోతాయని, దీనికి బాధ్యులైన కాంట్రాక్టరు, అధికారులు, ముఖ్యమంత్రి, మంత్రులకు ఏ శిక్ష వేసినా తప్పులేదన్నారు.

గిరిజన హక్కులు కాపాడండి : విల్సన్

సిపిఐ రాష్ట్ర నాయకులు జెల్లి విల్సన్ మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలపై సిపిఎం చేపడుతున్న పోరాటాలకు సిపిఐ పూర్తి మద్దతు ఇస్తోందని, వారి పోరాటాల్లో తాము భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. నిరంతరం సామాజిక న్యాయం అని చెబుతున్న జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల సమస్యలు పరిష్కరించకుండా ఆ మాట చెప్పడం పచ్చి అబద్ధం అవుతుందని తెలిపారు. జిఓ నెంబరు 3పై ఆర్డినెన్స్ ఇచ్చి షెడ్యూలు ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల హక్కులు కాపాడాలని డిమాండు చేశారు. కేంద్ర, రాష్ట్రాల తీరుతో ఏజెన్సీలో న్యాయబద్ధ పరిస్థితులు లేవని పేర్కొన్నారు. ఇప్పటికీ డోలీల్లో మహిళలను తీసుకెళ్లాల్సిన దుస్థితి ఏజెన్సీలో ఉందని అన్నారు. అంతకుముందు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన ప్రదర్శనగా వచ్చి దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ ఆధ్వర్యాన కళాకారులు పాటలు పాడారు.

పలు సంఘాల మద్దతు

వృత్తిదారుల రాష్ట్ర నాయకులు ఎం.భాస్కరయ్య మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయన్నారు. రాష్ట్ర కార్మిక నాయకులు దయా రమాదేవి మాట్లాడుతూ ఆదివాసీలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిన్నచూపన్నారు. వారి ఓట్లు కావాలి గానీ వారి అభివృద్ధి పట్టడంలేదని ఆగ్రహించారు. యువజన నాయకులు జి.రామన్న మాట్లాడుతూ గిరిజన యువతకు స్పెషల్ డిఎస్‌సి ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నాయకులు కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఆదివాసీల ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రారంభంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు వక్తలను వేదికపైకి ఆహ్వానించగా, ముగింపులో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ వందన సమర్పణ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, రైతు నాయకులు వై కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయం & శ్రీ లక్ష్మీ మాధవ స్వామి దేవాలయం
తురిమెల్ల (గ్రా), కంభం (మం), ప్రకాశం జిల్లా

e-Procurement Tender
NIT NO. P/COE/351/2024, 26.02.2024

5 అంతస్తుల రాజగోపురం నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది వివరములకు https:// tender. apeprocurement. gov. in వెబ్ సైట్ ను చూడగలరు

ఇట్లు
మేనేజింగ్ ట్రస్టీ

సత్యమేవ జయతే
పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

వికసిత్ భారత్ కొరకు ఆధునిక మౌలిక సదుపాయాలు

మోడీ సర్కార్ యొక్క గ్యారంటీ

ఏడు రాష్ట్రాలు/యూటీలకు రూ.9,800 కోట్ల విలువైన విమానాశ్రయ ప్రాజెక్టుల కానుక

నూతన విమానాశ్రయాల ప్రారంభోత్సవం

అలీఘర్, అజంగఢ్, చిత్రకూట్, మొరాదాబాద్ మరియు శ్రావస్తి

& కొత్త/ అప్‌గ్రేడ్ చేసిన ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ భవనాల ప్రారంభోత్సవం

గ్వాలియర్, పూణే, అడంపూర్, కొల్హాపూర్, జబల్పూర్, ఢిల్లీ మరియు లక్నో

మరియు కొత్త ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ బిల్డింగ్‌లకు శంకుస్థాపన

కడప, హుబ్బళ్లి మరియు బెలగావి

ముఖ్యమైన లక్షణాలు మరియు ప్రయోజనాలు

- కొత్త విమానాశ్రయాలు & కొత్త/అప్‌గ్రేడెడ్ టెర్మినల్ భవనాలు ప్రారంభించబడుతున్నాయి, ఇవి ఏటా 6 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి
- ఏటా 95 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యంతో కొత్త టెర్మినల్ భవనాలకు శంకుస్థాపన
- ఈ ప్రాంతం యొక్క ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి ఉడాన్-ఆర్‌సిఎస్ పథకం కింద ఉత్తర ప్రదేశ్‌లో కొత్త విమానాశ్రయాలు
- టెర్మినల్ భవనాలు మరియు ఇంటీరియర్స్ రూపకల్పన శక్తివంతమైన సంస్కృతి మరియు ప్రాంతం యొక్క వారసత్వం నుండి ప్రేరణ పొందింది

ప్రారంభించు వారు

శ్రీ నరేంద్ర మోడీ

ప్రధాన మంత్రి

ప్రముఖుల సమక్షంలో

శ్రీ యోగి ఆదిత్యనాథ్	శ్రీ జ్యోతిరాదిత్య ఎం.సింధియా	శ్రీ కేశవ్ ప్రసాద్ మౌర్య
ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్	కేంద్ర పౌర విమానయాన మరియు ఉక్కు శాఖ మంత్రి	ఉప ముఖ్యమంత్రి, ఉత్తర ప్రదేశ్

ఆదివారం, మార్చి 10, 2024 | మ.12 గం.లు | అజంగఢ్, ఉత్తరప్రదేశ్

అలీఘర్

అజంగఢ్

చిత్రకూట్

మొరాదాబాద్

శ్రావస్తి

డిడి న్యూస్‌లో కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూడండి

cbc 03111/15/0016/2324

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68